


# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
శనివారం | 1 జూన్ 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 183
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం బహుళ. నవమి ఉ.6.20, ఉత్తరాభాద్ర మ.2.29, వర్జ్యం మ.1.05 నుంచి 2.34 వరకు
రాహుకాలం ఉ.6.00 నుంచి 7.30 వరకు దుర్ముహూర్తం ఉ.7.13 వరకు

# కన్యాకుమారిలో మోడీ 'ధ్యానం'

- సూర్య అర్ఘ్య ప్రారంభించిన ప్రధాని
- 45 గంటల పాటు ధ్యానం
- జూన్ 1న దేశంలో ఏడో విడత పోలింగ్
- నేటితో ముగిసిన ప్రచారం
- కన్యాకుమారి పర్యటనలో ప్రధాని
- ఇక్కడి రాక్ మెమోరియల్ వద్ద రేయింబవళ్లు ధ్యానం చేయనున్న మోడీ



ఈ సమయంలో ఆయన కేవలం ద్రవాహారాన్ని మాత్రమే స్వీకరిస్తారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. కొబ్బరి నీళ్లు, ద్రాక్షరసం అందులో భాగంగా ఉంటాయని పేర్కొన్నాయి.

తమిళనాడు కన్యాకుమారిలోని వివేకానంద మెమోరియల్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ధ్యానం ప్రారంభమయింది. శుక్రవారం సూర్యోదయాన ఆయన సూర్య అర్ఘ్యం ప్రారంభించారు. ఈ విషయాన్ని బిజెపి ట్వీట్ చేసింది. అక్కడి వివేకానంద విగ్రహం 45 గంటల పాటు ధ్యానం చేస్తారు. శనివారం సాయంత్రం వరకు ప్రధాని మోదీ ధ్యానం కొనసాగనుంది. ఏడో విడత పోలింగ్‌కు ముందు ప్రధాని మోదీ కన్యాకుమారిలో కూర్చున్నారు. ఒక ప్రధాని ఇలా ఎన్నికల సమయంలో ధ్యానానికి కూర్చోవడం విశేషం. ఇది మీడియాకు కనువిందుచేస్తున్నది.

6 లో

# లొంగిపోతా



- నా తల్లిదండ్రులు జాగ్రత్త
- నియంతృత్వం నుంచి దేశాన్ని కాపాడేందుకు జైలుకు వెళుతున్నా
- జైల్లో ఉన్నప్పుడు మెడిసిన్ అందకుండా అడ్డుపడ్డారని ఆరోపణ
- ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్

6 లో

# నేడే తుది దశ పోలింగ్

- బరిలో 57 లోక్‌సభ స్థానాల్లో 904 మంది అభ్యర్థులు
- వారణాసి నుంచి పోటీలో ఉన్న ప్రధాని మోడీ
- మండి నుంచి బీజేపీ అభ్యర్థినిగా బాలీవుడ్ నటి కంగనా రనౌత్
- ఎన్నికల సిబ్బంది తరలింపుకు 13 ప్రత్యేక రైళ్లు, 8 హెలికాప్టర్లు

ఎన్నికల సమరం తుది అంకానికి చేరుకుంది. ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలు నిర్వహిస్తుండగా.. చివరి దశ పోలింగ్ జూన్1 న జరగనుంది. ఈ దశ ఎన్నికలు ఏడు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో నిర్వహిస్తున్నారు.



6 లో

# లాభాల్లో స్టాక్ మార్కెట్లు



- వరుసగా ఐదు రోజులు నష్టాల్లో స్టాక్ మార్కెట్లు
- నేడు స్వల్ప లాభాలతో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ
- ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఆచితూచి లావాదేవీలు

5 లో

# డొనాల్డ్ ట్రంప్ దోషి



6 లో

- పోర్న్‌స్టార్‌తో అక్రమ సంబంధం వాస్తవమే
- ట్రంప్‌పై వచ్చిన ఆరోపణలు అన్నీ నిజమే
- తేల్చి చెప్పిన న్యూయార్క్ కోర్టు

# ఉద్యోగాల పేరిట భారీ వసూళ్లు

- వంగా గీతపై వర్మ సంచలన ఆరోపణలు
- ఈఈస్‌విలో కరెప్షన్‌పై కేంద్ర ప్రభుత్వ విచారణ
- కూటమి అధికారంలోకి రాగానే ప్రారంభిస్తామన్న మాజీ ఎమ్మెల్యే వర్మ

2 లో

# పోస్టల్ బ్యాలెట్‌పై ముగిసిన వాదనలు

- బ్యాలెట్‌పై ఆర్వో సీల్ లేకపోయినా.. ఓటును తిరస్కరించవద్దన్న ఈసీ
- సీఈసీ జారీ చేసిన మెమోను సవాల్ చేసిన వైసిపి
- దేశంలో లేని విధంగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందని విమర్శలు
- ధర్మాసనం తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ



2 లో

పోస్టల్ బ్యాలెట్ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వాదనలు ముగిశాయి.. పోస్టల్ బ్యాలెట్ పై కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) జారీ చేసిన మెమోను సవాల్ చేస్తూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే కాగా.. ఆ పిటిషన్‌పై హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు పూర్తయ్యాయి.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# కౌంటింగ్ సమయానికి ముందే ఉండాలి

- 4న ఓట్ల లెక్కింపు
- తమ నియోజకవర్గాలకు చేరుకోవాలి
- టీడీపీ అభ్యర్థులకు దేశాధినేత సూచనలు
- చంద్రబాబును కలిసిన చినరాజప్ప, అఖిలప్రియ తదితరులు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం



6 లో

ఏపీ టీడీపీ నేతలు ఇవాళ హైదరాబాదులో తమ పార్టీ అధినేత చంద్రబాబును కలిశారు. చినరాజప్ప, అఖిలప్రియ, ప్రభాకర్ చౌదరి, నాగుల్ మీరా, రామాంజనేయులు తదితరులు చంద్రబాబు నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా చంద్రబాబు వారితో పలు అంశాలపై చర్చించారు. పోలింగ్ ట్రెండ్, జూన్ 4న కౌంటింగ్ నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.

## అంతా ఇంతే!



400 కాకపోయినా కనీసం 350 సీట్లయినా రావాలని ధ్యానమేమో

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లెక్క తేల్చండి

- గవర్నర్‌ను కలిసిన భాజపా బృందం
- భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆధ్వర్యంలో 11 మంది నేతల బృందం
- రాష్ట్రంలోని పలు పరిస్థితులపై గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్‌కు వినతి

భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆధ్వర్యంలో 11 మంది నేతల బృందం శుక్రవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌ను కలిసింది. 13 అంశాలపై గవర్నర్‌కు వినతిపత్రం అందజేశారు.



2 లో

# తెలంగాణ వేడుకలకు కేసీఆర్‌కు ఆహ్వానం



7 లో

- కేసీఆర్ ఇంటికి ప్రభుత్వ ప్రతినిధులు వేణుగోపాల్, అర్విందర్ సింగ్
- ఉద్యమంలో కేసీఆర్ పాత్ర ఉందని... అందుకే ఆహ్వానించామని వెల్లడి
- ఆహ్వానం పట్ల కేసీఆర్ సానుకూలంగా స్పందించారన్న ప్రతినిధులు

# వేడిగాలులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి

- 24 గంటల్లో 50 మంది బలి
- ఆస్పత్రుల్లో అనేక మంది!
- మరికొందరి పరిస్థితి విషమం
- జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక



6 లో

ఉత్తరాది రాష్ట్రాలను వేడి గాలులు కుదిపేస్తున్నాయి. దిల్లీ, రాజస్థాన్, హరియాణా, పంజాబ్, బిహార్‌లో వేసవి ఉష్ణోగ్రతలు పోటీపడుతున్నాయి. వేడి గాలులకు తట్టుకోలేక పలు రాష్ట్రాల్లో గడిచిన 24 గంటల్లో 50 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో దేశ రాజధాని దిల్లీలో వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది.



## గెలుపు మా నాయకుడిదే రూ.50 లక్షలు పందెం

కర్నూలు: పోలింగ్ ముగిసింది.. మరో మూడు రోజులు ఆగితే.. నాలుగో రోజు ఫలితాలు రాబోతున్నాయి.. ఆంధ్రప్రదేశ్‌లో ఎవరు అధికారంలోకి వస్తారు? అనేదానిపై ఎవరి అంచనాలు వారికున్నాయి.. ఇదే సమయంలో.. బెట్టింగ్ రాయుళ్లు రెచ్చిపోతున్నారు.. అధికారంలోకి వచ్చే పార్టీ ఏది? అని మొదలుకొని.. కీలక నేతలు పోటీ చేసే స్థానాల్లో గెలువు ఓటములతో పాటు.. మెజార్టీలపై బెట్టింగ్ కాస్తున్నారు.. అయితే, ఇప్పుడు ఈ జాబితాలోకి నేతలు సైతం చేరుతున్నారు.. కర్నూలు జిల్లా కోసిగి జడ్పీటీసీ మంగమ్మ మరోసారి వివాదస్పద వ్యాఖ్యలు చేసి సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నారు.. మంత్రాలయం వైసీపీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి నాలుగోసారి గెలిచి మంత్రి పదవి చేపడుతాడని.. వైఎస్ జగన్ రెండో సారి సీఎంగా ప్రమాణం స్వీకారం చేస్తాడని నేను రూ.20 లక్షలు పందెం కాస్తాను.. ఎవరికైన ధైర్యం ఉంటే పందెంకు రావాలని.. రేవు ఒకటో తారీఖున కోసిగి ఎల్లమ్మ గుడి దగ్గర ఉంటానని అక్కడకు రావాలని బహిరంగంగా సవాల్ విసిరారు మంగమ్మ.. అయితే, కోసిగి జడ్పీటీసీ మంగమ్మకు ధీటుగా మంత్రాలయం మండలం వగరూరుకు చెందిన టీడీపీ నాయకుడు మర్రి చిన్నన్న.. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ రాఘవేంద్ర రెడ్డి, మాజీ సీఎం చంద్రబాబు అత్యధిక మెజార్టీతో గెలుస్తారని ప్రతిసవాల్ చేశారు.. రూ. 50 లక్షలు విలువ చేసే రెండు ఎకరాల పొలం పందెం కాస్తానని ప్రతి సవాల్ వదిలారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నిబంధనల విరుద్ధంగా పందెం కాయడం సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఇరు పార్టీల బహిరంగంగా నాయకులు సోషల్ మీడియా ద్వారా పందెం కాయడం ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడంతో ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద ఇరువర్గాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# నేడే తుది దశ పోలింగ్

**● బరిలో 57 లోక్‌సభ స్థానాల్లో 904 మంది అభ్యర్థులు ● వారణాసి నుంచి పోటీలో ఉన్న ప్రధాని మోడీ ● మండి నుంచి బీజేపీ అభ్యర్థినిగా బాలీవుడ్ నటి కంగనా రనౌత్ ● ఎన్నికల సిబ్బంది తరలింపుకు 13 ప్రత్యేక రైళ్లు, 8 హెలికాప్టర్లు**



అమరావతి : ఎన్నికల సమరం తుది అంకానికి చేరుకుంది. ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలు నిర్వహిస్తుండగా.. చివరి దశ పోలింగ్ జూన్1 న జరగనుంది. ఈ దశ ఎన్నికలు ఏడు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో నిర్వహిస్తున్నారు. మొత్తం 57 లోక్సభ స్థానాల్లో 904 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.ఏడో దశలో పోలింగ్ జరుగుతున్న స్థానాల్లో ప్రధాని మోదీ బరిలో ఉన్న వారణాసి కూడా ఉంది. అంతే కాకుండా కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, నటి కంగనా రనౌత్, టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ తదితరులు పోటీ చేస్తున్నారు. శనివారం ఒడిశాలోని 42 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ కేంద్రాలకు, భద్రతా సిబ్బందిని తరలించేందుకు ఎన్నికల సంఘం 13 ప్రత్యేక రైళ్లు, 8 హెలికాప్టర్లను రంగంలోకి దించింది.

ఉదయం7 గంటలకు ఓటింగ్ ప్రారంభమై సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది. ఏడో విడత ఎన్నికల్లో భాగంగా పంజాబ్ లో 328 మంది, యూపీలో 144 మంది, బీహార్ 134, ఒడిశా 66, జార్ఖండ్ 52, హిమాచల్ ప్రదేశ్ 37, చండీగఢ్ లో 19 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఏడో విడత ఎన్నికలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అందులో మొదటిది ప్రధాని మోదీ పోటీ చేస్తున్న వారణాసి. ఆయనకు పోటీగా కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్ బరిలో దిగారు. 2014, 2019 ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన మోదీ మరోసారి విజయ కేతనం ఎగురవేయాలని భావిస్తున్నారు. ఇదిలా ఉంటే అందరి దృష్టిని ఆకర్షిస్తున్న మరో నియోజకవర్గం హిమాచల్ ప్రదేశ్‌లోని మండి. ఇక్కడ బాలీవుడ్ నటి కంగనా రనౌత్ బీజేపీ నుంచి పోటీ చేస్తున్నారు. మండి కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. అక్కడ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి విక్రమాదిత్య సింగ్ బరిలో ఉన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్‌తో కాంగ్రెస్ అభ్యర్థి సత్యపాల్ సింగ్ తలపడుతున్నారు. అనురాగ్ ఠాకూర్ ఇక్కడ నుంచి ఇప్పటి వరకూ 3 సార్లు ఎంపీగా పోటీ చేసి గెలుపొందారు.

## ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జలపై కేసు నమోదు



అమరావతి : కౌంటింగ్ ఏజెంట్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అభియోగంపై తాడేపల్లి పోలీసులు ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై కేసు నమోదు చేశారు. నిబంధనలు పాటించేవాళ్లు కౌంటింగ్ ఏజెంట్లుగా అవసరం లేదని ఇటీవల సజ్జల వ్యాఖ్యానించినట్టుగా వార్తలు వచ్చాయి. ఆయన కామెంట్స్ పై టీడీపీ నేత దేవినేని ఉమ, న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ గురువారం చేసిన ఫిర్యాదు మేరకు శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు.

## తిరుమలకు వెళ్లే భక్తులకు అలెర్ట్

తిరుపతి.. వేసవి సెలవులు వచ్చాయంటే చాలు పర్యాటక ప్రాంతాల్లో, ఆధ్యాత్మిక క్షేత్రాల్లో పర్యాటకుల సంఖ్య భారీగా పెరుగుతుంది. ముఖ్యంగా కలియుగ దైవం కొలువైన తిరుమల తిరుపతి క్షేత్రంలో భక్తుల రద్దీ అన్యూహంగా పెరిగింది. వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లోని కంపార్ట్మెంట్లు, నారాయణగిరి షెడ్లు సర్వదర్శన భక్తులతో నిండిపోయాయి. స్వామి వారి దర్శనం కోసం భక్తులు క్యూ లైన్ లో కుర్చుని ఎదురుచూస్తున్నారు. అన్ని కంపార్ట్మెంట్లలో భక్తులతో నిండిపోవడంతో క్యూలైన్లు ఏకంగా క్యూలైన్ కృష్ణతేజ గెస్ట్‌హౌస్ మీదుగా రింగురోడ్డులో శిలాతోరణం వరకూ భక్తులు బారులు తీరారు. క్యూలైన్లలో ఉన్న భక్తులు ఎటువంటి ఇబ్బంది పడకుండా ఆహారం, తాగునీరు, పాలను అందిస్తున్నారు. మరోవైపు తిరుమలలో వసతి గృహాలు దొరకక భక్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.
శ్రీవారి సర్వదర్శనానికి 20 గంటల సమయం పడుతోంది. 300 రూపాయల టికెట్లు ఉన్న భక్తులు శ్రీవారిని దర్శించుకునేందుకు 4 గంటల సమయం పడుతుందని టీటీడీ తెలిపింది. గురువారం సర్వదర్శనం క్యూలైన్ లోకి భక్తులను టీటీడీ అనుమతించ లేదు. ఈ రోజు ఉదయం శ్రీవారి సర్వదర్శనం చేసుకొనే భక్తులకు క్యూలైన్ లోకి అనుమతినిచ్చారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లెక్క తేల్చండి



**● గవర్నర్‌ను కలిసిన భాజపా బృందం ● భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆధ్వర్యంలో 11 మంది నేతల బృందం ● రాష్ట్రంలోని పలు పరిస్థితులపై గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్‌కు వినతి**

విజయవాడ: భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆధ్వర్యంలో 11 మంది నేతల బృఎందం శుక్రవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌ను కలిసింది. 13 అంశాలపై గవర్నర్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆర్‌బీఐ జాబితా ప్రకారం తెచ్చిన మొత్తం అప్పులు, గుత్తేదారులకు చెల్లించాల్సిన బకాయిలు, రాష్ట్ర ప్రభుత్వం తాకట్టు పెట్టిన ఆస్తుల వివరాలు ప్రకటించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

**లేఖలో మరిన్ని అంశాలు**

పురంధేశ్వరి లేఖలో ఇంకొన్ని అంశాలను కూడా ప్రస్తావించారు. మొత్తం అవుట్ స్టాండింగ్ ఆర్బీఐ లిస్టు ప్రకారం తెచ్చిన అప్పులు. కార్పొరేషన్ల ద్వారా వాటి కోసం తెచ్చిన అప్పుల మొత్తం వివరాలు. కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బకాయిలు మొత్తం ఎంత? రాష్ట్ర ప్రభుత్వం ఆస్తులు తాకట్టు పెట్టి తెచ్చిన అప్పులు మొత్తం ఎంత? రాష్ట్ర ప్రభుత్వం సావరీన్ గ్యారెంటీ ఇచ్చి తెచ్చిన అప్పులు ఎన్ని? ఎన్నికల అనంతరం కాంట్రాక్టర్లకు చెల్లించిన బిల్లుల వివరాలు బహిరంగ పర్చాలి. ప్రభుత్వ ఉద్యోగులు ఇతర ప్రావిడెంట్ ఫండ్స్ నుంచి ఆర్థిక సంస్థల నుంచి తెచ్చిన అప్పుల వివరాలు తెలపాలి. ప్రభుత్వ ఉద్యోగులకు టిఎ, డిఏ బకాయిలు ఎంత ఉన్నాయి. ప్రతి సంవత్సరం రీపేమెంట్‌కు అసలు ప్లస్ వడ్డీ కలిపి రాష్ట్ర ప్రభుత్వం ఎంత కట్టాల్సి ఉంది. సివిల్ సప్లయర్స్ కార్పొరేషన్‌కు, డిస్కంలకు, పవర్ సప్లయర్స్‌లకు చెల్లించాల్సిన బకాయిలు ఎంత ఉన్నాయి. నిధులు రిలీజ్ చేయాల్సి ఉన్నప్పటికీ, అతి కొద్ది మాత్రమే ఇచ్చి మొత్తం విడుదల చేసినట్లుగా ప్రకటనలు చేస్తూ.. బటన్ నొక్కిన వారికి కూడా పాక్షికంగా చెల్లించిన విధానం. ఈ విధంగా ఈ సంవత్సరం సంక్షేమ పథకాలకు ఎంత నిధులు చెల్లించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వంపై ఎన్ని కేసులు ఉన్నాయి. కోర్టులు తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం అమలుపరచని కేసులు ఎన్ని ఉన్నాయి. ఈ వివరాలన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీఎస్ జవహర్ రెడ్డి ద్వారా తెప్పించాలి అని పురందేశ్వరి గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కోరారు.

గవర్నర్‌తో భేటీ అనంతరం పురందేశ్వరి మీడియాతో మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం కార్పొరేషన్లు ఏర్పాటు చేసి అడ్డగోలుగా అప్పులు తెచ్చింది. గ్రామాల్లో పనులు చేసిన సర్పంచ్‌లు, గుత్తేదారులకు బిల్లులు కూడా ఇవ్వలేదు. కేంద్రం గ్రామీణాభివృఎద్ధి కోసం మంజూరు చేసిన నిధులను దారి మళ్లించారు. మద్యంపై భవిష్యత్‌లో వచ్చే ఆదాయాన్ని కూడా చూపి అప్పులు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరణ అడిగే హక్కు గవర్నర్‌కు ఉంది. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి తెచ్చిన అప్పుల వివరాలు కావాలని కోరాం. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత కూడా నచ్చిన వచ్చిన వారికి ఇష్టారాజ్యంగా బిల్లులు చెల్లించారు అని పురందేశ్వరి ఆరోపించారు.

## ఆ నియోజకవర్గంలో ఏ పార్టీ
## గెలిస్తే వారిదే అధికారమా?



విశాఖపట్నం.. భీమిలి నియోజకవర్గంలో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీ దే అధికారమా? అనాదిగా ఆ సెంటిమెంట్ కొనసాగుతూ వస్తోందా? 83లో టీడీపీ ఆవిర్భావం తర్వాత టీడీపీకి కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గాన్ని 2019 లో దక్కించుకున్న వైసిపి మళ్ళీ గెలుస్తామన్న ఆశతో ఉందా? లేదంటే రాజకీయాల్లోకి వచ్చిన ఐదు టర్మ్‌ల నుంచి ఓటమి ఎరుగని నాయకుడు బరిలోకి దిగాడు కాబట్టి అధికారం మాదే అని టీడీపీ భావిస్తోందా? ఈ ఆసక్తికరమైన అంశాన్ని ఒక సారి పరిశీలిద్దాం. మొదటి భీముని పట్నం, 2009 డీలిమిటేషన్ తర్వాత భీమిలి. రాష్ట్రంలోనే అతిపెద్ద నియోజకవర్గం. మూడు లక్షల 60 వేల మంది ఓటర్లు. దాదావుగా రెండు నియోజకవర్గాలతో సమానం. సముద్ర తీర పట్టణం, ఆద్యంతం ఆహ్లాదకర నియోజవర్గం, రూరల్, అర్బన్ మిక్స్‌డ్ ఓటింగ్, అత్యంత పొటెన్షియల్ నియోజకవర్గం, ఐటి హిల్స్, ఎండాడ, మధురవాడ లాంటి ఖరీదైన ప్రాంతాలు అన్నింటికి మించి వైసిపి అధికారంలోకి వస్తే కాబోయే రాజధాని ప్రాంతం కావడంతో విపరీతమైన హైప్ ఉన్న నియోజకవర్గం భీమిలి.

**1952 నుంచి ఒకసారి గమనిస్తే..**

దీని హిస్టరీ ఒకసారి గమనిస్తే చాలా ఆసక్తికర అంశాలు మనకు గోచరిస్తాయి. 1952లో అరవై వేల ఓటర్లతో ప్రారంభమైన ఈ నియోజకవర్గంలో మొదట్లో స్వతంత్ర, ఆ తర్వాత ప్రజా సోషలిస్టు పార్టీఅభ్యర్దులు, ఆ తర్వాత కాంగ్రెస్ అభ్యర్దులు గెలిచినా 1983 టీడీపీ ఆవిర్భావం తర్వాత 1999 వరకు వరుసగా నాలుగుసార్లు టీడీపీ గెలిచింది. అప్పట్లో 1989 94 తప్ప మిగతా మూడు టర్మ్‌లు అధికారంలో ఉండింది టీడీపీ. ఆతర్వాత 2004లో కాంగ్రెస్ అభ్యర్థి కర్రి సీతారాం గెలిస్తే అప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.

**2009లో ప్రజారాజ్యం గెలిచినా అధికార కాంగ్రెస్‌లో విలీనం..**

తర్వాత 2009లో ప్రజారాజ్యం పార్టీ నుంచి ప్రస్తుత వైఎస్ఆర్సీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాస్ పోటీచేసి గెలుపొందారు. అప్పుడు కూడా కాంగ్రెస్ అధికారంలోకి రావడం, ప్రజారాజ్యం పార్టీను కాంగ్రెస్‌లో విలీనం చేయడం తో రూలింగ్ పార్టీ ఎమ్మెల్యేగా మారిపోయారు అవంతి. ఆ తర్వాత 2014 లో గంటా శ్రీనివాస్ టీడీపీ నుంచి గెలుపొందగా టీడీపీ అధికారంలోకి వచ్చింది. అనంతరం 2019 లో మళ్ళీ అవంతి శ్రీనివాస్ వైఎస్ఆర్సీపీ నుంచి పోటీ చేయడం, ఆ పార్టీ అధికారంలోకి రావడంతో ఈ నియోజకవర్గానికి ఒక సెంటిమెంట్ ఏర్పడిపోయింది. అక్కడ గెలిచిన పార్టీ దే రాజ్యం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈసారి గంటా అవంతిలు టీడీపీ, వైసిపి నుంచి పోటీ పడ్డారు. ఇద్దరూ ఇప్పటివరకు ఓటమి ఎరుగకపోవడంతో పోటీ ఆసక్తికరంగా మారింది. ఒకప్పుడు టీడీపీ కంచుకోటగా ఉన్నా.. ఇప్పుడు వైసిపి కూడా అక్కడ సంస్థాగతంగా బలపడింది. అందులోనూ ఆనందపురం, పద్మనాభం, భీమిలిలో ఎక్కువ రూరల్ గ్రామాలు ఉండడంతో సంక్షేమ పథకాలు అందుకున్న వాళ్ళు వైఎస్ఆర్సీపీకి మళ్ళీ మద్దతు ఇస్తారని నమ్ముతోంది వైసిపి. అదే సమయంలో ఇప్పటివరకు పోటీ చేసిన చోట మళ్ళీ చేయకుండా వరుసగా ఐదు ఎన్నికల్లో నెగ్గిన గంటా టీడీపీ నుంచి పోటీ చేయడంతో అటువైపు కూడా ఆసక్తి పెరిగింది. 2019 లో విశాఖ నార్త్ నియోజకవర్గంలో గెలిచి నియోజకవర్గానికి అసలు వెళ్ళని గంటాను గెలిపిస్తారా? లేదంటే నిరంతరం అందుబాటులో ఉండే తనకు ఓటేస్తారా? అంటూ అవంతి చేసిన అప్పీల్‌కు భీమిలి ఓటర్లు ఎలా స్పందిస్తారో, ఎవరు అక్కడ గెలుస్తారో, ఎవరూ అధికారం చేపడుతారో అన్న చర్చ జోరుగా మొదలైంది. దీంతో ఈ సీటు గెలువుపై ఉత్కంఠ నెలకొంది.

# ఉద్యోగాల పేరిట వసూళ్లు

**● వంగా గీతపై వర్మ సంచలన ఆరోపణలు ● కోట్ల రూపాయల అవినీతి జరిగిందని విమర్శలు ● ఈఎస్ఐలో కరెప్షన్‌పై కేంద్ర ప్రభుత్వ విచారణ ● కూటమి అధికారంలోకి రాగానే ప్రారంభిస్తామన్న మాజీ ఎమ్మెల్యే వర్మ**



పిఠాపురం : కాకినాడ జిల్లా పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంగా గీతపై సంచలన వ్యాఖ్యలు చేశారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే వర్మ.. కాకినాడ ఈఎస్ఐ హాస్పిటల్ లో ఉద్యోగానికి 10 లక్షల రూపాయలు చొప్పున వంగా గీత తీసుకొని ఉద్యోగాలు ఇప్పిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఉద్యోగాలు ఏ విధంగా వేస్తారు? అని నిలదీశారు. ఈఎస్ఐ హాస్పిటల్ ఉద్యోగాలలో కోట్ల రూపాయల అవినీతి జరిగిందన్నారు. సుమారు 30 మంది దగ్గర పది నుంచి 15 లక్షల రూపాయల వరకు సిట్టింగ్ ఎంపీగా ఉన్న పిఠాపురం వైసీపీ అభ్యర్థి వంగా గీత కలెక్ట్ చేశారని పేర్కొన్నారు. అయితే, మా (టీడీపీ–జనసేన–బీజేపీ) ప్రభుత్వం వచ్చిన వెంటనే.. ఈ వ్యవహారంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి విచారణ చేయిస్తామని ప్రకటించారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే వర్మ.. దీంతో.. ఎన్నికల ఫలితాలకు ముందే.. పిఠాపురంలో పొలిటికల్ హీట్ పెరిగినట్టు అయ్యింది.. ఎన్నికల ప్రచార సమయంలో.. విమర్శలు, ఆరోపణల పర్వం జోరుగా సాగగా.. ఫలితాలకు ముందు.. వంగా గీతపై వర్మ చేసిన ఆరోపణలు ఇప్పుడు చర్చగా మారాయి.

# పోస్టల్ బ్యాలెట్‌పై ముగిసిన వాదనలు



**● బ్యాలెట్‌పై ఆర్వో సీల్ లేకపోయినా.. ఓటును తిరస్కరించవద్దన్న ఈసీ ● సీఈసీ జారీ చేసిన మెమోను సవాల్ చేసిన వైసిపి ● దేశంలో లేని విధంగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందని విమర్శలు ● ధర్మాసనం తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ**

అమరావతి: పోస్టల్ బ్యాలెట్ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వాదనలు ముగిశాయి.. పోస్టల్ బ్యాలెట్ పై కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) జారీ చేసిన మెమోను సవాల్ చేస్తూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే కాగా.. ఆ పిటిషన్‌పై హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు పూర్తయ్యాయి. ఈసీ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఏపీ సీఈవో ఈ నెల 25, 27 తేదీల్లో రెండు మెమోలు ఇచ్చారని, వాటిని రద్దు చేయాలని కోరుతూ వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ అత్యవసర పిటిషన్ విచారణకు ఏపీ హైకోర్టు అంగీకరించింది. అప్పిరెడ్డి తరవున అడ్వొకేట్ సన్నపురెడ్డి వివేక్ చంద్రశేఖర్ హైకోర్టులో వాదనలు వినిపించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలోనే పోస్టల్ బ్యాలెట్ నిబంధనలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఫారం 13–ఏపై అటెస్టేషన్ అధికారం సంతకం ఉంటే సరిపోతుందని, హోదా వివరాలు చేతితో రాసినా ఆమోదించాలని ఈసీ పేర్కొందని... కానీ అటెస్టేషన్ అధికారి సంతకం ఉంటే చాలని, స్టాంపు లేకపోయినా, హోదా వివరాలు చేతితో రాయకపోయినా ఆ పోస్టల్ బ్యాలెట్లు ఆమోదించాలని ఏపీ సీఈవో మెమోలు జారీ చేశారని ఆరోపించారు. ఈసీ నిబంధనలకు తూట్లు పొడుస్తూ ఏపీ సీఈవో ఇచ్చిన ఈ సడలింపులను రద్దు చేయాలని, ఈసీ గత ఏడాది జులైలో ఇచ్చిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేసేలా చూడాలని పిటిషనర్ తరవు న్యాయవాది కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అటు, ఎన్నికల సంఘం తరవున సీనియర్ అడ్వొకేట్ అవినాశ్ దేశాయ్ వాదనలు వినిపించారు. . అయితే, తీర్పు రిజర్వ్ చేసింది హైకోర్టు.. రేవు సాయంత్రం 6 గంటలకు తీర్పు వెల్లడిస్తామంది తెలిందిఏపీ హైకోర్టు.. దీంతో.. నేడు సాయంత్రం ఎలాంటి తీర్పు రానుంది అనేది ఉత్కంఠగా మారింది..

కాగా, రిటర్నింగ్ అధికారి సీల్ (స్టాంపు) లేకపోయినా సంతకం ఉంటే చాలని, అలాంటి పోస్టల్ బ్యాలెట్లను తిరస్కరించవద్దంటూ.. సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన మార్గదర్శకాలను ఏపీ సీఈవో ముఖేష్ కుమార్ మీనా.. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు పంపించిన విషయం విదితమే.. అయితే, ఈ నిబంధనను అధికార వైసీపీ వ్యతిరేకించింది.. పోస్టల్ బ్యాలెట్ నిబంధనపై హైకోర్టును ఆశ్రయించింది వైసీపీ.. బ్యాలెట్ పై ఆర్వో సీల్ లేకపోయినా.. ఓటును తిరస్కరించవద్దంటూ ఇచ్చిన మెమో సమంజసం కాదని.. లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ ను అత్యవసరంగా విచారించింది ఏపీ హైకోర్టు.. ఇరు పక్షాల వాదనలను వింది.. చివరకు తీర్పును రిజర్వ్ చేసింది.. దీంతో.. రేవు సాయంత్రం 6 గంటలకు ఏపీ హైకోర్టు తీర్పు ఎలా ఉండబోతోంది..? అనేది ఆసక్తికరంగా మారింది.

## ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా
## కడప జిల్లాలో అధికారుల కీలక నిర్ణయం



కడప: ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా కడప జిల్లాకు చెందని పోలీస్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. కడపలోని రౌడీషీటర్లను జిల్లా బహిష్కరణకు అధికారులు రంగం సిద్ధం చేశారు. జిల్లా నుంచి 21 మంది రౌడీ షీటర్లను బహిష్కరించనున్నారు. జిల్లా వ్యాప్తంగా 1038 మందిపై పోలీసులు రౌడీషీట్ తెరిచారు. 652 మందిని పోలీసులు ముందస్తు అరెస్టు చేయనున్నారు. అలాగే131 మందిని గృఎహనిర్బంధం చేయనున్నారు. కడప, జమ్మలమడుగు, మైదుకూరు నియోజకవర్గాల నుంచి మొత్తంగా 21 మందిని బహి ష్కరించనున్నారు. శనివారం ఉదయం నుంచి జూన్ 7వ తేదీ వరకు జిల్లాలో ఉండ కూడదని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే రౌడీషీటర్‌లు అందరికీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఇవాళ సాయంత్రం నుంచి జిల్లా వదలాలని పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో 600 మంది రౌడీ షీటర్లు ఉన్నారు. 110 మందిని రౌడీషీటర్లను పోలీసులు గృఎహ నిర్బంధం చేయనున్నారు. అన్నమయ్య జిల్లాలో ఆరుగురు రౌడీషీటర్లను జిల్లా బహిష్కరణ చేయనున్నారు.

# ఆలయాల చుట్టూ మహిళా మంత్రి రోజా ప్రదక్షిణ

**● ఎన్నికల సమరంలో ఓటరు దేవుళ్లను ప్రసన్నం కోసం దండాలు ● దైవానుగ్రహం ఈవీఎంల్లో దాగి ఉన్న ఓటర్ల తీర్పు అనుకూలంగా మారాలని ప్రార్థనలు ● తిరువన్నామలైలో అరుణాచలేశ్వర ఆలయాన్ని సందర్శించి గిరి ప్రదక్షిణ ● మరిన్ని ఆలయలలో ప్రదక్షణలు చేస్తున్న రాష్ట్ర మంత్రి రోజా**





తిరుపతి ... ఎన్నికల సమరంలో నెగ్గాలంటే ఓటరు దేవుళ్లను ప్రసన్నం చేసుకోవాల్సిందే. ఈవీఎంల్లో దాగి ఉన్న ఓటర్ల తీర్పు అనుకూలంగా ఉండాలంటే దైవానుగ్రహం కావాల్సిందే. అందుకే ఇప్పుడు సార్వత్రిక ఎన్నికల్లో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న అభ్యర్థులంతా ఆధ్యాత్మిక యాత్రల్లో ఉన్నారు. పోలింగ్ కు ముందు ఓటర్ల చుట్టూ.. ఇప్పుడు ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అలా దేశంలోని ఆలయాలను చుట్టేస్తున్న వారిలో ఏపీ పర్యాటక శాఖ మంత్రి రోజా ముందున్నారు. ఏపీలో జరిగిన సార్వత్రిక ఎన్నికలు నువ్వా నేనా అన్నట్టు జరిగాయి. మే 13 న పోలింగ్ ముగిస్తే జూన్ 4 న కౌంటింగ్ జరగనుంది. ఈ మేరకు విస్తృఎతమైన ఏర్పాట్లు జరిగి పోయాయి. కౌంటింగ్‌కు కౌంట్ డౌన్ కూడా ప్రారంభమైంది. పోలింగ్ జరిగిన తరువాత ఓట్ల లెక్కింపుకు దాదావు 23 రోజులు గడువు ఉండటంతో నేతలు దేశ విదేశాల్లో రిలాక్స్ మూడ్‌లోకి వెళ్లిపోయారు. జిల్లాకు చెందిన మంత్రి పెద్దిరెడ్డితోపాటు కొందరు విదేశాలకు వెళ్లిపోగా, మంత్రి ఆర్కే రోజా ఆధ్యాత్మిక యాత్ర నిర్వహించారు. ఇక టిడిపి మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ఎన్నికల్లో గెలవాలని ఉత్తరాది రాష్ట్రాల్లోని ఆలయాలను చుట్టేస్తున్నారు. కౌంటింగ్ సమయం ఆసన్నం కావడంతో రిలాక్స్ మూడ్ నుంచి సొంత నియోజకవర్గాలకు వస్తున్నారు నేతలు. కౌంటింగ్ లెక్కల్లో బిజీ బిజీగా గడపనున్నారు. గెలువు అవకాశాలపై బేరీజు వేసుకుంటున్నారు. ఇక దైవభక్తి ఎక్కువగా ఉండే మంత్రి ఆర్కే రోజా నామినేషన్‌కు ముందు, పోలింగ్ తరువాత కూడా ఆలయాలు చుట్టూ తిరిగారు. నగిరి నుంచి మూడోసారి గెలుపే లక్ష్యంగా వైసీపీ నుంచి ఎన్నికల బరిలో దిగిన రోజా నామినేషన్‌కు ముందు అరకు సమీపంలోని దక్షిణామూర్తి ఆలయం, తమిళనాడులోని కంచి కామాక్షి అమ్మవారిని, తిరుత్తణి సుబ్రమణ్య స్వామి ఆలయాలను సందర్శించారు.
ఇక పోలింగ్ అనంతరం తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయం, పుత్తూరులోని ఈశ్వర ఆలయంలో కళ్యాణం జరిపించారు. తమిళనాడులోని తిరువన్నామలైలో అరుణాచలశ్వర ఆలయాన్ని సందర్శించి గిరి ప్రతిక్షిణ చేశారు. షోలింగర్‌లోని నరసింహస్వామి దేవాలయం, మహారాష్ట్రలోని త్రయంబకేశ్వరం, కర్ణాటక మురుడేశ్వరంలోని శైవక్షేత్రాలకు వెళ్లి మొక్కులు చెల్లించారు. ఎన్నికల్లో విజయం సాధించేలా దైవానుగ్రహం కోసం ప్రయత్నించారు. ఇలా ఎన్నికల్లో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అన్ని ఎత్తులూ వేసిన అభ్యర్థులు ఆఖరిగా ఆలయాల చుట్టూ తిరుగుతూ ఇష్ట దైవం అనుగ్రహం కోసం ఆరాటపడుతున్నారు.



# నేటి నుంచే ట్యాంక్ బండ్‌పై స్టాల్స్

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పడి జూన్ 2 నాటికి పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఘనంగా వేడుకలు జరిపిస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఏర్పాట్లను పరేడ్ గ్రౌండ్స్ లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. జూన్ 1వ తేదీ సాయంత్రం నుంచే ట్యాంక్ బండ్ పై స్టాళ్లను ఏర్పాటు చేయిస్తున్నట్లుగా చెప్పారు. ఆ స్టాళ్లతో పాటుగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని సీఎస్ చెప్పారు. ట్యాంక్ బండ్ పై ఈ వేడుకలు జూన్ 2న రాత్రి 11 వరకు కొనసాగుతాయని వెల్లడించారు. 2వ తేదీ సాయంత్రం 7 గంటలకు ట్యాంక్ బండ్ పై వెలుగులు విరజిమ్మేలా టపాకాయలు కాల్చుతారని, కార్నివాల్ ఏర్పాటు చేయబోతున్నట్లుగా సీఎస్ వెల్లడించారు. ట్యాంక్బండ్పై స్వయం సహాయక బృందాలకు (సెల్ఫ్ హెల్ప్ గ్రూప్) చెందిన హస్తకళా ఉత్పత్తులు, చేనేత కళల స్టాళ్లు ఏర్పాటు చేస్తారని చెప్పారు. ఇంకా నగరంలోని ప్రముఖ హోటళ్ల ఫుడ్ స్టాళ్లు, పిల్లలు ఆడుకోవడం కోసం ప్లేయింగ్ జోన్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు కళారూపాల కార్నివాల్ జరుగుతుందని వెల్లడించారు. లేజర్ షోతో పాటు 5 వేల మంది ట్రైనీ పోలీసులు బ్యాండ్ ప్రదర్శన చేస్తారని సీఎస్ తెలిపారు. జూన్ 2 ఉదయం పరేడ్ గ్రౌండ్స్ లో జరిగే తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీకి సన్మానంతో పాటుగా రాష్ట్ర గీతాన్ని ఆవిష్కరిస్తారని సీఎస్ చెప్పారు. మరోవైపు, పరేడ్ గ్రౌండ్ లో జరిగిన వేడుకల్లో పాల్గొనడం కోసం ఉద్యమకారులతో సహా రాష్ట్రానికి చెందిన ప్రముఖులకు ఆహ్వానం పంపించారు. తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్కు కూడా ఆహ్వానం పంపారు. ప్రోటోకాల్ అడ్వైజర్ ద్వారా రేవంత్ రెడ్డి రాసిన ఆహ్వాన లేఖను మాజీ సీఎం కేసీఆర్ కు అందించారు. అయితే, ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. కేసీఆర్ హాజరవుతారా లేదా అనేదానిపై స్పష్టత లేదు.

# పల్నాడు పేరు చెడగొట్టొద్దు

- షాపులు క్లోజ్, ముందే అన్నీ తెచ్చిపెట్టుకోండి
- పల్నాడు జిల్లాలో పోలీసులు పటిష్ఠ చర్యలు
- ఎన్నికల కౌంటింగ్ క్రమంలో గురజాల ప్రజలకు అలర్ట్
- ఘర్షణల కేసుల్లో 1300 మందిని అరెస్ట్ చేసాం
- జూన్ 4న కౌంటింగ్ తరువాత కూడా 144 సెక్షన్ అమల్లో ఉంటుంది
- ఎస్పీ మల్లికా గార్గ్ పలు సూచనలు



పల్నాడు : మే 13న పోలింగ్ సందర్భంగా అనంతరం పల్నాడు జిల్లాతో సహా అనంతపురం, తిరుపతి జిల్లాలో ఘర్షణలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ హింసాత్మక ఘటనల్లో టీడీపీ, వైసీపీ వర్గాల వారికి అధిక సంఖ్యలో తీవ్ర గాయాలయ్యాయి. ఈ క్రమంలో జూన్ 4న కౌంటింగ్ సందర్భంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా పల్నాడు జిల్లాలో కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తూ నిరంతరం పహారా కాస్తున్నారు. కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు నిరంతరం భద్రతను పర్యవేక్షిస్తున్నారు. దేశంలోనే పల్నాడు ప్రాంతానికి మంచిపేరు ఉందని.. దాన్ని చెడగొద్దంటూ ఎస్పీ మల్లికా గార్గ్ అన్నారు. ఎన్నికల క్రమంలో జరిగిన గొడవలతో ఏపీలోనే కాదు దేశంలోనే చెత్త జిల్లాగా పల్నాడు పేరొందిందని అన్నారు. గ్రామాల్లో గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. అలాగే, కర్రలు, రాళ్లతో దాడి చేసుకోవడం, షాపులు, వాహనాలు తగలబెట్టడం వంటివి చేస్తే ఉపేక్షించమని అన్నారు. మాచర్ల, నరసరావుపేటలో జరిగిన గొడవలు దేశమంతటా మార్మోగాయని పేర్కొన్నారు. పోలీసులంటే ఎవరికీ భయం లేదని.. మరోసారి జిల్లాలో అల్లర్లు జరిగితే పోలీసులంటే ఏంటో చూపిస్తామని పేర్కొన్నారు. జిల్లా మొత్తం అరాచకంగా ఉందని.. మంచి జిల్లాగా మారడానికి అవకాశం ఉందని అన్నారు. ఈ క్రమంలో గురజాల పట్టణ, రూరల్ ప్రాంత ప్రజలకు పోలీసులు ముఖ్య విజ్ఞప్తి చేశారు.

జూన్ 1న (శనివారం) సాయంత్రం నుంచి ఇక్కడ 144 సెక్షన్ పూర్తిస్థాయిలో అమల్లో ఉంటుందని.. ఏ ఒక్క షావు కూడా ఓపెన్ చెయ్యరని తెలిపారు. జూన్ 5 వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని.. కావున ప్రజలు ఇబ్బంది లేకుండా వారికి కావాల్సిన సరుకులు, ఇతర సామగ్రిని ముందుగానే సమకూర్చుకోవాలని సూచించారు. అలాగే, స్థానికంగా షావులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయరాదని.. అలా ఓపెన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని గమనించి పోలీస్ వారికి సహకరించాలని సూచించారు. పోలింగ్ రోజు, అనంతరం జరిగిన పరిణామాల దృష్ట్యా కఠిన నిర్ణయాలు తీసుకున్నట్లు స్పష్టం చేశారు. కౌంటింగ్ ప్రక్రియను సీరియస్ గా తీసుకున్నామని.. పల్నాడులో జూన్ 2 నుంచి 5వ తేదీ వరకూ వరుసగా 4 రోజులు షావులు బంద్ చేయాలని వ్యాపార వర్గాలకు ఎస్పీ సూచించారు. పల్నాడులో గడిచిన 18 రోజులుగా 144 సెక్షన్ కొనసాగుతోందని అన్నారు. కౌంటింగ్ రోజున అల్లర్లకు పాల్పడిన, ప్రోత్సహించిన నాయకులు ఎవరినైనా వదిలేదని లేదని వార్నింగ్ ఇచ్చారు. 10 రోజుల వ్యవధిలోనే 160 కేసులు నమోదైనట్లు చెప్పారు. ఘర్షణల కేసుల్లో 1300 మందిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో నిందితులను పెట్టేందుకు జైళ్లు సరిపోక రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు పంపిస్తున్నట్లు చెప్పారు. గొడవల్లో బలవుతున్నది సామాన్య ప్రజలేనని.. కౌంటింగ్ రోజు అప్రమత్తంగా ఉండాలని.. ఎవరూ ఎలాంటి గొడవలకు పాల్పడొద్దని సూచించారు.



# సజ్జలపై తాడేపల్లిలో పోలీసులు కేసు

అమరావతి : ఆంధ్రప్రదేశ్లో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో తెలీదు. కాకపోతే విక్టరీ సంకేతాలన్నీ కూటమి వైపు చూపిస్తున్నాయి. తాజాగా వైసీపీ ప్రభుత్వం సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అడ్డంగా బుక్కయ్యారు. ఆయనపై తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంతకీ ఏ విషయంలో తెలుసా? రెండు రోజుల కిందట మీడియాలో సమావేశంలో కౌంటింగ్ ఏజెంట్లపై కీలక వ్యాఖ్యలు చేశారాయన. ఆ వ్యాఖ్యలపై టీడీపీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేయడం, కేసు నమోదు చేయడం చకచకా జరిగిపోయింది. ఇంతకీ సజ్జల ఏమన్నారు? బుధవారం తాడేపల్లిలో వైసీపీ కౌంటింగ్ ఏజెంట్లతో వైసీపీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మనం ఏమీ ఇక్కడ కూర్చొని రూల్స్ ఫాలో కావడానికి రాలేదని, సాధ్యమైనంత వరకు వాదన చేసేవాళ్లు కూర్చోవాలన్నారు సజ్జల. కౌంటింగ్ ఏజెంట్స్.. రూల్స్ ఫాలో అయ్యి వెనక్కి తగ్గేవాళ్లు రావద్దని తేల్చి చెప్పేశారు. టీడీపీ, జనసేన ఏజెంట్లకు ప్రతి విషయంలో అడ్డం తిరగాలని సూచన చేశారు. సజ్జల వ్యాఖ్యలు ముమ్మాటికీ ఎన్నికల నియమావళికి ఉల్లంఘించడమేనని ఆరోపించింది టీడీపీ. ఈ క్రమంలో టీడీపీ నేతలు దేవినేని ఉమ, న్యాయవాది గుడపాటి లక్ష్మీనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో 153, 505, 125 మూడు సెక్షన్ల కింద సజ్జలపై పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ మొదలు వైసీపీకి ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. చివరకు ఆ పార్టీలో కీలక నేత అయిన సజ్జలపై పోలీసులు కేసు నమోదు చేయడం కొందరు నేతలకు మింగుడుపడడం లేదు. ఇప్పుడే ఇలా ఉంటే, రేపటి రోజున అధికారంలోకి రాకపోతే పార్టీ పరిస్థితి ఏంటని చర్చించుకోవడం నేతల వంతైంది.

## చావనైనా చస్తాం కానీ..
# భూములివ్వబోమని చెప్పాం

- సీఎస్ స్వయంగా తమ భూములు పరిశీలించారంటున్న విశాఖ భూకబ్జా బాధితులు
- సీఎస్ ఆదేశాల మేరకే రైతుల పొలాల్లో రాళ్లు
- పీతల మూర్తియాదవ్ ఆగ్రహం



విశాఖపట్నం: సీఎస్ జవహర్రెడ్డి స్వయంగా వచ్చి తమ భూములను పరిశీలించారని విశాఖ ప్రాంతానికి చెందిన పలువురు రైతులు తెలిపారు. 40 ఏళ్లుగా భూములు సాగుచేసుకుంటున్నట్లు చెప్పామన్నారు. చావనైనా చస్తామని.. భూములు మాత్రం ఇవ్వబోమని తేల్చిచెప్పామని తెలిపారు. విశాఖకు చెందిన పలువురు భూకబ్జా బాధితులతో తెదేపా, జనసేన నేతలు శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అల్లరి మూకలను ఉసిగొల్పి బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని.. తమకు తాతల కాలం నుంచి వారసత్వంగా వచ్చిన భూముల్లో రాళ్లు పాతుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. భూములు లాక్కోవడంలో సీఎస్ జవహర్రెడ్డి హస్తం ఉందని భావిస్తున్నామన్నారు. భూములు ఇవ్వబోమని స్థానికులు పోరాడారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ తెలిపారు. సీఎస్ ఆదేశాల మేరకే రైతుల పొలాల్లో అధికారులు రాళ్లు పాతారని ఆరోపించారు. సీఎస్ జవహర్రెడ్డే స్వయంగా వచ్చారని రైతులు చెబుతున్నారు. పేదల భూములు కొట్టేసేందుకు వైకాపా రాబందులు వస్తున్నాయి. జీవో నంబర్ 596ను అడ్డుపెట్టుకుని భూములను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు. రైతులను భయపెట్టి భూములను కాజేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఇతరులు రాయించుకున్న విషయం రైతులకూ తెలియదు. రికార్డుల పరిశీలనకు అవకాశం లేకుండా వెబ్సైట్ను ఆపేశారు. అది ఓపెన్ చేస్తే భూములు ఎవరి పేరుతో ఉన్నాయో పరిశీలించవచ్చు. పోరాటానికి రైతులు ముందుకు రావడం అభినందనీయం. రైతుల గోడును కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం. అవసరమైతే ఈసీ, కోర్టుకూ వెళ్తాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు న్యాయం చేస్తుంది అని మూర్తియాదవ్ తెలిపారు.



# ఉమ్మడి రాజధాని కోసం జేడీ పోరాటం

- మరో పదేళ్లు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని కావాలి
- తనతో పాటు అన్ని పార్టీలు కలసి రావాలని సూచన
- తొలి నాళ్లలో డిమాండ్ చేసిన వైసిపి
- ఇప్పుడు ఈ డిమాండ్‌ను పట్టించుకోని ఇతర ఏపీ పార్టీలు

అమరావతి : జూన్ రెండో తేదీతో విభజన చట్టం ప్రకారం హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అనే హోదాను కోల్పోతుంది. పూర్తి స్థాయిలో తెలంగాణకు రాజధానిగా మారుతుంది. అయితే మరో పదేళ్లు ఉమ్మడి రాజధానిగా కొనసాగించేలా చూడాలని జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వీవీ లక్ష్మీనారాయణ డిమాండ్ చేస్తున్నారు. సమయం ముంచుకొస్తున్నందున అందరూ స్పందించాలని కోరుతున్నారు. హైదరాబాద్ ను ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా పదేళ్లకు మించి కొనసాగించాలనే అంశాన్ని ఏపీలోని అన్ని రాజకీయ పార్టీలు వెంటనే లేవనెత్తాలని పిలుపునిచ్చారు. ఇదే అంశంపై లక్ష్మీనారాయణ కొన్ని రోజుల కిందట కూడా స్పందించారు. ఏపీకి ఇంత వరకు రాజధాని ఏర్పడనందున, హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా మరో పదేళ్లు పొడిగిస్తూ భారత రాష్ట్రపతి ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకురావాలని కోరారు. అయితే ఉమ్మడి రాజధాని కొనసాగింపు అంశంపై ఏపీలో మరి ఏ ఇతర రాజకీయ పార్టీ కూడా స్పందించడం లేదు. ప్రధాన పార్టీలైన టీడీపీ, వైసీపీ, జనసేన ఈ విషయంలో మౌనంగా ఉంటున్నాయి. గతంలో వైసీపీకి చెందిన కొంత మంది నేతలు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ను కొనసాగించాలన్న ప్రస్తావన తెచ్చారు.

తర్వాత మళ్లీ మాట్లాడలేదు. ఇప్పుడు అసలు పట్టించుకోవడం లేదు. తెలుగుదేశం, జనసేన నేతలు అసలు ఈ టాపిక్ పై ఆసక్తి లేనట్లుగా ఉన్నారు. మరో వైపు జూన్ రెండో తేదీ తర్వాత ఏపీ అధీనంలో ఉన్న భవనాలను తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకోనుంది. ప్రస్తుతం లేక్ వ్యూ గెస్ట్ హౌస్ తో పాటు మరికొన్ని భవనాలు మాత్రమే ఏపీ అధీనంలో ఉన్నాయి. విభజన చట్టం ప్రకారం వాటిని ఏపీకి కేటాయించినందున.. ఆటోమేటిక్ గా అవి పదేళ్ల తర్వాత అంటే జూన్ రెడో తేదీన తెలంగాణ పరం అవుతాయి. ఏపీ అధికారులు తాము స్వాధీనం చేయబోమని నిరాకరించే అవకాశం ఉండదు. ప్రదాన పార్టీలు ఉమ్మడి రాజధానిపై సైలెంట్ గా ఉండటానికి కారణం... ఎలాంటి వ్యవహారాలు ప్రస్తుతం హైదరాబాద్ నుంచి జరగకపోవడమేనని భావిస్తున్నారు. ఉమ్మడి రాజధానిగా ఉన్నప్పటికీ గత ఆరేడేళ్లుగా ఏపీ పాలన పూర్తిగా ఏపీ నుంచే జరుగుతోంది. హైదరాబాద్ నుంచి చిన్న అధికారిక కార్యక్రమం కూడా జరగడం లేదు. ఇలాంటి ఉమ్మడి రాజధాని అనే ప్రస్తావన తీసుకు వస్తే.. సొంత రాజధాని విషయంలో మరింత గందరగోళం అవుతుందన్న ఉద్దేశంతో ఏపీ రాజకీయ పార్టీలు సైలెంట్ గా ఉంటున్నాయి. పైగా ప్రస్తతం ఎన్నికల ఫలితాల హడావుడిలో అక్కడి రాజకీయ పార్టీలు ఉన్నాయి. అందుకే పెద్దగా పట్టించుకోవడం లేదు.



## కౌంటింగ్ సమయంలో
# అల్లర్లు చేస్తే కఠిన చర్యలు

- ర్యాండమైజేషన్ పద్ధతిలో కౌంటింగ్ సిబ్బందిని కేటాయింపు
- కౌంటింగ్ ఏరియా మొత్తం నో స్మోకింగ్ జోన్‌గా ప్రకటన
- మూడంచెల భద్రత నడుమ కౌంటింగ్ ప్రక్రియ
- ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్

ప్రకాశం .. జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధిక పోలింగ్ శాతం నమోదైంది.. దర్శి నియోజకవర్గంలో ఏపీలో అత్యధికంగా 90.25 శాతం పోలింగ్ పర్సంటేజ్ వచ్చింది అని ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. ఒంగోలు పార్లమెంట్ కౌంటింగ్ రైజ్ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతుంది.. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలకు ఒక్కొక్క అసెంబ్లీకి 14 టేబుల్స్ చొప్పున 28 టేబుళ్ళు ఏర్పాటు చేస్తున్నాం.. ఒంగోలు పార్లమెంట్ పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు ప్రత్యేకంగా 40 టేబుల్స్ ఏర్పాటు చేశాం.. కౌంటింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ పద్ధతిలో కేటాయిస్తామన్నారు. పోస్టల్ బ్యాలెట్స్ ఎప్పటికప్పుడు స్ట్రాంగ్ రూమ్స్ కి చేర్చాం.. కౌంటింగ్ సిబ్బందికి నాలుగు బ్యాచ్లుగా ట్రైనింగ్ ఇచ్చామని కలెక్టర్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. అలాగే, అభ్యర్థులకు సంబంధించిన ఏజెంట్స్ దరఖాస్తులు జూన్ 1వ తేదీలోగా అందించాలి అని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చెప్పారు. మూడంచెల భద్రత నడుమ కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. కౌంటింగ్ సెంటర్ లోకి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.. కౌంటింగ్ ఏరియా మొత్తం నో స్మోకింగ్ జోన్ గా ప్రకటించాం.. కౌంటింగ్ సమయంలో అవాంతరాలు కలుగజేయాలని చూస్తే ఎటువంటి చర్యలు తీసుకోవటానికి కూడా వెనుకాడం.. అభ్యర్థులు కూడా కేవలం మూడు సార్లు మాత్రమే కౌంటింగ్ సెంటర్ నుంచి బయటకు వెళ్లి వచ్చే అవకాశం ఉందన్నారు.

కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్నీ రకాల చర్యలు తీసుకున్నాం అని కలెక్టర్ దినేష్ వెల్లడించారు. ఇక, కౌంటింగ్ కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ తెలిపారు. కౌంటింగ్ సెంటర్ ఎదురు ఎన్హెచ్16లో సింగిల్ లైన్ ట్రాఫిక్ డైవర్ట్ చేశాం.. ఈసీ ఉత్తర్వుల ప్రకారం కౌంటింగ్ కేంద్రంలో మూడంచెల భద్రత.. కౌంటింగ్ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుంది.. కౌంటింగ్ ఏరియాలో నో ఆల్కహాల్ జోన్.. జిల్లా వ్యాప్తంగా 156 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బలగాల ద్వారా బందోబస్తు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇక, జిల్లాలో 18 ముఖ్యమైన నాయకుల ఇళ్ళ దగ్గర ప్రత్యేక బందోబస్తు కొనసాగుతుంది అని ఎస్పీ సుమిత్ సునీల్ చెప్పారు. కాగా, 16 పార్టీ కార్యాలయాల దగ్గర పోలీస్ భద్రత ఏర్పాటు చేశామని ఎస్పీ సునీల్ పేర్కొన్నారు. లా అండ్ ఆర్డర్ ఘటన ఎదురైతే స్పాట్ యాక్షన్ కోసం మెజిస్ట్రేట్ లు అందుబాటులో అంటారు.. అన్నీ ప్రాంతాల్లో ఇప్పటికే పోలీస్ మాక్ డ్రిల్స్.. 765 గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమాలు చేశాం.. పల్లె ప్రాంతాల్లో నాయకులతో పీస్ మీటింగ్స్ నిర్వహించాం.. పోలింగ్ రోజు ఘర్షణలను పాల్పడ్డ 265 మందిపై రౌడీ షీట్స్ పెట్టామని తెలిపారు. 185 సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం.. బెట్టింగ్స్ కూడా మానిటర్ చేస్తున్నాం.. ఎగ్జిట్ పోల్స్ తర్వాత కూడా బాణసంచాకు అనుమతి లేదు.. విజయోత్సవ సభలకు కూడా అనుమతి లేదు.. సోషల్ మీడియా, వాట్సప్ లో విభేదాలు సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు.. ఈసీఐ చెప్పే వరకు ఎలక్షన్ కోడ్ అమలులో ఉంటుంది అని జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ వెల్లడించారు.

# అనధికారికంగా దత్తత స్వీకరణ చెల్లదు

- వివిధ ప్రాంతాల నుండి పిల్లల అక్రమ రవాణా
- సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న నేరాలు
- రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన నెలబాలల విక్రయాలు
- నేరాలు చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవన్న అధికారులు
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు



అమరావతి ... ఏపీలో పసి పిల్లలను విక్రయించినా, అనధికారికంగా దత్తత స్వీకరించినా కఠిన చర్యలు తప్పవని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన నెల నుండి ఒక సంవత్సరంలోపు కొంతమంది శిశువులును వివిధ ప్రాంతాల నుండి అక్రమంగా సేకరించినట్లు గుర్తించామన్నారు. సంతానం కలగలేని దంపతులను లక్ష్యంగా చేసుకుని దేశంలోని ప్రధాన నగరాల్లో విక్రయిస్తున్నట్లు తమకు సమాచారం వచ్చిందన్నారు. పసి పిల్లలను కొన్ని లక్షలకు విక్రయిస్తున్న కొంతమంది అంతరాష్ట్ర ముఠాను పోలీసు అధికారులు స్టింగ్ ఆపరేషన్ చేసి పట్టుకున్నట్లు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 16 మంది శిశువులను గుర్తించినట్లు తెలిపారు. వారిని హైదరాబాద్ శిశు సంరక్షణ కేంద్రంలో చేర్చినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ, రాష్ట్ర పోలీస్ అధికారులు తక్షణమే విచారణ చేపట్టి నివేదికను రాష్ట్ర బాలల హక్కుల కమిషన్‌కు సమర్పించాలని కోరారు. అలాగే మీడియాల్లో వచ్చిన కథనాల నేపథ్యంలో ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేశారు. ఆ బాలల వివరాలు సేకరించడంతో పాటు బాలల అక్రమ రవాణా రాకెట్ వెనుక ఉన్నవారిని గుర్తించాలన్నారు. ఇటీవల దేశంలోని ప్రముఖ స్వచ్ఛంద సంస్థలు నిర్వహించిన ఒక సర్వేలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. బాలల అక్రమ రవాణాను ప్రత్యేక నెట్వర్క్ రూపొందించి ఎక్స్ సోషల్ మీడియా వేదికగా నడువుతున్నట్లు తెలిపారు. పసిపిల్లలు ఫొటోలు పంపించి అడ, మగ లింగానికి ఒక ప్రత్యేక కోడ్‌లను ఉపయోగించి విక్రయాలు చేస్తున్నట్లు గుర్తించారు. రాష్టంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రిల్లో, ఫెర్టిలిటీ కేంద్రాలు, క్లినిక్‌లలో నిరంతరం నిఘా, పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. గ్రామ స్థాయిలో అంగన్వాడి, సచివాలయ సిబ్బంది పర్యవేక్షణ ఉండేలా చూడాలని రాష్ట్ర అధికారులను కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. అలాగే శిశువుల విక్రయాల అంశంపై ఎటువంటి సమాచారం అందినా వెంటనే బాలల హక్కుల కమిషన్ దృష్టికి తీసుకురావాలని తెలిపింది. వెంటనే సుమోటోగా కేసు నమోదు చేసుకుని వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు అధికారులు.

## అటు బాధ్యతలు...
# ఇటు పదవీ విరమణ

- ప్రింటింగ్ అండ్ స్టేషనరీ కమిషనర్‌గా బాధ్యతలు
- పదవీ విరమణ చేసిన ఏబీవీ, చేపట్టిన రోజే రిటైర్మెంట్
- ఇదే రోజు రిటైర్మెంట్ అయిన ఏబివి
- పలువురు అధికారులు, స్నేహితులు, అభిమానులు సంఘీభావం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు పదవీ విరమణ చేశారు. ప్రింటింగ్ అండ్ స్టేషనరీ డీజీ హోదాలో ఏబీవీ పదవీ విరమణ పొందారు. విజయవాడ ముత్యాలంపాడులోని ప్రింటింగ్ అండ్ స్టేషనరీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఉదయం ప్రింటింగ్ అండ్ స్టేషనరీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఏబీవీ సాయంత్రానికి పదవీ విరమణ పొందడం ప్రాధాన్యం సంతరించుకుంది. బాధ్యతలు స్వీకరించిన రోజే ఏబీ వెంకటేశ్వరరావు పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏబీవీని కలిసి పలువురు అధికారులు, స్నేహితులు, అభిమానులు సంఘీభావం తెలిపారు. ఏబీవీని కలిసి టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ శుభాకాంక్షలు తెలిపారు. ఎబీవీని కలిసి ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. వీరిద్దరూ ఒకే బ్యాచ్మేట్స్ కావడంతో పరస్పరం క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. ఏబీవీని ఆలింగనం చేసుకుని అభినందనలు తెలిపారు.

**ఐదేళ్లుగా ఏబీవీ న్యాయపోరాటం**

ఏబీ వెంకటేశ్వరరావు 2019కి ముందు టీడీపీ ప్రభుత్వంలో ఇంటలిజెన్స్ చీఫ్గా ఉండేవారు. జగన్ ప్రభుత్వం వచ్చాక పోస్టింగ్ దక్కలేదు. మొదట 6 నెలలు ఆయన ఖాళీగానే ఉండాల్సి వచ్చింది. తర్వాత రక్షణ పరికరాల కొనుగోలు వ్యవహారంలో అక్రమాలు జరిగాయనే నిందలు ఏబీ వెంకటేశ్వరరావుపై మోపారు. దీంతో ఏబీవీపై వైసీపీ ప్రభుత్వం మే 31, 2019న సస్పెన్షన్ వేటు వేసింది. దీన్ని సవాలు చేస్తూ ఏబీవీ హైకోర్టుకు వెళ్లారు. సుదీర్ఘ న్యాయ పోరాటం తర్వాత హైకోర్టు ఏబీవీపై సస్పెన్షన్ను కొట్టివేసింది. అయితే, ఏపీ హైకోర్టు తీర్పును ఛాలెంజ్ చేస్తూ ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది.

సర్వీసులో ఉన్న అధికారిని రెండేళ్ల కంటే ఎక్కువ కాలం సస్పెన్షన్లో ఉంచొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఏపీ వెంకటేశ్వరరావుపై ఉన్న సస్పెన్షన్ను రద్దు చేసింది. ఇక రాష్ట్ర ప్రభుత్వం విధించిన సస్పెన్షన్ ను కొద్ది రోజుల క్రితమే కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్) ఎత్తేసింది. అటు హైకోర్టు సైతం ఏబీవీకి పోస్టింగ్ ఇవ్వాలని.. క్యాట్ ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోబోమని స్పష్టంగా చెప్పింది. ఈ క్రమంలో ఆయన్ను సర్వీసులోకి తీసుకోవాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డి ఉత్తర్వులు ఇచ్చారు. అలా ఏబీవీని ప్రింటింగ్, స్టేషనరీ అండ్ స్పోర్ట్స్ పర్చేజ్ డీజీగా ప్రభుత్వం నియమించింది. కానీ, ఏబీవీ పదవి విరమణ చేయబోయే రోజు కూడా ఇదే కావడంతో.. శుక్రవారం (మే 31) బాధ్యతలు స్వీకరించనున్న రోజే సాయంత్రం ఉద్యోగ విరమణ చేయాల్సి వచ్చింది.

**హుందాగానే డ్యూటీ... హుందాగానే పదవీ విరమణ**

జగన్ ప్రభుత్వం సుప్రీంకోర్టు, హైకోర్టు, క్యాట్ చేత తనివితీరా మొట్టికాయలు వేయించుకున్న తర్వాత ఐపిఎస్ అధికారి ఏబీ వేంకటేశ్వర రావుని శుక్రవారం పదవీ విరమణకు కొన్ని గంటల ముందు విదులలోకి తీసుకుంది. అప్పుడు కూడా అంత సీనియారిటీ ఉన్న ఆయన పట్ల జగన్ ప్రభుత్వం పైశాచికానందమే ప్రదర్శించింది. ఇన్నేళ్ల సుదీర్గమైన సర్వీసు, ఎంతో అనుభవం ఉన్న ఆయనకు విజయవాడలోని పోలీస్ శాఖకు చెందిన ప్రింటింగ్, స్టేషనరీ అండ్ స్టోర్స్ పర్చేజ్ కమీషనర్గా పోస్టింగ్ ఇచ్చింది. అయితే పోస్టింగ్ ఏదైనప్పటికీ ఆయన దానిని చాలా హుందాగానే స్వీకరించారు. డ్యూటీలో చేరిన తర్వాత మీడియాతో మాట్లాడేటప్పుడు కూడా ఆయన చాలా హుందాగా మాట్లాడారు తప్ప జగన్ ప్రభుత్వం మీద తన అక్కసు వెళ్ళగ్రక్కలేదు. ఇప్పుడు నేను ప్రభుత్వోద్యోగిని. కనుక వివాదాస్పదమైన అంశాల గురించి మాట్లాడకూడదు. కానీ ఇన్నేళ్ళుగా నా కష్టకాలంలో నాకు తోడుగా నిలిచి, ధైర్యం చెప్పిన శ్రేయోభిలాషులు అందరికీ పేరుపేరునా ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలువుకుంటున్నాను. ప్రస్తుతానికి ఇంతకు మించి మాట్లాడలేను, అని అన్నారు. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ఆయన డ్యూటీ ముగిసింది. డ్యూటీలో చేరిన గంటల వ్యవధిలో పదవీ విరమణ చేసేలా చేయడం జగన్ ప్రభుత్వ పైశాచిక ఆనందానికి మరో నిదర్శనమని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. జగన్ ఎవరిపైనైనా కక్షగడితే అది ఏవిదంగా ఉంటుందో అర్దం చేసుకునేందుకు ఏబీ వేంకటేశ్వర రావు ఒక ప్రత్యక్ష నిదర్శనంగా ఉన్నారని టిడిపి నేత దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు.

సూర్య
విజయవాడ
శనివారం
1 జూన్ 2024
4
సంపాదకీయం
editpage@suryaa.com

1953 న్యూజీలాండ్కు చెందిన 'సర్ ఎడ్మండ్ హిల్లరీ', నేపాల్కు చెందిన 'టెన్సింగ్ నారే షెర్పా' ద్వయం తొలిసారి అత్యంత ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ పర్వాతాన్ని అధిరోహించి పర్వతారోహణ క్రీడా ప్రపంచ చరిత్రలో రికార్డు సృష్టించారు. 2008లో ప్రఖ్యాత పర్వతారోహకులు ఎడ్మండ్ హిల్లరీ తుది శ్వాస విడిచిన వేళ ఈ చారిత్రాత్మక ఘటనకు గుర్తుగా 29 మే 2008 నుంచి నేపాల్ ప్రభుత్వం 'అంతర్జాతీయ ఎత్తైన ఎవరెస్టు పర్వతం సముద్ర మట్టానికి 8,848, 86 మీటర్ల (29,031.7 " అడుగులు) ఎత్తున

## పర్వతారోహణ కు పెరుగుతున్న ఆదరణ

ఉన్నది. మౌంట్ ఎవరెస్టు పర్వతాన్ని నేపాలీలు 'సగరమతా' అని అలాగే టిబెటన్లు 'చోమోలున్గమా' పర్వతమని పిలుస్తారు. 1830- 43 శ్రీ మధ్య తొలిసారి సర్వే చేసిన భారత సర్వేయర్ జనరల్ 'సర్ జార్జ్ ఎవరెస్ట్' ఈ పర్వతాన్ని గుర్తించారు. వారి స్మారకార్థం ఈ పర్వతానికి 'ఎవరెస్ట్' అని నామకరణం చేశారు. అంతర్జాతీయ ఎవరెస్ట్ దినం వేదికగా పర్వతారోహకులు, ఔత్సాహిక పర్యాటక సంస్థలు పర్వతారోహణ క్రీడ పట్ల అవగాహన కల్పిస్తూ సదస్సులు, కార్యశాలలు ప్రదర్శనలు, ఆసక్తికర పోటీలు నిర్వహిస్తారు. హిమాలయాల్లోని 'మహాలంగూర్ హిమల్' సబ్-రేంజ్లో అత్యంత ఎత్తైన ఎవరెస్టు పర్వతం చైనా-నేపాల్ సరిహద్దుల్లో ఉన్నది. ఎవరెస్ట్ పర్వతారోహణలో ప్రతికూల వాతావరణం, బలమైన గాలులు, అవలాంచ్ ప్రమాదాలు, అలి ట్యూడ్ సిక్నెస్, మంచు చెరియలు విరిగి పడడం లాంటి ప్రాణాంతక ప్రమాదాలు ఉ 1 ఎవరెస్ట్ దినం' జరుపు కోవడం ఆనవాయితీగా మారింది. ప్రపం చంలోనే అత్యంత ంటాయి. 2019 గణాంకాల ప్రకారం 306కు పైగా ఎవరెస్ట్ పర్వతారోహకులు అధిరోహించాలనే ప్రయత్నాలలో ప్రాణాలు విడవడం, అలాంటి సాహసికుల పార్థివ దేహాలు ఆ మంచు కొండల్లోనే కలవడం జరిగింది. ఆక్సీజన్ బాటిల్ వెంట ఉన్నప్పటికీ పర్వతారోహకులు వాంతులు, అలసట, వికారం, హిమఘాతం (ఫ్రోస్బైట్), అల్పోష్ణ స్థితి లాంటి పలు అనారోగ్యాల పాలు అవుతారు. పర్వతారోహణాన్ని పూర్తి చేసి గర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగా జరుగుతుంది. నేటి వరకు 4,042 మంది పర్వతారోహకులు ఎవరెస్టు అధిరోహించగా, అందులో 635 మంది మహిళలు కూడా ఉన్నారు. పర్వతారోహణకు అనేక మాసాల శిక్షణ, తయారీ మరియు సమయాన్ని వెచ్చించాల్సి ఉంటుంది. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించుటకు దాదాపు 65,000 డాలర్ల రుసుము, ఖరీదైన పరికరాలు అవసరం అవుతాయి. ఎవరెస్ట్ పర్వతాన్ని అత్యధికంగా 21 సార్లు అధికోహించిన రికార్డును 'అపా షెర్పా' మరియు 'పుర్బా షెర్పా'లు దక్కించుకున్నారు. ప్రతి ఏటా మే, సెప్టెంబర్ మాసాలు ఎవరెస్టు ఎక్కడానికి అనువైన సీజన్లుగా గుర్తించారు. పర్వతారోహకులకు ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వరకు 19 రోజులు, అక్కడి నుండి ఎవరెస్ట్ శిఖరాగ్రానికి దాదాపు 40 రోజుల సమయం పడుతుంది. ప్రతి ఏటా దాదాపు 800 మంది ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహిస్తున్నారు. ఎన్ని అవాంతరాలు, ప్రతికూలతలు ఎదురైన పర్వతారోహకులు ఎవరెస్ట్ లాంటి అత్యంత ఎత్తైన మంచు పర్వతాన్ని అధిరోహించాలని తపన పడడం అభినందనీయం. ప్రాణాలకు తెగించి సాహసం చేసే పర్వతారోహణ సాహస వీరులకు శుభాకాంక్షలు తెలియజేద్దాం, ఆ క్రీడ పట్ల యువతను ప్రోత్సహిద్దాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# లోగో పై రాద్ధాంతం ఎందుకు?

● గత ప్రభుత్వంలో ఏకపక్షంగా నిర్ణయించారని ఆరోపణలు ● కొత్త లోగో పై బిఆర్ఎస్ అక్కసు ఎందుకు? ● నిరసనలు చేయడంలో మర్మమేమిటి? ● అమరుల వీరుల స్తూపం జోడించడంతో తమకు క్రెడిట్ రాదని ఆర్ఎస్ భావించిందా ? ● కెసిఆర్ ఆనవాళ్లు తుడిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వ యత్నమా? ● కొత్త లోగో తోొత్త పాలన అందించాలని కోరుకుంటున్న జనం● ఒకవైపు లోగో మరోవైపు టిఎస్ ను టీజీగా మార్చిన కాంగ్రెస్

విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో
9391618181

ఒకవైపు ముంచుకొస్తున్న రాష్ట్ర అవతరణ పదవ సంవత్సర వేడుకలు మరోవైపు ప్రభుత్వ లోగో పంచాయతీ గత ప్రభుత్వం తయారుచేసిన లోగోను కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడంతో భిన్నాభిప్రాయాలు వివిధ రకాల చర్చ చర్చలు కొనసాగుతున్నాయి. మరోవైపు అధికార విపక్షాల మధ్య మాటల యుద్ధం నిరసనలు ఆందోళనతో అట్టుడికితోంది తెలంగాణ రాష్ట్రం. గత ప్రభుత్వం రాచరిక పోకడతో కొనసాగిందని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా లోగో ఉంటుందని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేస్తుంది. అయితే మొదటి నుండి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల మధ్య యుద్ధం నడుస్తూనే ఉంది. చావు నోట్లు తలకాయ పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించానని మాజీ సీఎం కేసీఆర్ సోనియా గాంధీ దయతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ నేతలు బల్లగుద్ది చెబుతున్నారు. మరోవైపు భారతీయ జనతా పార్టీ మద్దతుతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని బిజెపి నేతలు స్పష్టం చేస్తున్నారు. ఈ చర్చలు ఈ విధంగా ఉండగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చర్చలోకి వెళ్తే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష ఈనాటిది ఆనాటిది కాదు. తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో విలీనం చేసినప్పటి నుండి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం కొనసాగుతూనే ఉంది. 1955లో ఫజల్ అలీ కమిషన్ తో మొదలైన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర వాదం 1969 లో తొలి విడత తెలంగాణ ఉద్యమం జరిగింది. ఆ ఉద్యమంలో 369 మంది అప్పటి ప్రభుత్వ ధమనకాండ కు బలికాగా ఉద్యమం పడిపోయింది. పడి లేచిన కడలి తరంగంలా మలి విడత ఉద్యమం ప్రారంభమైంది. 1996లో తెలంగాణ జనసభ పేరుతో భువనగిరిలో జరిగిన భారీ బహిరంగ సభ మరోసారి ప్రత్యేక ఉద్యమం చర్చ జరిగే విధంగా కొనసాగింది. ఆ తదుపరి కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సమితిని ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రారంభించారు. తెలంగాణలో పదేళ్లుగా పాలన ఎలా సాగింది? కొందరి ఆలోచనలకు అనుగుణంగానే సాగింది. ఓ కుటుంబం చెప్పు చేతుల్లో జరిగింది. కొందరి




అహంకారానికి కేరాఫ్గా మాత్రమే జరిగింది. అందుకే ప్రజలు వారిని సాగనంపారు. ప్రజాపాలన చేస్తారని నమ్మిన వారిని గద్దెనెక్కించారు. ఇప్పుడు దానికి అనుగుణంగానే మార్పులు మొదలయ్యాయి. రాచరికం ఆనవాళ్లు ఒక్కొక్కటిగా మాయమవుతున్నాయి. తెలంగాణ అంటే ఉద్యమాలకు నెలవు పోరాట పటిమకు కేరాఫ్ త్యాగాలకు ప్రతీక అలాంటి తెలంగాణకు సంబంధించిన రాజముద్ర ఎలా ఉండాలి? ఎలాంటి రాచరిక ఆనవాళ్లు లేకుండా ఉండాలి. అందుకే పాత రాజముద్రకు రిపేర్లు మొదలుపెట్టింది సీఎం రేవంత్ రెడ్డి సర్కార్. ఒక్కొక్కటిగా రాచరిక ఆనవాళ్లను చెరిపేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ కొత్త లోగోకు సంబంధించిన డిజైన్ను బిగ్ టీవీ ఎక్స్లూజివ్గా మీ ముందుకు తీసుకొచ్చింది. ఇందులో చాలా మార్పులు కనిపిస్తున్నాయి. ఒకసారి అవేంటో చూద్దాం. తెలంగాణ పాత లోగోను ఓసారి చూడండి. అందులో కాకతీయ కళాతోరణం చార్మినార్ కనిపిస్తాయి నిజానికి ఇవి రెండు తెలంగాణను పాలించిన కాలంలో ఆ రాజులు నిర్మించిన కట్టడాలు. వీటితో పాటు తెలంగాణ ప్రభుత్వం అని తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్లో కనిపిస్తోంది. వీటితో పాటు నాలుగు సింహాల ముద్ర కనిపిస్తోంది. బట్ కొత్త లోగోలో చార్మినార్, కాకతీయ కళాతోరణాన్ని తొలగించారు. వాటి ప్లేస్లో తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన వారికి గుర్తుగా నిర్మించిన అమరవీరుల స్థూపాన్ని చేర్చారు. అమరవీరుల స్మారకం అంటే 1969 తెలంగాణ ఉద్యమ పోరాట చిహ్నం నిజానికి ఇది తెలంగాణ ప్రజల త్యాగాలను గుర్తు చేసేలా ఉంది. అలాగే వ్యవసాయానికి పట్టం కట్టేలా మధ్యలో వరికంకులు ఉండేలా డిజైన్ చేశారు.. కొత్త లోగోలో అన్నింటికంటే ఇంట్రెస్టింగ్ పాయింట్ ఏంటంటే తెలంగాణ ప్రభుత్వం అని తెలుగులో దేవనాగరి లిపి అంటే హిందీలో తెలంగాణ శాసన్ అని చేర్చారు. మాములుగా మనం తెలంగాణ సర్కార్ అంటాము బట్ సర్కార్ అనేది కూడా రాచరికపు ఆనవాళ్లను సూచిస్తుందని దాన్ని కూడా శాసన్గా మార్చేసినట్టు తెలుస్తోంది. శాసన్ అంటే చట్టం.. ఇది రాజ్యాంగ బద్ధంగా ప్రజాపాలన అనే అర్థం వచ్చేలా ఉంది. అందుకే ఇదే పదాన్ని ఎంపిక చేసినట్లు కనిపిస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ పాత లోగోను తీసుకొచ్చినప్పుడే కొన్ని విమర్శలు వచ్చాయి. దశాబ్దాలుగా తెలంగాణ ప్రజల త్యాగాలు, అమరత్వం, పోరాట పటిమ అందులో కనిపించలేదన్న మాటలు వినిపించాయి. వేలాది మంది తెలంగాణ బిడ్డల త్యాగాలను స్మరించే అమరుల స్థూపం రాజముద్రలో లేకపోవడం రాచరిక చిహ్నాలైన కాకతీయ కళాతోరణం, చార్మినార్ ఉండటం నియంతృత్వ పాలనకు అద్దం పట్టిందన్న ప్రచారం జరిగింది. కానీ వినేవారు ఎవరు? తాము చెప్పిందే వేదం అన్న ధోరణి నడిచింది కదా అందుకే రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే లోగోపై ఫోకస్ చేశారు. ప్రజల ఆలోచనకు తగ్గట్టుగా మార్చేశారు. కాదేది రాజకీయానికి అనర్హం ఇది తెలిసిందే కదా లోగో అలా బయటికి వచ్చిందో లేదో దీని చుట్టూ రాజకీయం మొదలైంది. బీఆర్ఎస్ నేతలు రంగంలోకి దిగారు. రాజముద్రలో చార్మినార్, కాకతీయ తోరణాన్ని ఎందుకు తొలగిస్తారంటూ ధర్నాకు దిగారు. చార్మినార్ ముందు ధర్నా చేపట్టారు కేటీఆర్ రాష్ట్ర సాంస్కృతిక వారసత్వానికి చిహ్నాలుగా ఉన్న చార్మినార్, కాకతీయ కళాతోరణాన్ని తొలగించడం అస్సలు సరికాదు ఇది కేటీఆర్ చెబుతున్న మాట. అంతేకాదు హైదరాబాద్ అంటే గుర్తొచ్చేది చార్మినార్ మాత్రమే అని కానీ ప్రభుత్వం కావాలనే ఉద్దేశపూర్వకంగానే జరుగుతోందంటూ ఆరోపిస్తున్నారు కేటీఆర్.. మొత్తానికైతే లోగో డిజైన్పై చర్చోపచర్చలు జరుగుతున్నాయి. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలన్నదే ప్రభుత్వ అభిమతం సలహాలు, సూచనలు తీసుకునే ఇలాంటి వాటిని తీసుకొస్తే బెటర్ అనేది ప్రజల అభిప్రాయం ఏదేమైనా తెలంగాణ చరిత్ర అంటే నవాబులు, రాజులు కాదు. సగటు శ్రమజీవి, పోరాటం, అమరులు రేవంత్ ప్రభుత్వమైనా దీనిని గుర్తిస్తే బెటర్ అనేది మెజార్టీ ప్రజల అభిప్రాయం కనిపిస్తోంది. అయితే ఎవరి అభిప్రాయాలు ఎలా ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధానంగా తెలంగాణ అమరవీరుల స్మరించుకునే విధంగా తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని కొత్త లోగోలో పొందుపరిచారని, అమరవీరులను డిలీట్ చేస్తే కెసిఆర్ స్థాయి తగ్గుతుందని అందుకే విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. తెలంగాణ ఆకాంక్షల కోసం దశాబ్దాల తరబడి జరిగిన పోరాటంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరే విధంగా పాలన కొనసాగాలని మనము ఆశిద్దాం.

# లక్ష్యసాధనలో మన ప్రత్యేక ఆర్థిక మండలాల పయనమెటు ?

● స్వాతంత్ర్యానికి పూర్వమే హైదరాబాద్ రాష్ట్ర పారిశ్రామిక పురోగతి ● పంచవర్ష ప్రణాళికలతో అభివృద్ధికి మార్గనిర్దేశనం ● ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే మరోపైపు ఆర్థికాభివృద్ధిపై దృష్టి ● ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి,పక్కా ప్రణాళికలు

యేచన్ చంద్ర శేఖర్
8885050822

భారతదేశంలో పారిశ్రామికీకరణకు స్వాతంత్ర్యానంతరం 6 ఏప్రిల్ 1948న నాటి పరిశ్రమల మంత్రి డా శ్యామా ప్రసాద్ ముఖర్జీ మొట్టమొదటి ఇండస్ట్రియల్ పాలసీ 1948ను పార్లమెంటులో ప్రవేశపెట్టడంతో బీజం పడింది. ఏ దేశ ప్రగతికైనా సంక్షేమం మరియు అభివృద్ధి రెండు కళ్ళ లాంటివి. ప్రభుత్వాలు ఒక పక్క ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే మరోపైపు ఆర్థికాభివృద్ధిపై దృష్టి సారించాలి. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకునే పంచవర్ష ప్రణాళికలు రూపొందాయి. స్వాతంత్ర్యానంతరం తీవ్ర ఆహార కొరతతో కొట్టుమిట్టాడుతున్న నేపథ్యంలో, మొదటి పంచవర్ష ప్రణాళికలో (1951-56) వ్యవసాయరంగానికి, రెండవ పంచవర్ష ప్రణాళికలో (1956-61) పారిశ్రామికరంగానికి పెద్దపీట వేసారు. పారిశ్రామికీకరణతో చిన్న, మధ్యతరహా మరియు భారీ పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు ఏర్పడడంతో దేశంలో నిరుద్యోగం తగ్గి ప్రజల తలసరి ఆదాయంతో పాటు సమాజ ఆదాయం పెరిగి ఉత్పాదక రంగం పరుగులు పెడుతుంది.
1973లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ప్రారంభించబడిన "ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ" 2014లో రాష్ట్ర విభజన అనంతరం, "తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ"గా రూపాంతరం చెందింది. అభివృద్ధి చెందిన ప్లాట్లు/షెడ్లు, రోడ్లు, డ్రైనేజీ, నీరు, విద్యుత్ మరియు ఇతర మౌలిక సదుపాయాలతో కూడిన సంభావ్య వృద్ధి కేంద్రాలను గుర్తించడం మరియు అభివృద్ధి చేయడం, పారిశ్రామిక వాడలకు సమీపంలో కార్మికులకు గృహ నిర్మాణం వంటి సామాజిక మౌలిక సదుపాయాలను అందించడంబీ సంబంధిత శాఖల సమన్వయంతో సమాచార, రవాణా మరియు ఇతర సౌకర్యాలను కల్పించడం కోసం ఈ సంస్థ స్థాపించబడింది. ఈ సంస్థ పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో కూడా కొన్ని క్రియాశీల ప్రాజెక్టను చేపట్టింది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను సృష్టించడం మరియు అనేక నియంత్రణలు మరియు అనుమతులను సులభతరం చేయడానికి, భారతదేశంలో ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి, పెట్టుబడిదారులలో విశ్వాసం కలిగించడానికి, స్థిరమైన ఆర్థిక విధాన పాలనను అందించడానికి, ఉపాధికల్పన కోసం భారత ప్రభుత్వం ఏప్రిల్ 2000లో ప్రత్యేక ఆర్థిక మండళ్ళ (సెజ్) విధానాన్ని ప్రకటించగా "ప్రత్యేక ఆర్థిక మండలాల చట్టం, 2005"కు మే, 2005లో పార్లమెంటులో మరియు జూన్ 23, 2005న రాష్ట్రపతి ఆమోదం లభించింది. భారతీయ సెజ్ విధానం ప్రభుత్వ, ప్రైవేట్ లేదా ఉమ్మడి భాగస్వామ్యంతో కొనసాగేందుకు జాతీయ మరియు అంతర్జాతీయ ప్రైవేట్ డెవలపర్లకు సమానావకాశాలను అందిస్తుంది. ఇండియా బ్రీఫింగ్ సంస్థ "ఇన్వెస్టింగ్ ఇన్ ఇండియాస్ తెలంగాణ స్టేట్: ఎ క్విక్ గైడ్" డిసెంబర్ 21, 2023 నివేదిక ప్రకారం తెలంగాణలో మొత్తం 67 నోటిఫైడ్ స్పెషల్ ఎకనామిక్ జోన్లు (సెజ్) ఉండగా వాటిలో క్రింద పేర్కొన్న 28 మాత్రమే కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. రంగారెడ్డి జిల్లాలోని నానక్ రాం గూడలో ఐటి మరియు ఐటి ఆధారిత సేవలు, మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లోని రాజాపూర్ మరియు పోలేపల్లిలో ఫార్మాసూటికల్, మెదక్ జిల్లా ములుగు లోని కారకపట్లలో బయోటెక్నాలజీ, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం లోని ఆదిభట్లలో ఏరోస్పేస్ మరియు ప్రెసిషన్ ఇంజనీరింగ్, రంగారెడ్డి జిల్లా షామీర్ పేట్ లో బయోటెక్నాలజీ, రంగారెడ్డి జిల్లా మాధాపూర్ లో రహేజా ఐటి మరియు ఐటి ఆధారిత సేవలు, రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో సెమీకండక్టర్స్, రంగారెడ్డి జిల్లాలో విప్రో ఐటి మరియు ఐటి ఆధారిత సేవలు, రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో జెమ్స్ మరియు జువెలర్స్, రంగారెడ్డి జిల్లా మాధాపూర్ లో టెక్ మహీంద్ర (సత్యం కంప్యూటర్స్) ఐటి మరియు ఐటి ఆధారిత సేవలు, రంగారెడ్డి జిల్లా మణికొండలో లాంకోహిల్స్ ఐటి మరియు ఐటి ఆధారిత సేవలు, రంగారెడ్డి జిల్లా రావిర్యాల్ లో ఇందు టెక్ జోన్ ఐటి మరియు ఐటి ఆధారిత సేవలు, రంగారెడ్డి జిల్లా రాయదుర్గ్ లో దివ్యశ్రీ ఎన్ ఎస్ ఎల్ ఇన్ఫ్రా ఐటి మరియు ఐటి ఆధారిత సేవలు, రంగారెడ్డి జిల్లా కాంచ ఇమారత్ లో జె టి హోల్డింగ్స్ ఐటి మరియు ఐటి ఆధారిత సేవలు, రంగారెడ్డి జిల్లా కాంచ ఇమారత్ లో స్టార్ గేజ్ ఐటి మరియు ఐటి ఆధారిత సేవలు, రంగారెడ్డి జిల్లా గోపన్ పల్లిలో విప్రో ఐటి మరియు ఐటి ఆధారిత సేవలు, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఆదిభట్లలో టాటా కన్సల్టెన్సీ ఐటి మరియు ఐటి ఆధారిత సేవలు, రంగారెడ్డి జిల్లా ఘట్ కేసర్ లోని పోచారంలో ఇన్ఫోసిస్ ఐటి మరియు ఐటి ఆధారిత సేవలు, రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లిలో ఏ పి టెక్నో ప్రాజెక్ట్ ఐటి మరియు ఐటి ఆధారిత సేవలు, రంగారెడ్డి జిల్లా బహదూర్ పల్లిలో టెక్ మహీంద్ర (సత్యం కప్యూటర్స్) ఐటి మరియు ఐటి ఆధారిత సేవలు, రంగారెడ్డి జిల్లాలో సి ఎం సి, రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి లోని గచ్చిబౌలిలో డి ఎల్ ఎఫ్ ఐటి మరియు ఐటి ఆధారిత సేవలు, రంగారెడ్డి జిల్లా ఉప్పల్ ఇండస్ట్రియల్ డెవెలప్మెంట్ ఏరియాలో టాప్ నాచ్ ఇన్ఫ్రా ఐటి మరియు ఐటి ఆధారిత సేవలు, రంగారెడ్డి జిల్లా ఘట్ కేసర్ లోని పోచారంలో సెరీన్ ప్రాపర్టీస్ ఐటి మరియు ఐటి ఆధారిత సేవలు, రంగారెడ్డి జిల్లా బాచుపల్లిలో మైటాస్ హిల్ కౌంటీ ఐటి మరియు ఐటి ఆధారిత సేవలు, రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లిలో నవయుగ లీగల్ ఎస్టేట్స్ ఐటి మరియు ఐటి ఆధారిత సేవలు, రంగారెడ్డి జిల్లాలో జెన్ ప్యాక్ట్ ఐటి మరియు ఐటి ఆధారిత సేవలు, రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో జీఎంఆర్ అంతర్జాతీయ విమానాశ్రయం. ప్రత్యేక ఆర్థిక మండలాలలో వ్యాపారాన్ని సులభతరం చేయడానికి సంస్థలకు ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలను అందిస్తుంది. యూనిట్ల అభివృద్ధి, నిర్వహణ కోసం సుంకం లేని దిగుమతి లేదా దేశీయ వస్తువుల సేకరణ, విద్యుత్ సుంకం, మొదటి 5 సంవత్సరాలకు ఎగుమతి ఆదాయంపై 100 శాతం ఆదాయపు పన్ను మినహాయింపు, ఆ తర్వాత 5 సంవత్సరాలకు 50 శాతం మరియు తదుపరి 5 సంవత్సరాల్లో ఎగుమతి లాభంలో 50 శాతం, కనీస ప్రత్యామ్నాయ పన్ను, జీఎస్టీ, సర్వీస్ ట్యాక్స్ నుండి మినహాయింపు, కేంద్ర మరియు రాష్ట్ర అనుమతుల కోసం సింగిల్ విండో క్లియరెన్స్, దిగుమతుల లైసెన్స్ మినహాయింపు, తయారీ రంగంలో కొన్ని విభాగాలను మినహాయించి, 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్డిఐ) అనుమతి, కస్టమ్స్ మరియు ఎగుమతి-దిగుమతి విధానానికి ప్రత్యేక డాక్యుమెంటేషన్ నుండి మినహాయింపు, మెచ్యూరిటీ పరిమితులు లేకుండా గుర్తింపు పొందిన బ్యాంకుల నుండి సంవత్సరానికి 500 మిలియన్ డాలర్ల వరకు బాహ్య వాణిజ్య రుణాలపై అనుమతి లాంటి ప్రోత్సాహకాలతో పాటు అనేక సెజ్ లలో అభివృద్ధి చెందిన ప్లాట్లు మరియు వెంటనే వాణిజ్య కార్యకలాపాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్న స్థలాన్ని అందిస్తాయి. నిబంధనల ప్రకారం, సెజ్



అధికారిక ఆమోదం పొందిన మూడు సంవత్సరాలలోపు కార్యకలాపాలను ప్రారంభించాలి. స్వాతంత్ర్యానికి పూర్వమే హైదరాబాద్ రాష్ట్ర పారిశ్రామిక పురోగతికి నిదర్శనమే నాటి నిజాం గ్యారంటీడ్ స్టేట్ రైల్వే - 1875, సబ్బు ఫ్యాక్టరీ - 1919, కారా?నా జిందా తిలిస్మాత్ - 1920, సింగరేణి కాలరీస్ - 1920, పారిశ్రామిక ఆల్కహాల్ ఫ్యాక్టరీ - 1925, షాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీ - 1925, డెక్కన్ గ్లాస్ వర్క్స్ - 1927, హైదరాబాద్ దక్కన్ సిగరెట్ ఫ్యాక్టరీ - 1930, వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ మరియు చార్మినార్ సిగరెట్ ఫ్యాక్టరీ - 1930, ఆజం జాహీ మిల్స్ (వరంగల్) - 1934, నిజాం చక్కర కర్మాగారం (నిజామాబాద్) - 1937, సిర్పూర్ పేపర్ మిల్స్ %-% 1938, ఆల్విన్ మెటల్ వర్క్స్ - 1942, ప్రాగా టూల్స్ - 1943, దక్కన్ ఎయిర్ వేస్ - 1945, హైదరాబాద్ ఆస్బెస్టాస్ %-% 1946 మరియు సిర్ సిల్క్ %-% 1946. 1912-13 నుండి హైదరాబాద్ రాష్ట్రంలో పరిశ్రమలు మరియు వాణిజ్యంపై వ్యయం క్రమంగా పెరిగింది. 1920 లోనే హైదరాబాద్ రాష్ట్రంలో పత్తి జిన్నింగ్, ప్రెస్సింగ్ మిల్లులు మినహా 120 ఫ్యాక్టరీలు ఉండేవి. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో యుద్ధ సంబంధిత సామాగ్రి తయారీ కోసం ఆల్విన్ మెటల్ వర్క్స్ మరియు ప్రాగా టూల్స్ కార్పొరేషన్ (1943) స్థాపించబడ్డాయి.ఫిబ్రవరి 10, 2024న శాసనసభలో బడ్జెట్ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇటీవల స్విట్జర్లాండ్లోని దావోస్లో జరిగిన "వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్" సమావేశంలో ముఖ్యమంత్రి మరియు పరిశ్రమలు మరియు ఐటీ శాఖల మంత్రి పలు మల్టీనేషనల్ కంపెనీలతో రాష్ట్రంలో పెట్టుబడుల పెట్టేందుకు సంప్రదింపులు జరిపారని తెలిపారు. ఉపాధి అవకాశాలు కల్పించడంలో సూక్ష్మ, చిన్న పరిశ్రమలు (ఎం ఎస్ ఎం ఈ) ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని, కేంద్రం యొక్క మైక్రో స్మాల్ ఎంటర్ప్రైజెస్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (%మీజుజుణూ%) నిధులను తెలంగాణ సమర్థవంతంగా వినియోగించుకుంటుందన్నారు. ప్రధానమంత్రి మిత్ర నిధులతో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కును, కేంద్ర సహకారంతో రెండు లెదర్ పార్కులను కూడా అభివృద్ధి చేస్తామన్నారు. ఫార్మా క్లస్టర్లను జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేసి కనీస నష్టం వాటిల్లకుండా సంతులిత అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తామన్నారు. ఎగుమతులను సులభతరం చేసేందుకు రాష్ట్రంలో రెండు డ్రై పోర్టను ఏర్పాటు చేస్తామన్నారు. వార్షిక బడ్జెట్లో పరిశ్రమల శాఖకు రూ.2,543 కోట్లు ప్రతిపాదిస్తున్నామని, ఐటీ రంగాన్ని బలోపేతం చేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ను ఉపయోగించుకోవడం ద్వారా 2-3 టైర్ నగరాలను అభివృద్ధి చేస్తామని, ఫైబర్ నెట్వర్క్ కనెక్టివిటీలో రాష్ట్రాన్ని పటిష్టంగా మారుస్తామని, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోసం కొత్త ఐటీ పాలసీని రూపొందించనున్నామని, వార్షిక బడ్జెట్లో రూ.774 కోట్లు ప్రతిపాదించామని తెలిపారు.

# సోషల్ మీడియాను వ్యసనంగా మార్చొద్దు!

● సోషల్ మీడియా వినియోగం పెరగటం ఆందోళన కరం ● పెద్దలతోపాటు.. చిన్నారులు సైతం దీనికి అడిక్ట్ ● ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్.. మాధ్యమాలకు దూరంగా ఉండలేని పరిస్థితి ● తప్పుడు సమాచారంతో అకౌంట్ క్రియేట్ చేస్తుండటం సరికానిది ● తల్లిదండ్రులు పిల్లలను ఎప్పుడూ గమనిస్తుండటమే క్షేమకరం

సిద్ధగౌని సుదర్శన్
97017 03684

ఆధునిక కాలంలో సోషల్ మీడియా వినియోగం బాగా పెరుగుతోంది. చాలామంది దీనికి బానిసలుగా మారుతున్నారు. పెద్దలతోపాటు.. చిన్నారులు సైతం దీనికి అడిక్ట్ అవుతుండటం ప్రస్తుతం ఆందోళన కలిగిస్తోంది. రోజులో ఓ గంటసేపైనా ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్.. వంటి మాధ్యమాలకు దూరంగా ఉండలేకని పరిస్థితి. ముఖ్యంగా పిల్లలు వీటికి బానిసలుగా మారుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. అది క్రమంగా కొంతమందిలో మానసిక సమస్యలకు దారి తీస్తుందని పలు స్టడీలు వెల్లడిస్తున్నాయి. దానికి తగ్గట్టే చాలామంది తల్లిదండ్రులు 'మా పాప రోజూ ఇన్స్టాలోనే ఉంటుంది.. దాంతో చదువులో వెనకబడిపోయింది', 'మా బాబు ఉదయం లేచిన దగ్గర్నుంచి రాత్రి పడుకునేదాకా ఫేస్బుక్ ఆలోచనల్లోనే మునిగి తేలుతున్నాడు. ఆ మాయలో పడి రాత్రి సరిగ్గా తినట్లేదు.. నిద్ర కూడా పోవడం లేదు' అంటూ తమ వద్దకు తల్లిదండ్రులు క్యూ కడుతున్నారని చెబుతున్నారు మానసిక నిపుణులు. బోర్ కొట్టినప్పుడు, ఒత్తిడిగా అనిపించినప్పుడు తమ స్నేహితులతో మాట్లాడడం కోసం, తమ సమాచారాన్ని పంచుకోవడానికి.. చాలామంది టీనేజ్ పిల్లలు ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ఎక్స్.. వంటి సామాజిక మాధ్యమాలను విపరీతంగా ఉపయోగిస్తున్నారని కొన్ని సర్వేలు చెబుతున్నాయి. అయితే ఈ వాడకం పరిమితంగా ఉం టే పర్లేదు కానీ వ్యసనంగా మారితేనే మానసిక సమస్య ల ముప్పు పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు. ఒక రీసెర్చ్ ప్రకారం.. 11 ఏళ్ల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలకు ఎట్టిపరిస్థితుల్లోనూ సోషల్ మీడియాను అలవాటు చేయకూడదట. ఎందుకంటే.. ఆ వయసు వరకు మెదడులో ఎదుగుదల ఉంటుంది. అటువంటి సమయంలో సోషల్ మీడియా అలవాటు చేస్తే.. వాళ్ల బిహేవియర్లో



మార్పులు వస్తాయట. సోషల్ మీడియాను చూస్తూ పిల్లల్లో రకరకాల ప్రవర్తనలు అలవాటు అవుతాయని.. దాని వల్ల.. వాళ్లు ప్రవర్తించే విధానం కూడా మారిపోతుందని సర్వే చెబుతోంది. తమకు 13 ఏళ్ల కంటే ఎక్కువ వయసు ఉందని.. 11 నుంచి 12 ఏళ్ల వయసు ఉన్నవాళ్లే ఎక్కువగా సోషల్ మీడియా ప్లాట్ఫామ్స్ తప్పుడు సమాచారంలో అకౌంట్ క్రియేట్ చేసి దాన్ని ఉపయోగిస్తున్నారట. మరికొందరు పిల్లలు 10 ఏళ్ల లోపు వారేనంటూ సర్వే తెలిపింది. 13 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయసు నుంచి సోషల్ మీడియా వాడితే అనర్థాల కంటే కొన్ని లాభాలే ఉన్నాయని రీసెర్చర్స్ చెబుతున్నారు. దాని వల్ల వాళ్లను సోషలైజ్ అయ్యే విధానం తెలుస్తుందని.. నెట్వర్క్ పెంచుకోగలుగుతారని.. అలాగే కమ్యూనికేషన్ కూడా పెరుగుతుందని చెబుతున్నారు. కాకపోతే సోషల్ మీడియాను వాడే సమయాన్ని మాత్రం తగ్గించాలని.. దాని కోసం పిల్లల తల్లిదండ్రులు పిల్లలను ఎప్పుడూ గమనిస్తూ.. వాళ్లు ఏం చేస్తున్నారో చెక్ చేస్తూ వాళ్లకు తోడుగా ఉంటే సోషల్ మీడియా వల్ల పెద్దగా వచ్చే ప్రమాదం ఏం లేదని అంటున్నారు. సోషల్ మీడియా వాడకం, అతి వాడకానికి మధ్య సన్నని గీత ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఆ గీతను దాటడంతో అనేక పరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉందని రౌండ్గ్లాస్ సంస్థకు చెందిన మెంటల్ అండ్ వెల్బియింగ్ గ్లోబల్ అధినేత ప్రాకృతి పొద్దార్ వెల్లడించారు. 'సోషల్ మీడియా వినియోగంపై చిన్నారులకు సరైన విచక్షణ ఉండదు. ఎంతవరకు వాడాలి? ఎలాంటివి చూడాలి? అనే వాటిపై అవగాహన ఉండదు. ఫలితంగా ఎక్కువ సేపు కాలక్షేపం చేస్తూ ఉంటారు. తద్వారా సోషల్ మీడియాకు బానిసై మానసికంగా కుంగిపోతుంటారు. సోషల్ మీడియాలో చేసిన పోస్టులకు సరైన రెస్పాన్స్ రాకపోతే ఆందోళనకు గురవుతారు' అంటూ ప్రాకృతి హెచ్చరించారు.విచక్షణా జ్ఞానంతో మంచి చెడు తేడా గ్రహించగల స్వీయ నియంత్రణ పాటించగల పరిస్థితుల్లో ఉన్న మనమే.. ఇలా మారిపోయాం అంటే.. ఇక వేటికైనా ఇట్టే ఆకర్షితులయ్యే చిన్నారుల పరిస్థితి ఏంటి? కొన్ని ఆన్ లైన్ గేమ్స్ ఎంత ప్రమాదకరమైనవి అంటే.. ఓ స్టేజ్ తర్వాత కొందరు ఆ గేమ్ లో పూర్తిగా ఇన్వాల్వ్ అయిపోతారు. ఓ రకంగా ఆ గేమ్ కి బానిసలైపోతారు. అక్కడ ఇన్ స్ట్రక్షన్ లో ఏముంటే అవి గుడ్డిగా చేస్తూ పోతారు. తప్పా? ఒప్పా? అన్న ఆలోచన ఉండదు. మంచి చెడు గుర్తించలేరు. చివరకు ఆ గేమ్ మాయలో పడి కొందరు బలవన్మరణాలకు పాల్పడుతుంటారు. ఎందుకుంటే, ఆ గేమ్స్ లో అలా పిల్లలు, పెద్దలు అన్న తేడా లేకుండా అందరినీ అట్రాక్ట్ చేసే జిమ్మిక్కులు ఉంటాయి. ఒక్కసారి వాటిలో చిక్కుకుంటే ఇక బయటపడటం అసాధ్యం. సోషల్ మీడియా కూడా ఇలాంటిదేనన్నది ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ హెచ్చరిక.. కొన్ని గేమ్స్ తో ప్రమాదరకం కాకపోయినప్పటికీ.. సోషల్ మీడియాకు అంతకంతకు అలవాటు పడే ఏఐ అల్గారిథమ్స్ ఉంటాయని, కాబట్టి తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని ఆయన హెచ్చరిస్తున్నారు. పిల్లల మానసిక వైద్యులు కూడా ఇవే సూచనలు చేస్తున్నారు. పిల్లల సోషల్ మీడియా వినియోగంపై తల్లిదండ్రులకు ఎలాన్ మస్క్ కీలక సూచనలు గమనిస్తే, పిల్లలు ఎక్కువగా సోషల్ మీడియా వినియోగిస్తే హాని కలుగుతుందన్నారు. పిల్లలు ఎక్కువసేపు ఎంగేజ్ అయ్యేలా సోషల్ మీడియా యాప్స్ ను డిజైన్ చేస్తున్నారని, పిల్లలను తల్లిదండ్రులు కనిపెడుతూ ఉండాలన్నారు మస్క్. పిల్లల సోషల్ మీడియా వినియోగానికి పరిమితి పెట్టాలని సూచించారు. సోషల్ మీడియాలో చిక్కుకుపోతున్న యూజర్లు, ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్ స్టాగ్రామ్ లేకుండా ఉండలేని స్థితికి చేరుకుంటున్నారని తెలిపారు. సోషల్ మీడియా వినియోగంతో పిల్లల ఆలోచనాశక్తి తగ్గిపోతుందని, జాగ్రత్త పడకపోతే ముప్పు తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కనుక, సోషల్ మీడియాను వీలయినంత వరకు పిల్లలకు దూరంగా ఉంచడమే మంచిది.

# అంచనాలు మించిన భారత జీడీపీ

2023-24 ఆర్థిక సంవత్సరం జనవరి-మార్చి త్రైమాసికంలో అంచనాలు మించి జీడీపీ 7.8 శాతం నమోదైంది. తయారీ రంగంలో బలమైన వృద్ధి కనిపించింది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి (%ఖీ%24) గానూ దలాల్ స్ట్రీట్ అంచనాలను అధిగమించింది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను జీడీపీ 8.2 శాతానికి పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ ఇదే జోరు కొనసాగుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. శుక్రవారం ఎన్ఎస్ఓ విడుదల చేసిన డేటా ప్రకారం, రంగాల వారీగా విశ్లేషిస్తే రియల్ గ్రాస్ వ్యాల్యూ 2022-23 ఆర్థిక సంవత్సరంలోని 6.7 శాతంతో పోలిస్తే 2023-24 ఆర్థిక సంవత్సరంలో 7.2 శాతానికి పెరిగింది. ఈ వృద్ధి భారత ఆర్థిక వ్యవస్థను 3.5 ట్రిలియన్ డాలర్ల వైపు నడిపించింది. రానున్న కొన్నేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లకు చేరుకోవడానికి ఇది ఉపకరిస్తుందని భావిస్తున్నారు.

2022-23 ఆర్థిక సంవత్సరంలో జనవరి-మార్చి త్రైమాసికంలో దేశ జీడీపీ 6.2 శాతంగా నమోదైంది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి 7 శాతం వృద్ధి రేటు నమోదైంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు జీడీపీలో 5.63 శాతంగా నమోదైంది. వాస్తవానికి బడ్జెట్లో 5.8 శాతంగా నమోదు కావొచ్చునని అంచనా వేశారు. వాస్తవ రూపంలో చూసినప్పుడు ఆదాయం, వ్యయం మధ్య వ్యత్యాసం రూ.16.53 లక్షల కోట్లుగా ఉన్నట్లు అధికార గణాంకాలు వెల్లడించాయి. స్థూలంగా పన్నుల రూపంలో రూ.23.26 లక్షల కోట్లు ప్రభుత్వానికి రాగా వ్యయం రూ.44.42 లక్షల కోట్లుగా ఉంది.




# వేడిగాలులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి

● 24గంటల్లో 50మంది బలి ● ఆస్పత్రుల్లో అనేక మంది! ● మరికొందరి పరిస్థితి విషమం
● జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక



న్యూఢిల్లీ : ఉత్తరాది రాష్ట్రాలను వేడి గాలులు కుదిపేస్తున్నాయి. ఢిల్లీ, రాజస్థాన్, హరియాణా, పంజాబ్, బిహార్‌లో వేసవి ఉష్ణోగ్రతలు పోటీపడుతున్నాయి. వేడి గాలులకు తట్టుకోలేక పలు రాష్ట్రాల్లో గడిచిన 24 గంటల్లో 50 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది.

**బిహార్లో 26మంది బలి :** బిహార్లో ఎండ వేడిమికి 24 గంటల్లో 26 మంది మరణించారు. అందులో ఒక ఏఎస్ఐ, ఎన్నికల విధుల్లో ఉన్న సైనికుడు కూడా ఉన్నారు. బక్సర్ జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో గత 24 గంటల్లో ముగ్గురు మృతి చెందారు. నవనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి జవాన్ మృతి చెందాడు. రోహ్తాస్‌లో ఇన్‌స్పెక్టర్‌తో సహా ముగ్గురు వ్యక్తులు మరణించారు. ససారం సిటీ పోలీస్‌స్టేషన్‌లోని కాళీస్థాన్ సమీపంలో ఒక మహిళ కూడా వేడిగాలుల కారణంగా మరణించింది. భోజ్‌పుర్‌లో ఎండ వేడిమికి ముగ్గురు వ్యక్తులు మరణించారు.అర్రాలో ఎండ వేడిమికి ఐదుగురు పోలింగ్ సిబ్బంది మరణించారు. నలంద జిల్లాలో 24 గంటల్లో ఎండల తీవ్రతకు ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో ఉపాధ్యాయుడు, హోంగార్డు జవాన్, రైతు ఉన్నారు. మృతి చెందిన హోంగార్డు జవాన్‌ను రమేష్ ప్రసాద్ (54), ఉపాధ్యాయుడు విజయ్ కుమార్ సిన్హా అలియాస్ సురేంద్ర ప్రసాద్‌గా గుర్తించారు. పశ్చిమ చంపారన్‌లో ఇద్దరు వ్యక్తులు మరణించారు. వివిధ జిల్లాల్లో వడదెబ్బకు గురై పదుల సంఖ్యలో ప్రజలు ఆస్పత్రిలో చేరుతున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది.

**ఝార?ండ్లో 8మంది మృతి:** ఝార?ండ్లోని పలామూలో వేడి గాలులు తట్టుకోలేక 8 మంది మరణించారు. పలామూ డివిజనల్ హెడ్ క్వార్టర్స్ మేదినీనగర్‌లో మెడికల్ రిప్రజెంటేటివ్ వికాస్ కుమార్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయనతోపాటు మరికొందరు చనిపోయారు. దాల్తోన్‌గంజ్ రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వృద్ధురాలు వడదెబ్బకు గురై మృతి చెందింది. హుస్సేనాబాద్ సబ్‌డివిజన్ పరిధిలో ఓ రైల్వే కార్మికుడు, ఇద్దరు గృహిణులు, ఓ చిన్నారి వడదెబ్బకు గురై మృతి చెందారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వీలైనంత ఎక్కువ నీరు తాగాలని పాలము సివిల్ సర్జన్ డాక్టర్ అనిల్ కుమార్ సింగ్ సూచించారు.

**ఒడిశాలో 16 మంది :** ఒడిశాలోని సుందర్‌గఢ్ జిల్లా రవుర్కెలా ప్రభుత్వాసుపత్రిలో అదే జిల్లాకు చెందిన 10 మంది, సుందర్‌గఢ్ ఆస్పత్రిలో మరో ఆరుగురు మృతి చెందారు. బాధితుల శరీర ఉష్ణోగ్రతలు పరిశీలించిన వైద్యులు మృతికి కారణం వడదెబ్బేనని ప్రాథమికంగా తేల్చినా పోస్టుమార్టం నివేదికలు వస్తేనే మరింత స్పష్టత ఇవ్వగలమని ప్రకటించారు. సుందర్‌గఢ్ జిల్లా వాసులు మృతి చెందడానికి గల కారణాలు తెలుసుకునేందుకు నిపుణుల బృందాన్ని నియమించినట్లు అధికారులు తెలిపారు.

# కన్యాకుమారిలో మోడీ ధ్యానం

● సూర్య ఆర్ఘ్య ప్రారంభించిన ప్రధాని
● 45 గంటల పాటు ధ్యానం



చెన్నై .. తమిళనాడు కన్యాకుమారిలోని వివేకానంద మెమోరియల్లో ప్రధాని నరేంద్ర మోదీ ధ్యానం ప్రారంభమయింది. శుక్రవారం సూర్యోదయాన ఆయన సూర్య ఆర్ఘ్యం ప్రారంభించారు. ఈ విషయాన్ని బిజెపి ట్వీట్ చేసింది. అక్కడి వివేకానంద విగ్రహం 45 గంటల పాటు ధ్యానం చేస్తారు. శనివారం సాయంత్రం వరకు ప్రధాని మోదీ ధ్యానం కొనసాగనుంది. ఏడో విడత పోలింగ్కు ముందు ప్రధాని మోదీ కన్యాకుమారిలో కూర్చున్నారు. ఒక ప్రధాని ఇలా ఎన్నికల సమయంలో ధ్యానానికి కూర్చోవడం విశేషం. ఇది మీడియాకు కనువిందుచేస్తున్నది. ఈ సమయంలో ఆయన కేవలం ద్రవాహారాన్ని మాత్రమే స్వీకరిస్తారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. కొబ్బరి నీళ్లు, ద్రాక్షరసం అందులో భాగంగా ఉంటాయని పేర్కొన్నాయి. ఈ సమయంలో ఆయన మౌనంగా ఉంటారని, మెడిటేషన్ హాల్ నుంచి బయటకు రారని తెలిపాయి. ఈ క్రమంలో ఆయన కాషాయ దుస్తులు ధరించి, ధ్యానంలో కూర్చొని ఉన్న కొన్ని దృశ్యాలు బయటకు వచ్చాయి. ప్రస్తుతం ఆ ఫొటోలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి.సార్వత్రిక ఎన్నికల ప్రచార గడువు ముగిసిన వెంటనే పంజాబ్ నుంచి వెనుదిరిగిన మోదీ.. తమిళనాడులోని భగవతి అమ్మన్ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఓ పడవలో బయలుదేరి సముద్రం మధ్యలో ఉన్న శిలాస్మారకాన్ని చేరుకొని రామకృష్ణ పరమహంస, మాతా శారదాదేవి చిత్రపటాలకు పూలమాలలు వేశారు. వివేకానందుడి విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించాక ధ్యాన ప్రక్రియను ప్రారంభించారు. 131 ఏళ్ల క్రితం స్వామి వివేకానంద కూడా ఇక్కడ ధ్యానం చేశారు. ఇదిలా ఉంటే.. 2019లో ఎన్నికలు ముగిసిన తర్వాత ఆయన కేదార్నాథ్ వద్ద గుహల్లో ధ్యానం చేసిన విషయం తెలిసిందే.

# డొనాల్డ్ ట్రంప్ దోషే

● పోర్న్స్టార్తో అక్రమ సంబంధం వాస్తవమే ● ట్రంప్పై వచ్చిన ఆరోపణలు అన్నీ నిజమే ● తేల్చి చెప్పిన న్యూయార్క్ కోర్టు



వాషింగ్టన్... అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ని అక్రమ సంబంధం కేసులో కోర్టు దోషిగా తేల్చింది. ఓ నేరంలో ఇలా దోషిగా తేలిన తొలి అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రికార్డుకెక్కారు. ఈ ఏడాది అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. సరిగ్గా ఎన్నికల ముందు ట్రంప్ దోషిగా తేలడం సంచలనమైంది.హుష్ మనీ కేసు కేసులో ట్రంప్పై వచ్చిన ఆరోపణలు అన్నీ నిజమే అని కోర్టు స్పష్టం చేసింది. పోర్న్స్టార్ స్టార్మీ డేనియల్స్ ట్రంప్పై సంచలన ఆరోపణలు చేసింది. తనతో చాలా సార్లు ట్రంప్ శృంగారంలో పాల్గొన్నారనిచెప్పింది. రాజకీయంగా ఎలాంటి ఇబ్బంది రాకుండా అక్రమ సంబంధం గురించి మాట్లాడకుండా ఉండేందుకు డబ్బులు ఇచ్చినట్టు ఆరోపించింది. చాలా రోజులుగా ఈ కేసు విచారణ జరుగుతోంది. చివరకు న్యూయార్క్ కోర్టు ట్రంప్ని దోషిగా వెల్లడించింది. దాదాపు 34 ఆరోపణలు రాగా అవన్నీ నిజమే అని తెలిపింది. అమెరికా అధ్యక్షుడు అంటే ప్రపంచంలోనే ఓ పవర్ఫుల్ లీడర్గా పరిగణిస్తారు. అలాంటి వ్యక్తి ఓ కేసులో ఇలా దోషిగా తేలడం అంతర్జాతీయంగా సంచలనమవుతోంది.

అయితే...అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉండేందుకు ఇది అడ్డంకిగా మారే అవకాశాలు లేవు. ట్రంప్ జైలుకెళ్లాల్సిందేనా అన్న చర్చ ఇప్పటికే జరుగుతోంది. జులై 11వ తేదీన కోర్టు ఆయనకు శిక్ష ఖరారు చేయనుంది. సాధారణంగా బిజినెస్ రికార్డు మార్చడం అనేది అమెరికా చట్టం ప్రకారం అంత తీవ్రమైన నేరం కాదు. అందుకే గరిష్ఠంగా నాలుగేళ్ల పాటు శిక్ష వేసే అవకాశాలున్నాయి. మరో కీలక విషయం ఏంటంటే...ఆయనకు శిక్ష కచ్చితంగా వేస్తారన్న గ్యారెంటీ కూడా లేదు. అందుకే...ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇది పెద్దగా అడ్డంకి కాదన్న వాదన వినిపిస్తోంది. ఒకవేళ జైలుశిక్ష ఖరారు కాకపోతే...భారీ జరిమానా విధించే అవకాశాలున్నాయి. ట్రంప్ మాత్రం "నేను అమాయకుడిని" అని తేల్చి చెబుతున్నారు. ఏదేమైనా అసలైన తీర్పు ఓటర్లే ఇస్తారని స్పష్టం చేశారు. 12 మంది సభ్యులతో కూడిన జ్యూరీ రెండు రోజుల్లో 11 గంటల పాటు విచారణ చేపట్టి చివరకు ట్రంప్ని దోషిగా తేల్చింది.

# జూన్ 2న లొంగిపోతా.. తల్లిదండ్రులు జాగ్రత్త'

## ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్

డిల్లీ: ఎన్నికల ప్రచారం నిమిత్తం మధ్యంతర బెయిల్పై జైలు నుంచి బయటకు వచ్చిన దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ జూన్ రెండున తిరిగి లొంగిపోనున్నారు. శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. జైల్లో తనను ఎన్ని వేధింపులకు గురిచేసినా తలవంచనని తన మద్దతుదారులకు వెల్లడించారు"జూన్ రెండున నేను లొంగిపోవాల్సి ఉంది. ఈసారి ఎంతకాలం జైలులో ఉంటానో తెలియదు. నియంతృత్వం నుంచి ఈ దేశాన్ని కాపాడేందుకు నేను జైలుకు వెళ్తున్నాను. అందుకు గర్వంగా ఉంది. వారు నన్ను అణచివేయడానికి ప్రయత్నించారు. జైల్లో ఉన్నప్పుడు మెడిసిన్ అందకుండా అడ్డుకున్నారు. అరెస్టయినప్పుడు 70 కేజీలు ఉన్నాను. అక్కడున్న సమయంలో ఆరు కేజీలు తగ్గిపోయాను. బయటకువచ్చిన తర్వాత ముందులాగా బరువు పెరగలేదు. దాంతో కొన్ని పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. అంతర్గతంగా ఉన్న ఆరోగ్య పరిస్థితికి ఇది ఒక సంకేతం కావొచ్చని వారు అనుమానిస్తున్నారు" అని వెల్లడించారు.

ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు ఇంటినుంచి బయల్దేరి, పోలీసుల ముందు లొంగిపోతానని కేజ్రీవాల్ చెప్పారు. "ఈసారి తనను ఇంకా వేధింపులకు గురిచేసేలా ప్రయత్నాలు జరగొచ్చు. నేను జైలుకెళ్లిన తర్వాత.. మీ (ప్రజలు) గురించే ఎక్కువ ఆలోచిస్తాను. ఈ సమయంలో మీకు ఒక హామీ ఇస్తున్నాను. మీకు అందుతున్న సేవల్లో ఎలాంటి మార్పు ఉండదు. త్వరలో నా తల్లులు, సోదరీమణులకు రూ.1,000 అందుతాయి. ఒక కుమారుడిలా నేను మీకోసం పనిచేశాను. ఈరోజు మీకొక అభ్యర్థన చేస్తున్నాను. అనారోగ్యంతో ఉన్న నా తల్లిదండ్రుల్ని జాగ్రత్తగా చూసుకోండి" అని కోరారు.

మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం కోసం చేసిన అభ్యర్థనను అంగీకరిస్తూ..కోర్టు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ ఇచ్చింది. జూన్ 2న తిరిగి జైలుకు వెళ్లాలని ఆదేశించింది. బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్ను మరో ఏడు రోజుల పాటు పొడిగించాలని కేజ్రీవాల్ ఇటీవల సుప్రీంను ఆశ్రయించారు. జూన్ 9న జైలుకు వెళ్లి లొంగిపోతానని పేర్కొన్నారు. అయితే దానిపై ట్రయల్ కోర్టుకు వెళ్లాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది. ప్రస్తుతం దిల్లీ కోర్టులో రెగ్యులర్, మధ్యంతర బెయిల్ కోసం ఆయన వేసిన పిటిషన్లు విచారణ దశలో ఉన్నాయి.

# హైదరాబాద్ రెస్టారెంట్లకు రేటింగ్ పరీక్ష

● తేడా వస్తే బతుకు బస్టాండే..! ● హైజీన్ రేటింగ్స్ ఇవ్వాలని ఎన్ఆర్ఏఐ నిర్ణయం
● పలు రెస్టారెంట్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు ● ఆహారంలోని నాణ్యత , వంట శాల శుభ్రతపై పరిశీలన
● శుభ్రత, నాణ్యత పాటించని హెూటళ్లు, రెస్టారెంట్లపై చట్టపరమైన చర్యలు



హైదరాబాద్... హైదరాబాద్లోని రెస్టారెంట్లకు హైజీన్ రేటింగ్స్ ఇవ్వాలని నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఆర్ఏఐ) నిర్ణయించింది. నగరంలోని పలు రెస్టారెంట్లపై ఇటీవల ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. అక్కడి ఆహారంలోని నాణ్యతను, వంట శాలల్లోని శుభ్రతపై క్షుణ్ణంగా పరిశీలించారు. శుభ్రత, నాణ్యత పాటించని హెూటళ్లు, రెస్టారెంట్లపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధం అయ్యారు. ఈ నేపథ్యంలోనే రెస్టారెంట్లకు కస్టమర్లపట్ల జవాబుదారీతనాన్ని పెంచడం కోసం నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. వీటిని కచ్చితంగా అమలు చేసి తీరాల్సిందే అని ఆదేశాలు జారీచేయనుంది.నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ హెడ్ సంపత్ తుమ్మల అధ్యక్షతన 15 మంది సభ్యులతో కూడిన ప్రత్యేక టాస్కోర్సును కూడా ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రమాణలు నగరం అంతటా అమలయ్యేలా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ రెస్టారెంట్లలో పరిశుభ్రత ప్రమాణాలను పెంచడానికి, ఈ 15 మంది సభ్యులతో కూడిన బృందం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ సహకారం కోరింది.దీని కోసం ముందుగా రెస్టారెంట్లలో పరిశుభ్రతపై అవగాహన కల్పిరేందుకు త్వరలో ఒక కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశం ఉంది. దీని కోసం ప్రత్యేకంగా కొన్ని వర్క్షాప్లు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎన్ఆర్ఏఐ టాస్కోర్స్ సిద్ధమైంది. పరిశుభ్రత గురించి అవగాహన పెంచడంలో భాగంగా ఈ ప్రత్యేక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా భావిస్తోంది. ఇప్పటి వరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీల్లో చాలా వరకు పరిశుభ్రతా లోపం, ఆహార పదార్థాల్లో నాణ్యత లేమి స్పష్టంగా కనిపించినట్లు తెలుస్తోంది. పాడైపోయి, కాలం చెల్లిన ఆహార పదార్థాలను ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు.

తెలంగాణ ఆహార భద్రతా విభాగం టాస్కోర్స్ తనిఖీల సమయంలో కూడా వివిధ రెస్టారెంట్లలో కేవలం పరిశుభ్రత, నాణ్యమైన ఆహారం అందించడంలో సమస్యలను గుర్తించిన తర్వాత ఈ కార్యక్రమాలు చేపట్టారు అధికారులు. వీటిని నగరంలోని అన్ని రెస్టారెంట్లలో అమలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. ఈ వర్క షాపులు, శిక్షణా కార్యక్రమాలు పూర్తైన తరువాత కూడా పరిశుభ్రత, ఆహారంలో నాణ్యత లేకపోతే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు కమిటీ సభ్యులు.

# ఇజ్రాయెల్ మొండి పట్టు..

# సాధారణ పౌరులే సమిధలు!

## హమాస్ ఉగ్రవ్యాదులే లక్ష్యంగా దాడులు

## 11 మందికి పైగా పౌరులు మృత్యువ్యాత



రఫా: అంతర్జాతీయంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నా, అగ్రరాజ్యం అమెరికా మొత్తుకుంటున్నా ఇజ్రాయెల్ మాత్రం వెనకడుగు వేయడం లేదు. హమాస్ నిర్మూలనే ధ్యేయంగా మొండిగా ముందుకెళ్తోంది. దాడులను తక్షణమే ఆపాలన్న అంతర్జాతీయ న్యాయస్థానం ఆదేశాలను పెడచెవిన పెట్టి.. రఫా నగరంపై లాంఛర్లు, బాంబులతో విరుచుకుపడుతోంది. ఈ క్రమంలో ఉగ్రవాదుల మాట అటుంచితే.. సాధారణ పౌరులే ఎక్కువగా మృత్యువాత పడుతున్నారు.హమాస్ ఉగ్రవాదులే లక్ష్యంగా శుక్రవారం రఫాలోని రెండు వేర్వేరు ప్రాంతాలపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో 11 మందికి పైగా పౌరులు మృత్యువాత పడ్డారు. ఆ దేశం వైమానిక దాడులకు పాల్పడుతుండటంతో ఎప్పుడేం జరుగుతుందోనని పాలస్తీనియన్లు బిక్కుబిక్కుమంటున్నారు. మరోవైపు సెంట్రల్ గాజాలోని ఓ శరణార్థి శిబిరంపై జరిగిన వైమానిక దాడిలో పదుల సంఖ్యలో తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రఫా ప్రాంతంలో ఆపరేషన్ ఇకముందూ కొనసాగుతుందని ఇజ్రాయెల్ ఆర్మీ ప్రకటించింది. సులభంగా దాడులు చేసేందుకు వీలుగా నగరంలోనే పలు రాకెట్ లాంఛర్లు, సొరంగాలను ధ్వంసం చేసే ప్రత్యేక ఆయుధాలను సిద్ధం చేసుకుంది. గతేడాది అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్పై దాడి చేసినప్పటినుంచి ఆ దేశం ప్రతీకారంతో రగిలిపోతోంది.ఐదు రోజుల క్రితం రఫాపై ఇజ్రాయెల్ చేసిన భీకర వైమానిక దాడిలో ఏకంగా 45 మంది పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. 60 మందికి గాయాలయ్యాయి. ప్రాణాలు కోల్పోయిన వారిలో సగం మంది మహిళలు, చిన్నారులే. ఇప్పటివరకు గాజా పోరులో అత్యంత పాశవికమైన దాడుల్లో ఒకటిగా దీన్ని పేర్కొంటున్నారు. గుడారాలు తగలబడుతున్న దృశ్యాలు, మంటల్లో కాలిపోతున్న మృతదేహాలు, అవయవాలను కోల్పోయిన చిన్నారులకు సంబంధించిన వీడియోలు ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేశాయి. ఇంత జరిగినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా దాడులను ఉద్ధృతం చేస్తామని ఆ దేశం చెబుతుండంతో.. ఇంకా ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందోనని అక్కడి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

# కౌంటింగ్ కు సమయానికి ముందే ఉండాలి

● తమ నియోజకవర్గాలకు చేరుకోవాలి ● టీడీపీ అభ్యర్థులకు దేశాధినేత సూచనలు
● చంద్రబాబును కలిసిన చినరాజప్ప, అఖిలప్రియ తదితరులు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం



హైదరాబాద్ .. ఏపీ టీడీపీ నేతలు ఇవాళ హైదరాబాదులో తమ పార్టీ అధినేత చంద్రబాబును కలిశారు. చినరాజప్ప, అఖిలప్రియ, ప్రభాకర్ చౌదరి, నాగుల్ మీరా, రామాంజనేయులు తదితరులు చంద్రబాబు నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా చంద్రబాబు వారితో పలు అంశాలపై చర్చించారు.పోలింగ్ ట్రెండ్, జూన్ 4న కౌంటింగ్ నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఫలితాల సందర్భంగా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉందని, కౌంటింగ్ కు ముందే టీడీపీ అభ్యర్థులందరూ తమ నియోజకవర్గాలకు చేరుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా సమస్యాత్మక నియోజకవర్గాల అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు.అంతకుముందు, పార్టీ శ్రేణులను ఉద్దేశించి చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కూటమి విజయంలో సందేహాలు అవసరం లేదని, అలాగని శ్రేణులు ఉదాసీనంగా ఉండరాదని అన్నారు. కౌంటింగ్ సమయంలో టెన్షన్ పడొద్దని, ఎవరూ తొందరపాటు చర్యలకు దిగొద్దని చంద్రబాబు స్పష్టం చేశారు.

### తెలంగాణకు సంబంధం లేని సమంతను

# బ్రాండ్ అంబాసిడర్‌గా ఎందుకు చేశారు

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



హైదరాబాద్ .. రాష్ట్ర చిహ్నంపై బీఆర్ఎస్ అనవసరంగా గొడవ చేస్తోందన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాకతీయ కళాతోరణం, చార్మినార్ అంటే సీఎంకు ఎనలేని గౌరవమని వెల్లడించారు.పల్లికీ మోసిన వారి చరిత్ర తెలియనాలన్నదే సీఎం అభిమతమని స్పష్టం చేశారు.అస్కార్ అవార్డు గ్రహీతను ఆంధ్ర ప్రాంతం వ్యక్తంటూ ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.యాదగిరిగుట్ట ఆర్కిటెక్టు ఆంధ్రవారని తెలియదా అంటూ ప్రశ్న రాష్ట్ర చిహ్నం విషయంలో చెలరేగుతున్న వివాదంపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. చార్మినార్, కాకతీయ తోరణంపై కాంగ్రెస్కు ఎనలేని గౌరవముందని అన్నారు. పల్లికి ఎక్కిన వారే కాదు.. దాన్ని మోసిన వారి చరిత్ర కూడా భావితరాలకు తెలియచేయాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నమని గురువారం ఆయనొక ప్రకటనలో స్పష్టం చేశారు. తెలంగాణపైన, తెలంగాణ ప్రజలపైన ప్రేముంటే తెలంగాణ రాష్ట్ర సమితి పేరును భారత రాష్ట్ర సమితిగా ఎందుకు మార్చారో చెప్పాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ను ప్రశ్నించారు. జయ జయహే తెలంగాణ పాట తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసేలా చేసింది. కవి అందెశ్రీకి ఎక్కడ గౌరవం దక్కుతుందోననే కేసీఆర్ కుటుంబం పట్టించుకోలేదు. ఆ పాటను రాష్ట్ర గీతంగా చేయాలని మా ప్రభుత్వం నిర్ణయించింది. దానికి సంగీతం అందించిన ఆస్కార్ అవార్డు గ్రహీత ఆంధ్ర వారంటూ ప్రచారం చేయడం దారుణం. తెలంగాణకు సంబంధం లేని మంచు లక్ష్మి, రకుల్ ప్రీత్ సింగ్, సమంతలను గత ప్రభుత్వం రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా చేయలేదా? యాదగిరి గుట్ట ఆర్కిటెక్టా ఆనంద్ సాయిని నియమించినప్పుడు ఆయన ఆంధ్ర వ్యక్తని తెలియదా? రాష్ట్ర చిహ్నంపైనా బీఆర్ఎస్ అనవసరంగా గొడవ చేస్తోంది" అని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు.

# బర్డ్ ఫ్లూ పై రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్

● రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం సూచనలు ● పౌల్ట్రీలు, ఇతర పక్షుల అసాధారణ మరణలపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశం ● ఏవియన్ ఇన్ఫ్లుయెంజా మానవులకూ సోకే ఆస్కారం ఉందని హెచ్చరిక



హైదరాబాద్... ఏవియన్ ఇన్ఫ్లుయెంజా లేదా బర్డ్ ఫ్లూ పై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఈ ఏడాది ఇప్పటి వరకు నాలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ లక్షణాలను గుర్తించింది. ఏపీలోని నెల్లూరు, మహారాష్ట్రలోని నాగపూర్, కేరళలోని అలప్పుజ, కొట్టాయం, ఝార?ండ్లోని రాంచీలలో దాని వ్యాప్తిని గుర్తించినట్లు కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో పౌల్ట్రీలు, ఇతర పక్షులకు సంబంధించి అసాధారణ మరణాలు సంభవించడంపై అప్రమత్తంగా ఉండాలని, ఆ విషయాన్ని వెంటనే పశు సంవర్ధక శాఖకు తెలియజేయాలని అన్ని రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం సూచించింది. అత్యంత వేగంగా వ్యాప్తి చెందే ఏవియన్ ఇన్ఫ్లుయెంజా మానవులకూ సోకే ఆస్కారం ఉందని హెచ్చరించింది. ఈ వ్యాధి సంక్రమణను నిరోధించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం అవసరమని పేర్కొంటూ మే 25న ఎన్సీడీసీ, కేంద్ర పశుసంవర్ధక శాఖలు కలిసి సంయుక్తంగా జారీ చేసిన ప్రకటనలో వెల్లడించాయి. యాంటీవైరల్ ఔషధాలు, పీపీఈ కిట్లు, మాస్కులు అందుబాటులో ఉండాలని పేర్కొంది. ఇన్ఫెక్షన్ సోకిన పక్షులను వధించే వారితోపాటు పర్యవేక్షకుల నుంచి క్రమంగా నమూనాలు తీసుకొనిమెచ్ 5 ఎన్1 పరీక్షలు నిర్వహించాలని తెలిపింది.

### 6.30 గంటల తర్వాతే

# ఎగ్జిట్ పోల్స్

న్యూఢిల్లీ లోక్ సభ ఎన్నికల తుది దశ పోలింగ్ జరగనుంది. ఆ తర్వాత రానున్న ఎగ్జిట్ పోల్స్పై కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. రేపు సాయంత్రం నిర్దిష్ట సమయం కంటే ముందు ఫలితాలను ఇవ్వకూడదని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. రేపు సాయంత్రం 6.30 గంటల తర్వాతే ఎగ్జిట్ పోల్స్ విడుదల చేయాలని తెలిపింది. ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్ 126ఏ(1) ప్రకారం నిబంధనలు పాటించాలని పేర్కొంది.లోక్ సభ ఎన్నికలతో పాటు ఒడిశా, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు, అలాగే దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలలోని 25 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరిగాయి. రేపటి వరకు ఎగ్జిట్ పోల్ ఫలితాలను ఈసీ బ్యాన్ చేసింది. పూర్తిస్థాయిలో పోలింగ్ ముగిసిన తర్వాతే అంచనాలు వెల్లడించాలని పేర్కొంది.

# తెలంగాణలో వేలాది మంది అమరులైంది ఎవరి వల్ల?

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విటర్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. "తెలంగాణలో వేలాది మంది అమరులు అయ్యింది ఎవరి వల్ల? అమరులస్తూపం నిర్మించాల్సి వచ్చింది ఎవరివల్ల? 1952 లోనే ఉమ్మడి రాష్ట్రం వద్దని, హైదరాబాద్ స్టేట్ ప్రత్యేక రాష్ట్రంగానే ఉండాలని పోరాటం చేస్తున్న విద్యార్థులపై సిటీ కాలేజీ వద్ద కాల్పులు జరిపి ఆరుగురిని బలిగొన్నది ఎవరు? కాంగ్రెస్ ప్రభుత్వం కాదా? 1969-71 తొలిదశ ఉద్యమంలో 370 మంది తెలంగాణ బిడ్డల్ని కాల్చి చంపింది ఎవరు? కాంగ్రెస్ ప్రభుత్వం" అని పేర్కొన్నారు.1971 పార్లమెంట్ ఎన్నికల్లో 11/14 సీట్లలో తెలంగాణ ప్రజాసమితి పార్టీని గెలిపిస్తే ఆ పార్టీని మాయం చేసింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేటీఆర్ అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజాస్వామికంగా, తమ ఆకాంక్షను వ్యక్తం చేస్తే, తెలంగాణను తుంగలో తొక్కింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. 2004లో మాట ఇచ్చి, పదేళ్లు తాత్సారం చేసి వందలాది తెలంగాణ బిడ్డలు ఆత్మ బలిదానం చేసుకునే దుస్థితికి కారణం కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పినట్టు, వేలాది తెలంగాణ బిడ్డలను చంపిన బలిదేవత ఎవరని కేటీఆర్ ప్రశ్నించారు.



# కౌంటింగ్‌పై కౌంట్‌డౌన్

## సర్వత్రా ఉత్కంఠ



- ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలపై అందరి కళ్లు ఉన్నాయి
- ఒకే జిల్లా నుంచి 4 నియోజకవర్గాల్లో తొలి ఫలితాలు వస్తాయి
- చివరిగా ఆ మూడు నియోజకవర్గాల ఫలితాలు వెల్లడవుతాయి

ఆంధ్ర ఎన్నికల లెక్కింపుకు సన్నాహాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ ఏర్పాట్లపై ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి సారించింది. ఎన్ని నియోజకవర్గాల్లో పకడ్బందీగా ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలకు కౌంట్ డౌన్ మొదలైంది. దేశవ్యాప్తంగాను ఎన్నికల ఫలితాలకు కౌంట్ డౌన్ కొనసాగుతున్నప్పటికీ, ఏపీలో ఎన్నికల ఫలితాల పైన మాత్రం దేశం దృష్టి కేంద్రీకృతమైంది. ఏపీలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా సాగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో విజయకేతనం ఎగరవేసే పార్టీ ఏది అన్నది ఇప్పుడు ప్రధానంగా అందరిలోనూ ఉత్కంఠ ను రేకెత్తిస్తుంది. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతను ఏర్పాటు చేసింది. కౌంటింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆంధ్రప్రదేశ్ ఎన్నికల అధికారి సూచించారు. ఉదయం ఎనిమిది గంటలకు అనుకున్న విధంగా కౌంటింగ్ ప్రారంభమయ్యేలా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని  వివరించారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలపై అందరి కళ్లు ఉన్నాయి. మళ్లీ వైఎస్సార్సీపీ గెలుస్తుందా.. టీడీపీ కూటమి అధికారంలోకి వస్తోందా అనే చర్చ జరుగుతోంది. జూన్ 4 కోసం అందరూ ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.. మరో మూడు రోజుల్లో ఫలితాలు వెల్లడికానున్నాయి. అయితే ఓట్ల లెక్కింపునకు సంబంధించి ఎన్నికల సంఘం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. జూన్ 4న కౌంటింగ్‌లో భాగంగా.. ముందుగా సైనికదళాల్లో పనిచేసే వారి ఓట్లు ఈటీబీపీఎస్ (ఎలక్ట్రానిక్ ట్రాన్స్మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టమ్) ఆధారంగా పోలైనవి లెక్కిస్తారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఆ తర్వాత ఈవీఎంల లెక్కింపు ప్రారంభమవుతుంది.

### పెరుగుతున్న ఉత్కంఠ

ఆంధ్ర ఎన్నికల ఫలితాలపై దేశవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొని ఉంది. ఎవరు గెలుస్తారన్న అంశంపై రాష్ట్రవ్యాప్తంగా భారీ చర్చలు కూడా జరుగుతున్నాయి. మేధావులు సైతం ఎన్నికల ఫలితాలపై భిన్నాభిప్రాయలు వ్యక్తం చేస్తున్నారు. తమతమ వాదలను జస్టిఫై కూడా చేసుకుంటున్నారు. ఆఖరికి ప్రజల్లో కూడా ఎవరు విజేత అవుతారు అన్నదానిపై ఒక అంచనా లేకుండా పోయింది. ఎన్నడూ లేనంత స్తబ్దుగా ఈ ఎన్నికల్లో ప్రజలు వ్యవహరిస్తున్నారు. ఇక పార్టీలు అయితే గెలుపు తమదంటే తమదంటూ దండోరా వేసుకుంటున్నాయి. జూన్ 9న విశాఖలో సీఎంగా జగన్ రెండోసారి ప్రమాణ స్వీకారం చేస్తారని, అందులో ఎటువంటి సందేహం అక్కర్లేదని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. అదే విధంగా ఈసారి ఆంధ్ర ప్రజలు అనుభవం, అభివృద్ధికి ఓటేశారని, విజయం తమదేనంటూ టీడీపీ వర్గాలు ప్రచారం చేసుకుంటున్నాయి. ఇంతలో కౌంటింగ్ డేట్ కూడా దగ్గర పడుతోంది.

### మధ్యాహ్నం కల్లా అన్ని ఫలితాలు



ఉదయం 8గంటలకు కౌంటింగ్‌ను ప్రారంభించడానికి ఎన్నికల సంఘం ప్రయత్నాలు చేస్తోంది. దానికి తోడు ఈసారి ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా అత్యధిక పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కూడా నమోదు కావడంతో కౌంటింగ్ టేబుళ్ల సంఖ్యను ఈసీ పెంచింది. 111 నియోజకవర్గాల్లో 20 రౌండ్ల చొప్పున కౌంటింగ్ నిర్వహించాలని, తద్వారా మధ్యాహ్నం 2గంటల కల్లా ఆయా నియోజకవర్గాల ఫలితాలు వెల్లడించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది ఎన్నికల సంఘం. మరో 61 నియోజకవర్గాల్లో 21 నుంచి 24 రౌండ్లలో కౌంటింగ్ నిర్వహించి సాయంత్రం 4 గంటల కల్లా కౌంటింగ్ ముగించడానికి ఈసీ సిద్ధమైంది. మిగిలిన మూడు నియోజకవర్గాల్లో మాత్రం 25కు పైగా రౌండ్ల కౌంటింగ్ నిర్వహించి సాయంత్రం 6 గంటలకు ఫలితాలు విడుదల చేయాలని అధికారులకు సూచించింది. మొత్తానికి 175 నియోజకవర్గాల ఫలితాలు రాత్రి 8 నుంచి 9 గంటలకు వెలవడేలా ఏర్పాట్లు చేయాలని తెలిపింది.



### 175 నియోజకవర్గాలకు కౌంటింగ్ ఏర్పాట్లు

రాష్ట్రంలోని మొత్తం 175నియోజకవర్గాల్లో అత్యధికంగా 111నియోజకవర్గాల్లో 20కంటే తక్కువ రౌండ్లలోపే లెక్కింపు పూర్తి కానుంది. మధ్యాహ్నం రెండు గంటల్లోగానే ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. ఇక 60 నియోజకవర్గాలలో 21 నుండి 25 రౌండ్ల వరకు లెక్కింపు జరగనుంది. ఈ నియోజకవర్గ ఫలితాలను సాయంత్రంలోగా వెల్లడిస్తారు. 29 రౌండ్ల పార్టీ లెక్కింపు జరిగే రెండు నియోజకవర్గాల ఫలితాలను రాత్రి 7గంటల నుండి 8గంటల సమయంలో వెల్లడిస్తారు.

### ఎన్నికల కౌంటింగ్‌పై ఏపీలో ఆసక్తి

ఎన్నికల ఫలితాల కౌంటింగ్ ఏ విధంగా సాగుతుంది? ఏ సమయానికి పూర్తి ట్రెండ్ అర్థమవుతుంది? ఏ నియోజకవర్గం ఫలితం ముందు వస్తుంది? ఆఖరుగా ఏ నియోజకవర్గం ఫలితాలు వస్తాయి? వంటి చర్చ ఏపీ ప్రజలలో జోరుగా సాగుతుంది. పోలైన ఓట్లు. కౌంటింగ్ హాళ్లలో ఏర్పాటు చేసిన టేబుల్ ల ఆధారంగా ఎన్నికల సంఘం నియోజకవర్గాల వారీగా ఓట్ల లెక్కింపుకు అవసరమైన రౌండ్ లను నిర్ధారించింది.



### ఆ నియోజకవర్గమే నెం.1



కౌంటింగ్ డేట్ దగ్గర పడిన నేపథ్యంలో ఏ నియోజకవర్గ ఫలితాలు ఎంత సేపటిలో తేలతాయి అన్న విషయంపై కూడా రాజకీయ వర్గాలతో పాటు అన్ని రంగాల్లోనూ హాట్ టాపిక్‌గా ఉంది. ఈ నేపథ్యంలో ఎన్నికల కౌంటింగ్ ముగించుకుని ఫలితాలు వెలువడే తొలి నియోజకవర్గంగా నందిగామ, పామర్రు నిలువనున్నటలు ఈసీ అంచనా వేస్తోంది. ఈ నియోజకవర్గాల్లో మధ్యాహ్నం 12 గంటలకే విడుదల కావొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. నందిగామలో 11 మంది అభ్యర్థులు మాత్రమే పోటీ ఉండటం వల్లే ముందుగా ఈ నియోజకవర్గ ఫలితాలు వచ్చే అవకాశాలు ఉన్నయని అధికారులు వివరిస్తున్నారు. అదే విధంగా పామర్రు నియోజకవర్గంలో కేవలం 8 మంది అభ్యర్థులు మాత్రం ఎన్నికల బరిలో ఉన్నారు. కాబట్టి ఈ నియోజకవర్గం ఫలితాలు కూడా ముందుగానే వస్తాయి అంచనా వేస్తున్నారు.



### తొలి ఫలితం ఇక్కడే

రాష్ట్రంలో అన్నిటికంటే ముందు తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు ఎస్సీ నియోజకవర్గం, పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గాల తుది ఫలితాలు ప్రకటించే అవకాశం ఉందని ఎన్నికల సంఘం అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ రెండు నియోజకవర్గాలలో కేవలం 13 రౌండ్లలో నే లెక్కింపు పూర్తి చేయనున్న నేపథ్యంలో తొలి ఫలితం ఇక్కడే వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.

### చివరి ఫలితాలు వచ్చేది ఎక్కడంటే

పాణ్యం, భీమిలి నియోజకవర్గాలలో 25 రౌండ్లు లెక్కింపు జరగనుంది. ఇక రంపచోడవరం ఎస్టి నియోజకవర్గం, చంద్రగిరి నియోజకవర్గాలలో అత్యధికంగా 29 రౌండ్ ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో చివరి ఫలితాలు ఈ నియోజక వర్గాలలోనే వచ్చే అవకాశం ఉంది. ఈ రెండు నియోజకవర్గాలలో తుది ఫలితాలు వెల్లడికి రాత్[ 7 గంటల వరకు వేచి చూడాల్సి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.





# తొలి మ్యాచ్‌కు భారీ అడ్డంకి!

టీ20 ప్రపంచకప్ 2024 టోర్నీకి రంగం సిద్ధమైంది. అగ్రరాజ్యం అమెరికా వేదికగా మరో 48 గంటల్లో ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. మే 2(ఆదివారం)న జరిగే ఈ టోర్నీ తొలి మ్యాచ్లో ఆతిథ్య అమెరికా, కెనడా తలపడుతున్నాయి. డల్లాస్ వేదికగా జరగనున్న ఈ మ్యాచ్.. భారత కాలమానం ప్రకారం ఉదయం 6 గంటలకు ప్రారంభం కానుంది.
ఈ మెగా మ్యాచ్కు టెక్సాస్లోని గ్రాండ్ ప్రైరీ స్టేడియం ఆతిథ్యం ఇస్తోంది. అయితే ఈ మ్యాచ్కు వర్షం ముప్పు పొంచి ఉంది. ఇప్పటికే ఈ మైదానం వేదికగా జరగాల్సిన నాలుగు వామప్ మ్యాచ్లో మూడు వర్షార్పణం అయ్యాయి. ఈ మైదానంలో నేపాల్తో జరిగిన తొలి వామప్ మ్యాచ్లో కెనడా 63 పరుగుల తేడాతో గెలుపొందింది. ఆ తర్వాత జరగాల్సిన బంగ్లాదేశ్ వర్సెస్ అమెరికా, అమెరికా వర్సెస్ నేపాల్, నెదర్లాండ్స్ వర్సెస్ కెనడా వామప్ మ్యాచ్లు బంతి పడకుండానే రద్దయ్యాయి.ఈ క్రమంలోనే జూన్ 2న జరిగే టీ20 ప్రపంచకప్ 2024 తొలి మ్యాచ్పై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం టెక్సాస్లో ప్రతీ రోజు వర్షం కురుస్తోంది. తొలి మ్యాచ్ జరిగే జూన్2న కూడా వర్షం పడే అవకాశాలు ఉన్నాయని అక్కడి వాతావరణ శాఖ పేర్కొంది.. వివరాల ప్రకారం జూన్ 2న టెక్సాస్లో21 నుంచి 24 శాతం వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది.
ఆ రోజు ఆకాశమంతా మబ్బులు కమ్ముకోనున్నాయి. స్వల్ప స్థాయిలో వర్షం పడినా మ్యాచ్ రద్దయ్యే అవకాశాలు ఉన్నాయి.
ఎందుకంటే ప్రతీ రోజు వర్షం పడుతుండటంతో మైదానం చిత్తడిగా మారింది. ఆ రోజు స్వల్ప స్థాయిలో వర్షం పడినా.. ఆటకు మైదానాన్ని సిద్ధం చేయలేని పరిస్థితి ఉంటుంది.



## దూబెకు రోహిత్ స్పెషల్ ట్రైనింగ్..

# హార్దిక్ స్థానానికి ఎసరు?

వరల్డ్ కప్ వేటకు అమెరికాకు వెళ్లిన భారత ఆటగాళ్లు తీవ్రంగా సాధన చేస్తున్నారు. పరిస్థితులకు అలవాటు పడుతూ నెట్స్లో చెమటోడుస్తున్నారు. జూన్ 2న ప్రారంభమయ్యే టీ20 వరల్డ్ కప్కు అమెరికా-వెస్టిండీస్ ఉమ్మడిగా ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. గ్రూప్-ఏలో ఉన్న భారత్ తమ గ్రూప్ దశ మ్యాచ్లన్నీ యూఎస్ఏలోనే ఆడనుంది.
గ్రూప్-ఏలో భారత్తో పాటు పాకిస్థాన్, యునైటెడ్ స్టేట్స్, కెనడా, ఐర్లాండ్ దేశాలు ఉన్నాయి. జూన్ 5న ఐర్లాండ్తో రోహిత్ సేన తమ తొలి మ్యాచ్ ఆడనుంది. అయితే న్యూయార్క్ వేదికగా రేపు బంగ్లాదేశ్తో టీమిండియా ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది. దీని కోసం భారత ఆటగాళ్లు ప్రాక్టీస్ మొదలుపెట్టారు. మొదట ఫీల్డింగ్పై దృష్టి సారించారు. క్యాచ్ డ్రిల్స్ చేశారు. హై క్యాచ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించారు.

బుమ్రా-చాహల్ బ్యాటింగ్ ప్రాక్టీస్

రిషభ్ పంత్ వికెట్ కీపింగ్ ప్రాక్టీస్ చేశాడు. 2022 డిసెంబర్లో రోడ్డు ప్రమాదానికి గురైన పంత్ టీ20 వరల్డ్ కప్తోనే టీమిండియాలో రీఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ మెగాటోర్నీకి వికెట్ కీపర్లుగా పంత్తో పాటు సంజు శాంసన్ ఎంపికయ్యాడు. కానీ ప్రాక్టీస్లో గ్లవ్స్తో పంత్ ఎక్కువగా సాధన చేస్తూ కనిపించాడు. కాగా, నెట్స్లో బుమ్రా, చాహల్ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయడం విశేషం.
ఇక టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తీవ్రంగా బ్యాటింగ్ సాధన చేశాడు. ఖలీల్ అహ్మద్, శివమ్ దూబె, కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, అవేశ్ ఖాన్ బౌలింగ్లో ప్రాక్టీస్ చేశాడు. ఈ సందర్భంగా దూబెతో రోహిత్ చాలాసేపు మాట్లాడాడు. ఎలాంటి లైన్ అండ్ లెంగ్త్ బంతులు సంధించాలో సూచించాడు. నిఖార్సయిన ఆల్రౌండర్గా దూబెను తీర్చిదిద్దాడానికి రోహిత్ కృషి చేస్తూ కనిపించాడు.
దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది. భారత తుది జట్టులో ఫామ్లో లేని హార్దిక్ పాండ్య స్థానంలో దూబెకు అవకాశం ఇవ్వాలని రోహిత్ ప్లాన్ చేస్తున్నాడని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. కాగా, రిజర్వ్ ప్లేయర్లుగా ఎంపికైన శుభ్మన్ గిల్, రింకూ సింగ్ కూడా బ్యాటింగ్ సాధన చేశారు. మరోవైపు హార్దిక్ బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోర్ పర్యవేక్షణలో ప్రత్యేక కోచింగ్ తీసుకుంటున్నాడు.

## నా కెరీర్ ప్రారంభంలో మా నాన్న ఇచ్చిన ఆ సలహాను ఇప్పటికీ పాటిస్తున్నా : సచిన్



అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం. ఈ సందర్భంగా భారత క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ ఆసక్తికర ట్వీట్ చేశారు. నా అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ ప్రారంభంలో మా నాన్న ఒక సలహా ఇచ్చారు. కానీ అది చిన్న సలహానే అయినా, ఎంతో ముఖ్యమైనది. ఎప్పుడూ పొగాకు వాడకాన్ని ప్రోత్సహించవద్దు అన్నదే ఆ సలహా సారాంశం. ఆ సలహాను నేను ఇప్పటికీ పాటిస్తూనే ఉన్నాను. మీరు కూడా పొగాకు వినియోగాన్ని ప్రోత్సహించవద్దు. మెరుగైన భవిష్యత్ కోసం... మనం పొగాకు కంటే ఆరోగ్యాన్నే ఎంచుకుందాం అని సచిన్ పిలుపునిచ్చారు.
కాగా, సోషల్ మీడియాలో సచిన్ స్పందన పట్ల నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో పొగాకు ఉత్పత్తుల వాణిజ్య ప్రకటనల్లో నటిస్తున్న ఇతర క్రికెటర్లను ఏకిపారేశారు.
సమాజం పట్ల ఇంత నిబద్ధత ఉంది కాబట్టే భారత్ మిమ్మల్ని (సచిన్ ను) ఒక హీరోగా భావిస్తోంది... పొగాకు ఉత్పత్తులను ప్రమోట్ చేస్తున్న ఇతర క్రికెటర్లు మిమ్మల్ని చూసి నేర్చుకోవాలి అంటూ నెటిజన్లు పేర్కొన్నారు.

# ఆస్ట్రేలియాపై వెస్టిండీస్ ఘన విజయం

టీ20 వరల్డ్ కప్-2024 వార్మప్ మ్యాచ్లో వెస్టిండీస్ బ్యాటర్లు విధ్వంసం సృష్టించారు. ట్రినిడాడ్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్లో విండీస్ 35 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆతిథ్య జట్టు వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 257 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ 25 బంతుల్లో 75 పరుగులు చేశాడు. అయిదు ఫోర్లు, ఎనిమిది సిక్సర్లు బాదాడు.కెప్టెన్ పావెల్ (52; 25 బంతుల్లో, 4 ఫోర్లు, 4 సిక్సర్లు), రూథర్ఫర్డ్ (47 నాటౌట్; 18 బంతుల్లో, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) దూకుడుగా ఆడారు. మూడో ఓవర్లో క్రీజులోకి వచ్చిన పూరన్ ఆది నుంచే దూకుడుగా ఆడాడు. ఎడాపెడా బౌండరీలతో విరుచుకుపడ్డాడు. 16 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. ఐపీఎల్ ప్లేఆఫ్స్ ఆడిన కారణంగా కీలక ఆటగాళ్లకు విశ్రాంతినివ్వడంతో చీఫ్ సెలక్టర్ జార్జి బెయిలీ, సహాయక కోచ్లు బ్రాడ్ హాడ్జ్, ఆండ్రీ బోర్విక్ మరోసారి ఫీల్డింగ్కు వచ్చారు. అయితే పూరన్ క్యాచ్ను బోర్విక్ జారవిడిచాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో జంపా రెండు, అగర్, టిమ్ డేవిడ్ చెరో వికెట్ తీశారు. అనంతరం ఛేదనలో ఆసీస్ 20 ఓవర్లలో



ఏడు వికెట్లు కోల్పోయి 222 పరుగులు చేసింది. జోస్ ఇంగ్లిష్ (55; 30 బంతుల్లో, 5 ఫోర్లు, 4 సిక్సర్లు)టాప్ స్కోరర్. నాథన్ ఎలిస్ (39; 22 బంతుల్లో, 4 ఫోర్లు, 2 సిక్సర్లు), ఆస్టన్ అగర్ (28; 13 బంతుల్లో, 4 ఫోర్లు, 2 సిక్సర్లు), టిమ్ డేవిడ్ (25; 12 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లు), మాథ్యూ వేడ్ (25; 14 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్సర్) పరుగులు చేశారు.ఈ మ్యాచ్తో ఆస్ట్రేలియా తమ వార్మప్ మ్యాచ్లను ముగించింది. కమిన్స్, మాక్స్వెల్, ట్రావిస్ హెడ్, మిచెల్ స్టార్క్, కామెరూన్ గ్రీన్కు విశ్రాంతి ఇవ్వడంతో పూర్తి జట్టుతో ఆసీస్ ప్రాక్టీస్ మ్యాచ్లు ఆడలేదు. కాగా, 'గ్రూప్-బి'లో ఆస్ట్రేలియాతో పాటు ఇంగ్లండ్, స్కాట్లాండ్, ఒమన్, నమీబియా ఉన్నాయి. ఆసీస్ తమ తొలి మ్యాచ్ను జూన్ 5న ఒమన్తో ఆడనుంది. జూన్ 2 నుంచి టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానున్న విషయం తెలిసిందే.

## భారత్‌లో స్టార్లు ఉంటే లాభమేంటి? : ద్రవిడ్‌కు లారా హెచ్చరిక

దశాబ్ద కాలం నుంచి బలమైన భారత్ ఒక్క ఐసీసీ ట్రోఫీని కూడా సాధించలేకపోతుంది. 2013లో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ అనంతరం మరోసారి విశ్వవిజేతగా నిలవలేకపోయింది. ప్రతి వరల్డ్ కప్లోనూ హాట్ ఫేవరేట్గా బరిలోకి దిగుతోంది. కానీ ట్రోఫీని అందుకోలేక చతికలపడుతోంది. గత 2023 వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో, 2022 టీ20 ప్రపంచకప్ సెమీస్లో ఓడి కప్పు అందుకోలేకపోయింది.
సూపర్ స్టార్లకు కొదవ లేనప్పటికీ కీలక మ్యాచ్లో తడబడటం టీమిండియాకు పరిపాటిగా మారింది. అయితే మరో రెండు రోజుల్లో టీ20 వరల్డ్ కప్-2024 ప్రారంభమవుతున్న నేపథ్యంలో భారత్కు వెస్టిండీస్ దిగ్గజ క్రికెటర్ బ్రియాన్ లారా కీలక సూచనలు చేశాడు. సుదీర్ఘ ప్రణాళికతో కప్పు కొట్టాలని ప్రధాన కోచ్ ద్రవిడ్ను సూచిస్తూ కీలక వ్యాఖ్యలు చేశాడు. వెస్టిండీస్-అమెరికా వేదికగా జూన్ 2 నుంచి ప్రపంచకప్ ప్రారంభం కానున్న విషయం తెలిసిందే.
"గత వన్డే లేదా టీ20 ప్రపంచకప్లో భారత్ ప్రదర్శనను పరిశీలిస్తే ఫైనల్ ప్లాన్ లేనట్లుగా కనిపిస్తోంది. జట్టులో ఎంతమంది సూపర్ స్టార్లు ఉన్నారనేది విషయం కాదు. వరల్డ్ కప్పు ఎలా సాధించనున్నారు? ఏ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు? ఎలా ఇన్నింగ్స్ లేదా దాడిని ఆరంభించనున్నారు? అనేది చాలా కీలకం. ఆటగాళ్లందరినీ ఒకతాటిపైకి తీసుకువచ్చి టీ20 వరల్డ్ కప్పు భారత్ గెలిచేలా రాహుల్ ద్రవిడ్ ప్రణాళికలు రూపొందిస్తాడని ఆశిస్తున్నా" అని బ్రియాన్ లారా అన్నాడు.
గ్రూప్-ఏలో ఉన్న భారత్ సూపర్-8కు అర్హత సాధించడం సులభమే. కానీ కరేబియన్ దీవుల్లో జరిగే సూపర్-8లో టీమిండియా బలమైన ప్రత్యర్థులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత సెమీఫైనల్, ఫైనల్ మధ్య భారత్కు ఒకే రోజు విశ్రాంతి లభిస్తుంది. కాగా, గ్రూప్-ఏలో భారత్తో పాటు పాకిస్థాన్, ఐర్లాండ్, కెనడా, ఆతిథ్య జట్టు అమెరికా ఉన్నాయి. న్యూయార్క్ వేదికగా జూన్ 5న ఐర్లాండ్తో టీమిండియా తమ తొలి మ్యాచ్ ఆడనుంది.
టీ20 వరల్డ్ కప్కు ఎంపిక చేసిన టీమిండియా:



రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్య (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్) సంజు శాంసన్ (వికెట్ కీపర్), శివమ్ దూబె, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజువేంద్ర చాహల్, అర్ష్దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్

## కోహ్లికి అంత సీన్ లేదు.. మా ప్లేయర్లకే సాధ్యం

### ఆస్ట్రేలియా మాజీల గొప్పలు!



క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించడానికి మరో రెండు రోజుల్లో మహా సమరం మొదలు కానుంది. జూన్ 2 నుంచి టీ20 వరల్డ్ కప్ ప్రారంభంకానుంది. మునుపెన్నడూ లేని విధంగా ఈసారి పొట్టి కప్ వేటలో ఇరవై జట్లు బరిలోకి దిగుతున్నాయి. ఈ మెగాటోర్నీకి అమెరికా-వెస్టిండీస్ ఉమ్మడిగా ఆతిథ్యం ఇస్తున్నాయి. అయితే ఈ టీ20 ప్రపంచకప్లో అత్యధిక పరుగులు సాధించే ఆటగాళ్ల జాబితాతో తమ దేశ ప్లేయర్లే ఉంటారని ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్లు రికీ పాంటింగ్, గిల్ క్రిస్ట్ జోస్యం చెప్పారు. విరాట్ కోహ్లిని కాదని ట్రావిస్ హెడ్ టాప్ స్కోరర్గా నిలుస్తాడని పాంటింగ్ అన్నాడు. మరోవైపు మెగాటోర్నీలో డేవిడ్ వార్నర్ లీడింగ్ స్కోరర్గా ఉంటాడని గిల్ క్రిస్ట్ అభిప్రాయపడ్డాడు.
ప్రస్తుత హెడ్, వార్నర్ కంటే కోహ్లినే అద్భుత ఫామ్లో ఉన్నాడు. ఐపీఎల్-2024లో కోహ్లి 741 పరుగులతో ఆరెంజ్ క్యాప్ను అందుకున్నాడు. అంతేగాక టీ20 వరల్డ్ కప్లో కోహ్లి ట్రాక్ రికార్డు సపరేటు. టీ20 కప్లో టాప్ స్కోరర్గా అత్యధిక సార్లు నిలిచిన ఆటగాడు కోహ్లినే. 2014, 2022 వరల్డ్ కప్లలో కోహ్లి అత్యధిక పరుగుల వీరుడిగా నిలిచాడు. ఓ టీ20 కప్లో అత్యధిక పరుగుల చేసిన ప్లేయర్ రికార్డు కోహ్లి పేరిటే ఉంది. 2014లో కోహ్లి సాధించిన 319 పరుగులే అత్యధికం. ఈ రికార్డు ఇప్పటివరకు చెక్కుచెదరలేదు.
టీ20 వరల్డ్ కప్లో విరాట్ కోహ్లినే అత్యధిక పరుగులు సాధిస్తాడని మాజీ క్రికెటర్లు మైకేల్ వాన్, మాథ్యూ హెడెన్, మహ్మద్ కైఫ్, శ్రీశాంత్ పేర్కొన్నారు. అయితే అత్యధిక వికెట్లు తీసిన ఆటగాళ్ల జాబితాలో భారత బౌలరే నిలుస్తాడని ఆస్ట్రేలియా మాజీలు పాంటింగ్, గిల్ క్రిస్ట్ అభిప్రాయపడ్డారు. లీడింగ్ వికెట్ టేకర్గా ఫాస్ట్ బౌలర్ బుమ్రా నిలుస్తాడని పాంటింగ్, అలాగే స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ టాపర్ అవుతాడని గిల్ క్రిస్ట్ అభిప్రాయపడ్డారు. ఈ ఐపీఎల్ సీజన్లో బుమ్రా 13 మ్యాచ్లో 20 వికెట్లు పడగొట్టాడు.కాగా, వరల్డ్ కప్ వేట కోసం విరాట్ కోహ్లి గురువారం అమెరికాకు బయలుదేరాడు. కోహ్లి మినహా భారత ఆటగాళ్లందరూ ముందుగానే యునైటెడ్ స్టేట్స్కు చేరుకున్న విషయం తెలిసిందే. అక్కడ పరిస్థితులకు అలవాటు పడుతూ సాధన మొదలుపెట్టారు.

# ఈ పిచ్చి ప్రయోగాలు ఆపండి.. పాకిస్థాన్ జట్టుపై రమీజ్ రాజా ఫైర్!

పాకిస్థాన్ క్రికెట్ జట్టుపై ఆ దేశ క్రికెట్ బోర్డు(పీసీబీ) మాజీ చైర్మెన్, దిగ్గజ క్రికెటర్ రమీజ్ రాజా ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇంగ్లండ్తో గురువారం జరిగిన నాలుగో టీ20లో పాకిస్థాన్ 7 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. చెత్త బ్యాటింగ్, పేలవ బౌలింగ్తో కనీస పోటీని ఇవ్వలేకపోయింది.
ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 19.5 ఓవర్లలో 157 పరుగులకు ఆలౌటైంది. బాబర్ ఆజామ్(22 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్తో 36), ఉస్మాన్ ఖాన్(21 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్లతో 38) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఇంగ్లండ్ బౌలర్లలో మార్క్ వుడ్(2/35), ఆదిల్ రషీద్(2/27), లివింగ్ స్టోన్(2/17) రెండేసి వికెట్లతో సత్తా చాటారు.
అనంతరం ఇంగ్లండ్ 15.3 ఓవర్లలో 3 వికెట్లకు 158 పరుగులు చేసి 27 బంతులు మిగిలి ఉండగానే గెలుపొందింది. ఫిల్ సాల్ట్(24 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్లతో 45), జోస్ బట్లర్(21 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్తో 39) రాణించారు. పాక్ బౌలర్లలో హారిస్ రౌఫ్ ఒక్కడే మూడు వికెట్లు తీసాడు. ఈ ఓటమితో నాలుగు టీ20 మ్యాచ్ల సిరీస్ను పాకిస్థాన్ 0-2తో కోల్పోయింది.

ప్రయోగాలు ఆపండి..

ఈ పరాజయంపై రమీజ్ రాజా ఆగ్రహం వ్యక్తం చేశాడు. పిచ్చి ప్రయోగాలతో జట్టును నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా ఈ అనవసర ప్రయోగాలు ఆపాలని, స్ట్రైక్రేట్ ఫోబియా నుంచి బయటపడాలని హితవు పలికాడు.
'ముందుగా ఈ పిచ్చి ప్రయోగాలను ఆపండి. సరైన కాంబినేషన్తో బరిలోకి దిగండి. అలాగే స్ట్రైక్రేట్ ఫోబియా నుంచి బయటపడండి.



ఎందుకంటే భారీ స్ట్రైక్రేట్తో చెలరేగే ఆటగాళ్లు పాకిస్థాన్లో లేరు. ఓపెనింగ్ కాంబినేషన్ను మార్చి మంచి జట్టును నాశనం చేశారు.

ఇద్దరు కీపర్లు ఎందుకు..?

మిడిలార్డర్లో సరైన ఆటగాడు లేడు. ఆల్రౌండర్లో మిడిలార్డర్ను నింపేసారు. తుది జట్టులో ఇద్దరు వికెట్ కీపర్లు ఆడుతున్నారు. ఫాస్ట్ బౌలర్లను తరుచూ మారుస్తున్నారు. పాకిస్థాన్ స్పిన్నర్లు అయితే బంతిని స్పిన్ చేయడం లేదు. ఆటగాళ్లలో ఎవరికి ఆత్మవిశ్వాసం లేదు.
ఇమాద్ వసీమ్ బాగా రాణించినా.. అతన్ని పక్కనపెట్టారు. మైదానంలో ఆటగాళ్లు చురుగ్గా కదలడం లేదు.
బాబర్ ఆజామ్, మహమ్మద్ రిజ్వాన్ల జోడీ పాకిస్థాన్ జట్టుకు చాలా ముఖ్యం. ఇంగ్లండ్పై అద్భుతమైన ప్రదర్శనతో మరోసారి వారు తమ సత్తాను చూపించారు. ఈ ఇద్దరిని ఓపెనింగ్ జోడీగా పంపాలి.
ఎందుకంటే ఈ ఇద్దరే పాకిస్థాన్ బలం. స్ట్రైక్రేట్లపై ఫోకస్ పెట్టి భాగస్వామ్యాల విలువను విస్మరిస్తున్నారు.

ఆజామ్ ఖాన్ అనవసరం..

బాబర్, రిజ్వాన్ను ఓపెనర్లుగా ఆడించడం పాకిస్థాన్ జట్టుకు సురక్షితం. ఈ ఇద్దరిని ఓపెనర్లుగా ఆడించి మిగతా కాంబినేషన్ను పరీక్షించుకోవాలి. మహమ్మద్ రిజ్వాన్తో వికెట్ కీపింగ్ చేయించడంతో పాటు ఓపెనర్గా ఆడించాలి. బాబర్ ఆజామ్ కూడా ఓపెనర్గా బరిలోకి దిగాలి.
అప్పుడు ఆజామ్ ఖాన్ స్తానంలో ఎక్స్ట్రా ఆల్రౌండర్ లేదా స్పెషలిస్ట్ బ్యాటర్తో బరిలోకి దిగే అవకాశం ఉంటుంది.'అని రమీజ్ రాజా చెప్పుకొచ్చాడు.

## గాయత్రి జోడి సంచలన విజయం

సింగపూన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత డబుల్స్ స్టార్స్ గాయత్రీ గోపించంద్-ట్రీసా జాలీ సంచలనం సృష్టించారు. ప్రీక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ రెండో ర్యాంకు జోడీకి షాక్ ఇచ్చారు. గురువారం జరిగిన మహిళల డబుల్స్లో దక్షిణ కొరియా ద్వయం బేక్ హా-లీ సోని గాయత్రీ జంట 21-9, 14-21, 21-15తో మట్టికరిపించిది. ఈ ఘన విజయంతో క్వార్టర్ ఫైనల్కు దూసుకెళ్లింది.
తొలి గేమ్లో గాయత్రీ ద్వయం పూర్తి ఆధిపత్యం చెలాయించింది. ప్రత్యర్థికి అవకాశమివ్వకుండా పాయింట్లతో హోరెత్తించింది. కానీ రెండో గేమ్లో బేక్ హా-లీ సో పుంజుకున్నారు. గాయత్రీ-ట్రీసాపై పైచేయి సాధించి రెండో గేమ్ను సొంతం చేసుకున్నారు. ఇక నిర్ణయాత్మక ఆఖరి గేమ్లో గాయత్రీ జోడీ ఎలాంటి పొరపాటు చేయకుండా విజయాన్ని సాధించింది.

సింధుకు షాక్

భారత స్టార్ షట్లర్ పీవీ సింధుకు మరోషాక్ తగిలింది. మహిళల సింగిల్స్లో స్పెయిన్ క్రీడాకారిణి కరోలినా మారిన్ చేతిలో పరాజయాన్ని చవిచూసింది. ప్రీక్వార్టర్స్లో 21-13, 11-21, 20-22తో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది. కరోలినా చేతిలో సింధుకు వరుసగా ఇది ఆరో ఓటమి కావడం గమనార్హం. 2018 తర్వాత కరోలినాపై సింధు గెలవలేకపోయింది. ఓవరాల్గా సింధు-కరోలినా ఇప్పటివరకు 17 సార్లు తలపడగా, తెలుగు తేజం అయిదు సార్లు విజయం సాధించింది.

ప్రణయ్ ఔట్

పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్స్లో భారత షట్లర్ హెచ్ ఎస్ ప్రణయ్ ఓటమి చవి చూశాడు. జపాన్ షట్లర్ కెంటా నిషిమొటోతో జరిగిన పోరులో 13-21, 21-14, 15-21 తేడాతో ఓటమిపాలయ్యాడు. తొలి గేమ్ను చేజార్చుకున్నప్పటికీ రెండో గేమ్ను ప్రణయ్ కైవసం చేసుకున్నాడు. గొప్పగా పోరాడి ప్రత్యర్థికి షాకిచ్చాడు. కానీ అదే జోరును నిర్ణయాత్మక గేమ్లో చూపించలేకపోయాడు.



# చరిత్ర సృష్టించిన బాబర్ ఆజామ్!

పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజామ్ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో 4000 పరుగుల మైలురాయి అందుకున్న తొలి పాకిస్థాన్ బ్యాటర్గా చరిత్రకెక్కాడు. ఇంగ్లండ్తో నాలుగు టీ20ల సిరీస్లో భాగంగా గురువారం జరిగిన ఆఖరి మ్యాచ్లో బాబర్ ఆజామ్ ఈ ఫీట్ సాధించాడు.
ఈ మ్యాచ్లో బాబర్ ఆజామ్ 22 బంతుల్లో 5 ఫోర్లు, ఒక సిక్స్తో 36 పరుగులు చేశాడు. అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్గా నిలిచేందుకు బాబర్ ఆజామ్ 15 పరుగుల దూరంలో ఉన్నాడు. ఈ జాబితాలో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి 4037 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

**కోహ్లి తర్వాత..**

అతను 117 మ్యాచ్లో 109 ఇన్నింగ్స్లు ఆడి ఒక సెంచరీ, 37 హాఫ్ సెంచరీలతో ఈ ఫీట్ సాధించాడు. బాబర్ ఆజామ్ 119 మ్యాచ్లు, 112 ఇన్నింగ్స్లో 4023 పరుగులతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇందులో మూడు శతకాలతో పాటు 36 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఆ తర్వాత రోహిత్ శర్మ(3974), పాల్ స్టిర్లింగ్(3589), మార్టిన్ గప్టిల్(3531) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు.

**తొలి కెప్టెన్గా..**

అంతర్జాతీయ టీ20ల్లో 2500 పరుగులు చేసిన తొలి కెప్టెన్గా బాబర్ ఆజామ్ రికార్డు అందుకున్నాడు. ఇప్పటి వరకు బాబర్ ఆజామ్ 81 మ్యాచ్లకు సారథిగా వ్యవహరించి 2520 పరుగులు చేశాడు.
అతని తర్వాత ఆస్ట్రేలియా కెప్టెన్ ఆరోన్ ఫించ్ 76 మ్యాచ్లో 2236 పరుగులతో ఉన్నాడు.
ఈ ఇద్దరి తర్వాత కేన్ విలియమ్సన్(2125), రోహిత్ శర్మ(1648), విరాట్ కోహ్లి(1570) ఈ జాబితాలో కొనసాగుతున్నారు.

సూర్య
cinema@suryaa.com
విజయవాడ
శనివారం
1 జూన్ 2024


# సూర్య సినిమా

## కేసీఆర్ లాంచ్ చేసిన రాకేశ్ 'కేసీఆర్' పాట




జబర్దస్త్ ఫేమ్ రాకింగ్ రాకేశ్ హీరోగా తెరకెక్కిన కేసీఆర్ సినిమాలోని తెలంగాణ తేజం పాటను బీఆర్ఎస్ అధినేత శ్రీ కేసీఆర్‌గారు ఆవిష్కరించారు. గోరేటి వెంకన్న అద్భుతంగా రచించిన ఈ పాటని చరణ్ అర్జున్ కంపోజ్ చేశారు.

'పదగతులు స్వరజతులు పల్లవించిన నేల
తేనె తీయని వీణ రాగాల తెలగాణ
ద్విపద దరువుల నేల
యక్ష జ్ఞానపు శాల
పోతనా కవి యోగి
భాగవత స్కందాల
జయ గీతికై మోగెరా
తెలగాణ జమ్మి కొమ్మై ఊగెరా
సింగిడై పొంగిందిరా తెలగాణ
తంగెడై పూసిందిరా" అంటూ సాగిన లిరిక్స్ పవర్ ఫుల్, ఇన్స్ ప్రెషనల్‌గా వున్నాయి. సింగర్ మను, కల్పన, గోరేటి వెంకన్న కలసి అద్భుతంగా ఆలపించిన ఈ పాట అందరిలో ఉత్తేజాన్ని కలిగిస్తోంది. పాట ఆవిష్కరణ సందర్భంగా సంగీత దర్శకుడు చరణ్ అర్జున్, యాంకర్ జోర్దార్ సుజాత, సింగర్ విహ,గీత రచయిత సంజయ్ మహేష్‌లు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిశారు. ఈ పాట గురించి రాకింగ్ రాకేష్‌ను కెసిఆర్‌గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ పాట ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీ దీవకొండ దామొదర్‌రావు, ప్రణాలిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్ మధుసుధన చారి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్,బీఆర్ఎస్ నాయకులు మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో ఫౌండర్ రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## 'మ్యూజిక్ షాప్ మూర్తి' ట్రైలర్



అజయ్ ఘోష్, చాందినీ చౌదరి ముఖ్య పాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'మ్యూజిక్ షాప్ మూర్తి'. ఫ్లై హై సినిమాస్ బ్యానర్ పై హర్ష గారపాటి మరియు రంగారావు గారపాటి ఈ మూవీని నిర్మించారు. శివ పాలడుగు ఈ సినిమాకి కథ, కథనాన్ని అందించి దర్శకత్వం వహించారు. కాన్సెప్ట్, కంటెంట్ బేస్డ్ సినిమాగా రాబోతోన్న ఈ మూవీ టీజర్, పాటలు, పోస్టర్లు ఇప్పటికే మంచి బజ్‌ను క్రియేట్ చేశాయి. 'మ్యూజిక్ షాప్ మూర్తి' సినిమాను జూన్ 14న విడుదల చేయబోతున్నారు. మ్యూజిక్ షాప్ మూర్తి సినిమా ట్రైలర్‌ను తాజాగా రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్‌ను చూస్తే నవ్వించేలా, ఏడిపించేలా ఉంది. మిడిల్ క్లాస్ కష్టాలను, కల కనడానికి, ఆ కలను నెరవేర్చుకోవడానికి వయసుతో సంబంధం లేదనేలా ఈ చిత్రంలో చూపించబోతున్నారని ట్రైలర్ చూస్తే అర్థం అవుతోంది. 'అన్నీ మన కోసమే చేసుకోకూడదు.. కొన్ని మన అనుకునేవాళ్ల కోసం వదులుకో వాలి' అంటూ అజయ్ ఘోష్ చెప్పిన ఎమోషనల్ డైలాగ్ ఆకట్టుకుంటుంది. ఇక ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామా జూన్ 14న థియేటర్లోకి రాబోతోంది. అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్, బేబీ, డిజె టిల్లు వంటి బ్లాక్ బస్టర్లను విజయవంతంగా పంపిణీ చేసిన ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా ఈ చిత్రం గ్రాండ్ రిలీజ్ అవుతోంది.

## సందీప్ కిషన్ క్రేజీ సస్పెన్స్ థ్రిల్లర్ 'ప్రాజెక్ట్ Z'

సందీప్ కిషన్ బ్లాక్ బస్టర్ మూవీ 'ప్రాజెక్ట్ Z' ఆహా ఓటీటీలో స్ట్రీమ్ అవుతోంది. లావణ్య త్రిపాటి, జాకీష్రాఫ్ ప్రధాన పాత్రల్లో సి.వి. కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని ఎస్‌బికె ఫిలింస్ కార్పొరేషన్‌లో ఎస్.కె. బషీద్ నిర్మించారు. ఆద్యంతం ఆసక్తి కలిగించే థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో ఉత్కంఠతతో తెరకెక్కిన ఈ సినిమాలో సందీప్‌కిషన్, లావణ్య త్రిపాటి, జాకీష్రాఫ్‌లు నటన, యూనిక్ కథ, కథనం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. టాప్ టెక్నికల్ వాల్యూస్ తో రూపొందిన ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీ ఆడియన్స్ ని విశేషంగా అలరిస్తోంది. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతూ ప్రస్తుతం టాప్ ట్రెండింగ్ కొనసాగుతోంది ప్రాజెక్ట్ Z.



## జూన్ 7న 'వెపన్'

మిలియన్ స్టూడియో బ్యానర్ మీద ఎం ఎస్ మన్సూర్ సమర్పణలో గుహన్ సెన్నియప్పన్ తెరకెక్కించిన చిత్రం 'వెపన్'. ఈ చిత్రంలో సత్యరాజ్, వసంత్ రవి, తాన్యా హోప్ ప్రముఖ పాత్రలను పోషించారు. ఈ మూవీ జూన్ 7న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను గురువారం నాడు హైద్రాబాద్‌లో నిర్వహించారు. ట్రైలర్ లాంచ్ అనంతరం ఈ



ఈవెంట్‌లో చిత్రయూనిట్ మాట్లాడుతూ.. సత్య రాజ్ మాట్లాడుతూ.. 'పెన్, మైక్, మీడియా అనేది రియల్ వెపన్. ఓటు అనేది మరో గొప్ప వెపన్. తాన్యా హోప్ ఆంగ్లో ఇండియన్. కానీ తెలుగులో చక్కగా మాట్లాడారు. నేను 'అందరికీ నమస్కారం' మాత్రమే చెబుతున్నాను. ప్రస్తుతం భాష అనేది హద్దుగా లేదు. బాహుబలి సినిమా ఎన్నో భాషల్లోకి వెళ్లింది. ఈ వెపన్ మూవీ కూడా అలాంటి ఓ చిత్రమే. ఇది పెద్ద హిట్ కాబోతోంది. సూపర్ హ్యూమన్ సాగా కాన్సెప్ట్‌తో రాబోతోంది. ఇదొక కొత్త ట్రెండ్ కాబోతోంది. గుహన్ మంచి కథను రాసుకున్నారు. వసంత్ రవి జైలర్‌లో అద్భుతంగా నటించారు. యంగ్ టాలెంటెడ్ యాక్టర్లతో నటించడం ఆనందంగా ఉంటుంది. నిర్మాత మన్సూర్ ఈ మూవీకి ఎంతో ఖర్చు పెట్టారు. జూన్ 7న మా చిత్రం రాబోతోంది. కల్కి సినిమాకు మా చిత్రానికి మధ్యలో 20 రోజులున్నాయి. మా సినిమాను అందరూ చూసి ఎంకరేజ్ చేయండి' అని అన్నారు.

## త్వరలో 'నాన్ వయొలెన్స్'

'మెట్రో' ఫేమ్ ఆనంద కృష్ణన్ దర్శకత్వంలో ఎకె పిక్చర్స్ లేఖ నిర్మిస్తున్న చిత్రం "నాన్ వయొలెన్స్". మెట్రో శిరీష్, బాబీ సింహా, యోగి బాబు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం యూనిక్ కథాంశంతో ప్రేక్షకులను ఆకట్టుకోనుంది. సినిమా కథనం 90వ దశకంలో మదురై నగరంలో జరుగుతుంది. దర్శకుడు ఆనంద కృష్ణన్ ఆ కాలంలో మధురై జైలులో జరిగే సంఘటనల చుట్టూ ప్రధానంగా తిరిగే అద్భుతమైన స్క్రీన్‌ప్లేను రూపొందించారు. 'మెట్రో', 'కొడియిల్ ఒరువన్' చిత్రాలతో వరుస విజయాలతో దూసుకుపోతున్న దర్శకుడు ఆనంద కృష్ణన్ కు ఈ సినిమా హ్యాట్రిక్ కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. 1990లలో జరిగే కథనం కావడంతో ఆ కాలాన్ని తెరపై యథార్థంగా రిక్రియేట్ చేయడానికి ప్రొడక్షన్ టీం స్పెషల్ కేర్ తీసుకుంది. ప్రాప్‌లు, వార్డ్‌రోబ్ నుండి షూటింగ్ లొకేషన్‌ల వరకు ప్రతిది ప్రేక్షకులని తిరిగి ఆ కాలానికి తీసుకెళ్ళేలా అద్భుతంగా చిత్రీకరిస్తున్నారు. ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త సినిమా అనుభూతిని అందిస్తుంది.



## 'మనమే' స్ట్రాంగ్ ఎమోషనల్ కనెక్ట్ వున్న బ్యూటీఫుల్ ఎంటర్‌టైనర్



డైనమిక్ హీరో శర్వానంద్ తన ల్యాండ్ మార్క్ 35వ మూవీ 'మనమే'తో హోల్సమ్ ఎంటర్‌టైన్మెంట్‌ని అందించడానికి రెడీగా వున్నారు. ఈ చిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై రామ్‌సే స్టూడియోస్ ప్రొడక్షన్ లో నిర్మాత టిజి విశ్వప్రసాద్ అత్యంత గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుద లైన పాటలు, టీజర్, ఇతర ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేశాయి. 'మనమే' జూన్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ కృతిశెట్టి మూవీ విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు.

**'మనమే'లో మీ క్యారెక్టర్ ఎలా వుండబోతోంది ?**

ఇందులో నా క్యారెక్టర్ పేరు సుభద్ర. ఇప్పటి వరకూ నేను చేసిన క్యారెక్టర్స్‌కి డిఫరెంట్‌గా వుంటుంది. నాకు చాలా కొత్తగా వుంటుంది. ఇప్పటి వరకూ క్యూట్, సాఫ్ట్, బబ్లీ క్యారెక్టర్స్ చేశాను. కానీ ఈ క్యారెక్టర్ చాలా స్ట్రిక్ట్‌గా వుంటుంది. షూటింగ్ సమయంలో డైరెక్టర్ శ్రీరామ్ గారిని ఇంత స్ట్రిక్ట్ గా వుంటుందా?! అని చాలా సార్లు అడిగాను. ఆయన అంత స్ట్రిక్ట్‌గా కావాలని చెప్పారు. ఆయన విజన్‌ని ఫాలో అయ్యాను.

**సుభద్ర పాత్రకు మీకు పోలికలు ఉన్నాయా ?**

పర్శనల్‌గా నాకు పెద్ద కోపం రాదు. పెద్దగా అరవను. చాలా కామ్‌గా వుంటాను. సుభద్ర క్యారెక్టర్ నాకు పూర్తిగా కొత్త.

**టీజర్‌లో బేబీ కనిపిస్తోంది. ఇందులో మదర్‌గా కనిపిస్తారా ?**

అది తెలీదు. మీరు సినిమా చూసినప్పుడు తెలుస్తుంది(నవ్వుతూ). సినిమా చూసినప్పుడే నా క్యారెక్టర్ ఏమిటనేది పూర్తిగా తెలుస్తుంది.

**శర్వానంద్ గారితో వర్కింగ్ ఎక్స్ పీరియన్స్ ఎలా వుంది ?**

శర్వానంద్‌గారు వన్ అఫ్ ది ఫైనెస్ట్ పెర్ఫార్మర్. నిన్న సినిమా చూశాను. ఆయన ప్రతి సీన్ లో అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. ఆయన ఎక్స్ పీరియన్స్ కనిపించింది. ఇందులో నాకు ఓ ఫేవరట్ సీన్ వుంది. ఆ సీన్ కోసం చాలా వెయిట్ చేశాను. ఎలా చేయాలో అని చాలా అలోచించాను. కానీ శర్వానంద్‌గారు చాలా కాజ్యువల్‌గా వచ్చి ఆ సీన్‌ని ఒక్క నిమిషంలో అద్భుతంగా ఫినిష్ చేశారు. నేను స్టన్ అయిపోయాను.

**శర్వానంద్‌గారి పెర్ఫార్మెన్స్‌ని మ్యాచ్ చేయడం చాలా కష్టం. తనతో వర్క్ చేయడం** చాలా ఆనందంగా వుంటుంది. అందులో ఒక బేబీ కూడా వుంది. బేబీ తో షూట్ చేయడం అంత ఈజీ కాదు. అయితే శర్వానంద్ గారు చాలా బ్యూటీఫుల్ గా హ్యాండిల్ చేశారు. చాలా సపోర్ట్ చేశారు.

**డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య గారు కథ చెప్పినపుడు మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి ?**

మనమే స్ట్రాంగ్ ఎమోషన్ కనెక్ట్ వున్న ఎంటర్ టైనింగ్ ఫిల్మ్. ఇందులో వండర్ ఫుల్ కిడ్, పేరెంట్ ఎమోషన్ వుంది. అది గ్లోబల్ ఆడియన్స్ కి కనెక్ట్ అవుతుంది. ఈ సినిమా మా ముగ్గురి క్యారెక్టర్స్ చుట్టూ వుంటుంది. అందుకే మనమే అనే పేరు పెట్టాం. ఇది పెర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్. అందరికీ కనెక్ట్ అవుతుంది. ప్రతి సీన్ లో ఎంటర్ టైన్మెంట్ వుంటుంది.

## 'దేవకీ నందన వాసుదేవ' నుంచి జై బోలో కృష్ణ సాంగ్

మ్యూజికల్ ప్రమోషన్లలో భాగంగా సూపర్ స్టార్ కృష్ణ మనవడు, సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా సెకెండ్ మూవీ 'దేవకి నందన వాసుదేవ' మేకర్స్ సెకెండ్ సింగిల్ జై బోలో కృష్ణ పాటతో ముందుకొచ్చారు. డివైన్



వైబ్స్ గల ఈ పాటని సూపర్‌స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా విడుదల చేశారు. టైటిల్ సూచించినట్లు జై బోలో కృష్ణ జన్మాష్టమి స్పెషల్ సాంగ్. ఇందులో హీరో తన బ్యాచ్‌తో కలిసి పండుగ సెలబ్రేట్ చేసుకోవడం అలరించింది. భీమ్స్ సిసిరోలియో ఎనర్జిటిక్ బీట్‌లతో ఆకట్టుకునే ఫుట్-ట్యాపింగ్ నంబర్‌ను స్కోర్ చేశాడు. రఘురామ్ అద్వకేట్ రాసిన లిరిక్స్ హీరో క్యారెక్టర్ ని అద్భుతంగా ప్రజెంట్ చేశాయి. స్వరాగ్ కీర్తన్ సూపర్బ్ సింగింగ్ తో పాటకు ఎక్స్ట్రా ఎనర్జీని అందించాడు. యష్ మాస్టర్ కొరియోగ్రఫీ చేసారు. అశోక్ గల్లా డ్యాన్స్ కూల్ అండ్ ఎలిగెంట్‌గా వుంది. విజువల్స్ వైబ్రెంట్, గ్రాండ్ గా వున్నాయి. ఇది సినిమా ఆల్బమ్‌లోని మరో చార్ట్‌బస్టర్ సాంగ్ కానుంది. గుణ 369 ఫేమ్ అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం స్పిరిచువల్ ఎలిమెంట్స్‌తో కూడిన ఫ్యామిలీ, యాక్షన్ ఎంటర్‌టైనర్. ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్అందించగా, హనుమాన్ ఫేమ్ క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథ అందించారు. లలితాంబిక ప్రొడక్షన్స్‌లో ప్రొడక్షన్ నెం. 1గా ఎన్ఆర్ఐ (ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు.

## బుజ్జి అండ్ భైరవ యానిమేషన్ సిరీస్ ట్రైలర్

2డి యానిమేటెడ్ సిరీస్ బుజ్జి భైరవ రెబల్ స్టార్ ప్రభాస్ 'కల్కి 2898 ఎడి' మాగ్నమ్ ఓపస్‌కు ప్రీల్యుడ్. ఈ సిరిస్ విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ క్రియేట్ చేసిన కల్కి వరల్డ్‌ని, బుజ్జి భైరవ బ్యాక్ స్టోరీని సినిమా థియే టర్‌లలో విడుదల చేయడానికి ముందు పరిచయం చేయనుంది. మరి కొన్ని గంటల్లో ఈ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదల కానుంది. తాజాగా మేకర్స్ ట్రైలర్ ని విడుదల చేశారు. ఫ్యూచర్ వరల్డ్‌లో భైరవ ఒక మోటర్‌బైక్‌ను కొనుగోలు చేసి టాప్ బౌంటీ హంటర్‌గా మారాలని ప్లాన్ చేస్తాడు. తన లక్ష్యాన్ని సాధించడానికి బుజ్జి అనే రోబోతో స్నేహం చేస్తాడు. వారు కలిసి ఆటోమొబైల్స్‌లోని అన్ని వేస్ట్ పార్ట్స్ ని రీసైకిల్ చేస్తారు. వారి డ్రీమ్‌ని సాధించడానికి 6-టన్నుల బీస్ట్ కార్‌ని నిర్మిస్తారు. ట్రైలర్ హ్యూమర్స్, అడ్వంచరస్‌గా ఉంది. యాని మేషన్ వర్క్ అద్భుతంగా ఆకట్టుకుంది. వైజయంతీ మూవీస్ ఈ సిరీస్ కోసం గ్రీన్ గోల్డ్ యానిమేషన్‌తో కలిసి పనిచేసింది. బుజ్జి భైరవ యానిమేషన్ సిరిస్ స్పెషల్ స్క్రీనింగ్ ఈవెంట్‌లో డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ.. అందరికీ హాయ్. బుజ్జి ఎంట్రీకి ఎంతమంది అరుస్తారు? భైరవ ఎంట్రీకి ఎంతమంది అరుస్తారో అని వెయిట్ చేశాను. వాళ్ళిద్దరూ కలిసినప్పుడు అన్నిటి కంటే ఎక్కువ సౌట్ వచ్చింది. సినిమాలో విల్ బి మోర్ ఫన్. మరో ఆరుగంటల్లో ప్రపంచమంతా ఒక గ్లింప్స్ లా మేము క్రియేట్ చేసిన కల్కి వరల్డ్ కి ఒక చిన్న ఎంట్రీ ఇస్తారు. గత నాలుగైదేళ్ళుగా దీని కోసం పని చేస్తున్నాం. సినిమా కంటే ముందే యానిమేషన్ సిరీస్‌ను విడుదల చేయడం మా ప్రొడక్షన్ హౌస్ కి బోల్డ్ అండ్ డేరింగ్ ఎక్స్పరిమెంట్ థింగ్. అన్నిటికంటే ముందు ఒక యానిమేషన్ సిరిస్ తో లాంచ్ అవ్వడం సంథింగ్ న్యూ. రెండేళ్ళ క్రితం ఈ ఐడియా వచ్చింది. ఇది ఎంత కష్టమో తెలియలేదు. కానీ యానిమేషన్ డిఫరెంట్ బాల్ గేమ్. వరల్డ్ వైడ్ గా వున్న యానిమేటర్స్‌ని గౌరవించాలి. మేము చోటా భీమ్ తో పాటు ఎన్నో యానిమేషన్ సిరీస్‌లను రూపొందించిన గ్రీన్ గోల్డ్‌తో కలిసి పనిచేశాం. ఛోటా భీమ్ ప్రైడ్ అఫ్ ఇండియా. ఆ సంస్థ మన హైదరాబాద్ లోనే వుంది. వారు ఈ సిరిస్ చేయడానికి అంగీకరించారు. మేము చివరి నిమిషంలో మార్పుల చెప్పినా, వారు ఎప్పుడూ సపోర్ట్ చేస్తూనే ఉన్నారు. టీమ్ మొత్తానికి ధన్యవాదాలు. మా వరల్డ్ నుంచి మీతో ఒక విషయం షేర్ చేసుకోవాలి. ఈ ఐదేళ్ళలో పార్లల్గా ఒక కార్ తయారు చేశాం. అది మీరంతా చూశారు. ఈ ఐదేళ్ళలో వైజయంతి ఆటోమొబైల్స్, వైజయంతి యానిమేషన్, వైజయంతీ మూవీస్ అనే మూడు డిఫరెంట్ కంపెనీలను నడిపించాం' అన్నారు.



## "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" స్పందన సంతోషాన్ని కలిగిస్తోంది



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటించిన చిత్రం "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి". శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నమూరి సహ నిర్మాతలు. కృష్ణ చైతన్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నేహాశెట్టి, అంజలి కథానాయికలుగా నటించారు. ప్రముఖ స్వరకర్త యువన్ శంకర్ రాజా సంగీతం అందించారు. భారీ అంచనాలతో మే 31వ తేదీన "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అన్ని వర్గాల నుంచి ఈ సినిమాకి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన స్పందన వస్తోంది. కథా నేపథ్యం కొత్తగా ఉందని, ఎమోషనల్ సన్నివేశాలు కట్టిపడేశాయని ప్రేక్షకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించిన కథానాయకుడు విశ్వక్ సేన్, దర్శకుడు కృష్ణ చైతన్య తమ సంతోషాన్ని పంచుకున్నారు. విశ్వక్ సేన్: తెలుగు ప్రేక్షకులు థియేటర్లలో సినిమాలను ఆదరించడంలో ఎప్పుడూ ముందుంటారు. దేశంలోనే వసూళ్ల పరంగా మనం ముందున్నాం. అయితే కొన్ని రోజులుగా థియేటర్ల దగ్గర సందడి లేదు. కొంత విరామం తరువాత మళ్ళీ మా సినిమా కోసం ప్రేక్షకులు థియేటర్ల బాట పట్టడం ఎంతో ఆనందంగా ఉంది. సినిమా చూసి నిజాయితీగా రివ్యూ ఇవ్వడంలో తప్పులేదు. కానీ కొందరు సినిమా చూడకుండానే రివ్యూ రాస్తున్నారు. మరికొం దరైతే కావాలని నెగటివ్ రివ్యూలు రాస్తున్నారు. అలాంటి రివ్యూలను పట్టించుకోకుండా.. ఎందరో ప్రేక్షకులు సినిమాలు చూడటానికి ముందుకొస్తున్నారు. కృష్ణ చైతన్య: ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన పట్ల చాలా సంతోషంగా ఉన్నాము. యువత యాక్షన్ సన్నివే శాలను, డైలాగ్స్‌ని బాగా ఎంజాయ్ చేస్తున్నారు. ముఖ్యంగా మహిళా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తుంది.

## నటిగా నా కల నిజమైందని భావిస్తున్నాను



**బాలీవుడ్‌లో రూపొందుతోన్న అతి పెద్ద ఫ్రాంచైజీలలో భాగమైన నేటితరం నటిగా బాలీవుడ్ రైజింగ్ స్టార్ శర్వారి అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. దినేష్ విజన్స్ హారర్ కామెడీతో పాటు ఆదిత్య చోప్రా యష్‌రాజ్ ఫిల్మ్స్ యూనివర్స్ రూపొందిస్తోన్న స్పై యూనివర్స్‌లో భాగమవు తున్నారు. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్‌తో ఆమె స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు.**

దినేష్ విజన్ యొక్క హారర్ కామెడీ ఫ్రాంచైజీ ముంజ్యాలో శర్వారి నటిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 7న రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "మన ఇండస్ట్రీలో అతి పెద్ద సినీ ప్రముఖులతో నేను భాగం అవుతున్నాను. నాకు అవకాశం కలిగించిన మన దర్శకులు, నిర్మాతలకు దన్యవాదాలు. అయితే ఈ స్థాయికి చేరుకోవటా నికి నేను చాలా కష్టపడ్డాను. దినేష్ విజన్ గారి హారర్ కామెడీ యూనివర్స్‌తో పాటు ఆదిత్య చోప్రాగారి యష్ రాజ్ ఫిల్మ్స్ రూపొందిస్తోన్న స్పై థ్రిల్లర్‌లో నటించటంతో నటిగా నా కల నేరవేరింది. నేను ఇప్పటి వరకు ఓ సినిమానే చేశాను. అయితే న్యూ టాలెంట్‌ను గుర్తించటంలో ఎప్పుడూ ముందుండే ఇండస్ట్రీ నాకు ఇంత మంచి అవకాశాలను కల్పించటంపై నాకెంతో థ్రిల్లింగ్‌గా ఉంది. పెద్ద సంస్థలు చేస్తోన్న ఫ్రాంచైజీల్లో పెద్ద సూపర్‌స్టార్స్ ఉంటారు. ఇలాంటి వాటిలో నేను భాగం కావటం అనేది నేను చేసిన పనికి దొరికిన గొప్ప గుర్తింపుగా భావిస్తున్నాను" అన్నారు. దేశంలోని అగ్రదర్శకులు, నిర్మా తలు శర్వారిని తమ చిత్రాల్లోకి ఎంపిక చేసుకోవటం అనేది ఆమె లోని నైపుణ్యాన్ని గుర్తించిన దానికి నిదర్శనంగా చెప్పొచ్చు. శర్వారి నేటి తరానికి చెందిన స్టార్స్‌లో బెస్ట్‌గా ఎదగాలని ఆకాంక్షిస్తున్నారు. ముంజ్యా చిత్రంతో పాటు యష్‌రాజ్ ఫిల్మ్స్ చేస్తోన్న స్పై యూనివర్స్ చిత్రంతో పాటు మరో మాస్టర్ ఫిల్మ్ మేకర్ నిఖిల్ అద్వానీ సైతం ఆయన తెరకెక్కించ బోతున్న వేద చిత్రంలోనూ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శర్వారి స్పందిస్తూ 'నటనలో అత్యుత్తమ ప్రతిభను కనపరి చిన మన నటీనటులంటే నాకెంతో ఇష్టం, గౌరవం. వాళ్లలాగానే నేను కూడా నటిగా మంచి పేరుని సంపాదించుకోవాలనుకుంటు న్నాను అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044